RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత్ శక్తి ®

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:201 హైదరాబాద్, మంగళవారం, 11 ఫిబ్రవరి 2025 పేజీలు: 12 వెల: 1.00

## పదేళ్ల పాలనపై.. కేసీఆర్, కిషన్‌రెడ్డి చర్చకు సిద్ధమా?: సీఎం రేవంత్‌రెడ్డి

నారాయణపేట: గత పాలకులు పాలమూరు జిల్లాను పట్టించుకోలేదని సీఎం రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. నారాయణపేటలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సీఎం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. "పదేళ్ల పాటు ఏగ్రామంలో పేదలకు ప్రభుత్వ ఇళు దక్కలేదు. ఇప్పుడు ప్రజా ప్రభుత్వం ప్రతి నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను కేటాయించింది. పదేళ్లు సీఎంగా ఉన్న కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులను ఎందుకు పూర్తి చేయలేదు. అంతకు ముందు ఎంపీగా గెలిపిస్తే.. ఏ నాడూ పాలమూరు గురించి పార్లమెంట్‌లో ప్రస్తావించలేదు. తెలంగాణ సాధించుకున్న తర్వాత కూడా ఈ జిల్లాకు న్యాయం జరగలేదు.

గతంలో కొందరు సీఎంలు పాలమూరు పేరు చెప్పి రాజకీయం చేశారు కానీ, జిల్లాకు చేసిందేమీ లేదు. భీమ, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్, సంగంబండం, కల్వకుర్తి ప్రాజెక్టుల పదేళ్లలో ఎందుకు పూర్తి చేయలేదు. పదేళ్లలో పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసి ఉంటే ఇవాళ చంద్రబాబుతో పంచాయితీ ఉండేది కాదు. వైఎస్ఆర్, జగన్ పోతిరెడ్డిపాడు ద్వారా కృష్ణా నీళ్లు రాయలసీమకు తరలించుకుపోతుంటే కేసీఆర్ నోరెత్తలేదు. నా మీద పగతో మక్తల్-నారాయణపేట-కొడంగల్ ప్రాజెక్టును పక్కన పడేశారు.

ప్రజా పాలన సరిగా లేదని విమర్శలు చేస్తున్నారు. పదేళ్లు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నారు, 12 ఏళ్ల నుంచి మోదీ ప్రధానిగా




ఉన్నారు, 12 నెలలుగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం అధికారంలో ఉంది. ప్రతిపక్ష నేతగా కేసీఆర్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రిగా కిషన్‌రెడ్డి చర్చకు వస్తే ముఖ్యమంత్రిగా నేను సిద్ధం. గత పదేళ్ల పాలనపై చర్చిద్దాం.. చర్చలో ఓడితే ముక్కు నేలకు రాస్తా. పదేళ్లలో ఏమీ చేయని వాళ్లు ఏడాదిలోనే కాంగ్రెస్ ఏమీ చేయలేదని అంటున్నారు. పాలమూరు జిల్లాలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అడ్డుకోవాలని కుట్రలు చేస్తున్నారు. మోసగాళ్ల మాటలు విని భూసేకరణను అడ్డుకోవద్దు. భూమి కోల్పోయిన వారికి మంచి పరిహారం ఇచ్చి న్యాయం చేసే బాధ్యత నాది" అని సీఎం అన్నారు.

## ఏపీ విజ్ఞప్తి.. కేఆర్ఎంబీ ప్రత్యేక సమావేశం వాయిదా

హైదరాబాద్: కృష్ణానదీ యాజమాన్య బోర్డు) అత్యవసరంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశం ఈ నెల 24కు వాయిదా పడింది. ప్రస్తుత నీటి సంవత్సరంలో మిగిలిన కాలానికి రెండు రాష్ట్రాలకు నీటి వాటాలు, ఇతర అంశాలపై చర్చించేందుకు ఇవాళ కేఆర్ఎంబీ ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, తెలంగాణ నీటిపారుదల ముఖ్య కార్యదర్శితో కృష్ణాబోర్డు ఛైర్మన్ అతుల్ జైన్ మధ్యాహ్నం సమావేశం కావాల్సి ఉంది.

అయితే తనకు ముందుగానే నిర్ణయించిన ముఖ్యమైన కార్యక్రమాలు ఉన్నందువల్ల ఇవాళ్టి సమావేశానికి హాజరు కాలేకపోతున్నానని, సమావేశాన్ని సోమవారానికి వాయిదా వేయాలని ఏపీ స్పెషల్ సీఎస్.. బోర్డుకు విజ్ఞప్తి చేశారు. దీంతో ప్రత్యేక సమావేశాన్ని కేఆర్ఎంబీ సోమవారానికి వాయిదా వేసింది. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటలకు హైదరాబాద్ జలసౌధలో సమావేశం జరగనుంది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు కృష్ణా బోర్డు సమాచారం పంపించింది.




## సీఎంను దురుద్దేశ పూర్వకంగా అవమానించలేదు: హైకోర్టులో కేటీఆర్ పిటిషన్

హైదరాబాద్: భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ హైకోర్టులో రెండు వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. బంజారాహిల్స్, ముషీరాబాద్ పీఎస్‌లలో నమోదైన కేసులు కొట్టేయాలని కోరారు. సీఎం రేవంత్ ను అవమానించారంటూ కాంగ్రెస్ కార్యకర్త ఫిర్యాదుతో బంజారాహిల్స్‌లో కేసు నమోదైంది. బిల్డర్లు, కాంట్రాక్టర్ల వద్ద సీఎం రూ.2500 కోట్లు తీసుకున్నట్లు కేటీఆర్ ఆరోపణలు చేశారంటూ కాంగ్రెస్ కార్యకర్త బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎన్నికల ప్రచారంలో బాణసంచా కాల్చినందుకు ముషీరాబాద్ పీఎస్‌లో కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్యే ముఠాగోపాల్‌పై పోలీసులు మరో కేసు నమోదు చేశారు. ఈ రెండు కేసులను కొట్టివేయాలని కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఎలాంటి కారణాలు లేకుండా పోలీసులు కేసులు నమోదు చేశారని పిటిషన్‌లో ఆయన పేర్కొన్నారు. సీఎంను దురుద్దేశ పూర్వకంగా అవమానించలేదని..



తన వ్యాఖ్యలతో శాంతిభద్రతలకు ఎలాంటి భంగం వాటిల్లలేదన్నారు. ఈ పిటిషన్లపై తదుపరి విచారణను హైకోర్టు మార్చి 18కి వాయిదా వేసింది.

## 'నన్ను తేలిగ్గా తీసుకోవద్దు' - ఏక్‌నాథ్ శిందే

మహారాష్ట్రలోని అధికార మహాయుతి కూటమిలో విభేదాలు తీవ్రమయ్యాయని ఊహాగానాలు వినిపిస్తున్న వేళ డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే కీలక వ్యాఖ్యలు చేశారు. తనను తేలిగ్గా తీసుకోవద్దని హెచ్చరించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ( సమావేశాలకు ఇటీవల దూరంగా ఉంటున్న శిందే.. 2022లో ప్రభుత్వాన్ని పడగొట్టిన విషయాన్ని తాజాగా మరోసారి ప్రస్తావించారు. శిందే హయాంలో ఆమోదించిన ఓ ప్రాజెక్టును ఫడణవీస్ ప్రభుత్వం నిలిపివేసిన నేపథ్యంలో శివసేన నేత ఈ విధంగా స్పందించడం ప్రాధాన్యం సంతరించుకుంది.

"నేను ఓ సాధారణ పార్టీ కార్యకర్తను. అంతేకాదు బాబాసాహెబ్ అడుగుజాడల్లో నడిచిన వ్యక్తిని. ప్రతి ఒక్కరు దీన్ని అర్థం చేసుకోవాలి. 2022లో అందరూ నన్ను తేలిగ్గా తీసుకున్నప్పుడు.. నాడు అధికారంలో ఉన్న ప్రభుత్వాన్ని పడగొట్టా" అని మీడియా ముందు ఏక్‌నాథ్ శిందే పేర్కొన్నారు. అనంతరం విధానసభలో చేసిన మొదటి ప్రసంగంలో దేవేంద్ర ఫడణవీస్‌కు 200కంటే ఎక్కువ సీట్లు వస్తాయని చెప్పానని, 232 సీట్లు వచ్చాయన్నారు. అందుకే తనను తేలిగ్గా తీసుకోవద్దని, ఇది ఎవరిని ఉద్దేశించి చెబుతున్నానో వాళ్లు అర్థం చేసుకుంటారని అన్నారు.



మహారాష్ట్రలో భాజపా-శివసేన-ఎన్సీపీల మహాయుతి కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో భాజపా 132 స్థానాల్లో విజయం సాధించగా.. శివసేన 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అయితే, కూటమిలో విభేదాలు వచ్చాయంటూ కొంతకాలంగా వార్తలు వినిపిస్తున్నాయి.

ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ సమావేశాలకు డిప్యూటీ సీఎం ఏక్‌నాథ్ శిందే హాజరుకావడం లేదని సమాచారం. శిందే వర్గం ఎమ్మెల్యేలకు భద్రతను తొలగించడంతోపాటు సచివాలయంలో వైద్య సహాయ కేంద్రాలను ఇద్దరు వేర్వేరుగా ఏర్పాటు చేసుకోవడం కూడా వీరిమధ్య మరింత దూరాన్ని పెంచినట్లు తెలుస్తోంది. ఈ పరిణామాలపై ఇటీవల స్పందించిన శిందే.. ముఖ్యమంత్రితో ఎటువంటి కోల్డ్ వార్ లేదని, అభివృద్ధిని అడ్డుకునే వారితోనే తన పోరాటమని చెప్పారు. తాజాగా తనను తేలిగ్గా తీసుకోవద్దంటూ ప్రత్యర్థులకు హెచ్చరికలు చేయడం గమనార్హం.

## ఒక్క రోజు కాలేదు.. అప్పుడే విమర్శలా?: దిల్లీ సీఎం రేఖా గుప్తా

దిల్లీ: భాజపా ఎన్నికల వాగ్దానాలను నెరవేర్చలేదంటూ దిల్లీ మాజీ సీఎం ఆతిశీ చేసిన విమర్శలను కొత్త సీఎం రేఖా గుప్తా తిప్పికొట్టారు. "కాంగ్రెస్ 15 ఏళ్లు, ఆప్ 13 ఏళ్లు దిల్లీని పాలించాయి. ఇన్నేళ్లపాటు మీరేం చేశారో చూసుకోకుండా.. అధికారంలోకి వచ్చి ఒక్కరోజు కూడా కానీ మాపై విమర్శలు చేస్తారా..? మొదటిరోజే మేం క్యాబినెట్ సమావేశం జరిపాం. బాధ్యతలు స్వీకరించిన వెంటనే ఆయుష్మాన్ భారత్ యోజనను అందుబాటులోకి తీసుకువచ్చాం. దాంతో ప్రజలకు రూ.10లక్షల మేర వైద్యసహాయం అందనుంది.

ఈ పథకాన్ని ఆప్ అమలు చేయలేదు. మమ్మల్ని ప్రశ్నించే హక్కు వారికి లేదు. ప్రధాని మోదీ నాయకత్వంలో దిల్లీ తన హక్కులన్నీ పొందుతుంది. ముందు మీరు మీ పార్టీ గురించి చూసుకోండి. ఎంతోమంది మీ పార్టీని వీడాలని చూస్తున్నారు. కాగ్ రిపోర్ట్‌ను అసెంబ్లీలో పెడితే అందరి జాతకాలు బయటపడతాయని ఆందోళన చెందుతున్నారు" అని రేఖ (%=వనెష్ట్రు +బజ్ఘు%) దుయ్యబట్టారు.

దిల్లీలో మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థికసాయం అందించే పథకాన్ని మొదటి క్యాబినెట్ సమావేశంలో ఆమోదిస్తామని భాజపా హామీ ఇచ్చిందని, కానీ మొదటిరోజే దానిని ఉల్లంఘించిందని ఆతిశీ విమర్శించారు. దీనిపైనే సీఎం స్పందన వచ్చింది. నిన్న రామ్‌లీలా మైదానంలో భారీ భద్రతా ఏర్పాట్ల మధ్య వైభవంగా నిర్వహించిన కార్యక్రమంలో దిల్లీ 9వ ముఖ్యమంత్రిగా రేఖాగుప్తా ప్రమాణం చేసిన సంగతి తెలిసిందే. ప్రమాణ కార్యక్రమం ముగిసిన వెంటనే ఆమె సచివాలయానికి వెళ్లి బాధ్యతలు స్వీకరించారు.

అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ.. అంతర్జాతీయ



మహిళా దినోత్సవం మార్చి 8 నాటికి అర్హులైన మహిళల బ్యాంకు ఖాతాల్లో నెలవారీ ఆర్థిక సహాయం రూ.2,500 జమ చేస్తామని తెలిపారు. దిల్లీ అభివృద్ధి కోసం ఒక్కరోజు కూడా వృథా చేయకుండా శ్రమిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 14 కాగ్ రిపోర్టులను అసెంబ్లీ తొలి సమావేశాల్లోనే సభలో ప్రవేశపెడతామని చెప్పారు. ఆమె అధ్యక్షతన దిల్లీ సచివాలయంలో గురువారం రాత్రి 7 గంటల సమయంలో తొలి మంత్రివర్గ భేటీ జరిగింది. అనంతరం మంత్రులందరితో కలిసి యమునా ఘాట్ వద్దకు వెళ్లి హారతి నిర్వహించారు.

## మోదీజీ.. అది వ్యక్తిగత అంశం కాదు: రాహుల్ గాంధీ

అమెరికాలో విలేకరుల సమావేశంలో అదానీ గురించి అడిగిన ప్రశ్నకు ప్రధాని మోదీ (ఇచ్చిన సమాధానాన్ని కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ( మరోసారి తప్పుపట్టారు. "నరేంద్రమోదీజీ.. అది వ్యక్తిగత అంశం కాదు. అది దేశప్రయోజనాలకు సంబంధించిన విషయం" అని ఉత్తర్‌ప్రదేశ్‌లోని సొంత నియోజకవర్గం రాయ్‌బరేలీలో జరిగిన కార్యక్రమంలో రాహుల్ విమర్శించారు.



ఇటీవల ప్రధాని మోదీ అగ్రరాజ్యంలో పర్యటించిన సంగతి తెలిసిందే. అదానీ గ్రూప్‌పై అమెరికాలో పెట్టిన కేసు గురించి ట్రంప్‌తో భేటీ సమయంలో చర్చకు వచ్చిందా..? అని మీడియా సమావేశంలో మోదీకి ప్రశ్న ఎదురైంది. "భారత్ ఓ ప్రజాస్వామ్య దేశం. వసుధైక కుటుంబం అనేది మా సంస్కృతి. ప్రపంచం మొత్తం మా కుటుంబం అనుకొంటాం. ప్రతి భారతీయుడిని మావాడిగానే భావిస్తాం. ఇద్దరు దేశాధినేతలు ఎప్పుడూ వ్యక్తిగత స్థాయి అంశాలను చర్చించరు" అని ప్రధాని వెల్లడించారు. ఈ సమాధానాన్ని రాహుల్ గతంలోనూ విమర్శించారు. "ఈ విషయం గురించి దేశంలో ఎవరైనా ప్రశ్నిస్తే మౌనం దాల్చే ప్రధానమంత్రి.. అదే ప్రశ్నను విదేశాల్లో ఎవరైనా అడిగితే అది వ్యక్తిగత విషయమని బదులిస్తారు" అని ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. 20 ఏళ్లలో 2 బిలియన్ డాలర్ల లాభాన్ని పొందేలా అధిక ధరకు సౌర విద్యుత్‌ను కొనుగోలు చేసేలా ఆంధ్రప్రదేశ్, ఒడిశా రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన 'ఉన్నత స్థాయి' వర్గాలకు లంచాలు ఇచ్చినట్లు ఎఫ్‌సీపీఏ కింద పలువురిపై అమెరికాలో కేసులు నమోదు చేశారు. ఆ నిధులను అమెరికాలో పెట్టుబడి కింద అదానీ గ్రూప్ సమీకరించడమే అక్కడ కేసు నమోదుకు కారణం. సౌర విద్యుత్ విక్రయ కాంట్రాక్టుల్లో అనుకూల షరతులు అమలుచేసేందుకు అదానీ గ్రూప్ 250 మిలియన్ డాలర్ల (రూ.2029 కోట్లు) మేర లంచాలు ఇచ్చారన్నది ఆరోపణ.

భారత శక్తి
VOICE OF INDIAN

## ట్రంప్‌పై నాటో దేశాలు తిరుగుబాటు.

అమెరికాలో ట్రంప్ రాకతో? ప్రపంచ రాజకీయాలు ఎప్పుడూ లేనంత ఆసక్తికరంగా మారాయి. ప్రపంచ పెద్దన్నగా అమెరికాలో ట్రంప్ రాక.. అంతర్జాతీయంగా అనూహ్యమైన మార్పులకు కారణం అయ్యింది. ప్రెసిడెంట్ ట్రంప్ టారీఫ్‌ల థ్రెట్ నుండీ.. నాటో సైనిక ఖర్చుల వరకూ యూరప్‌ను ముప్పు తిప్పలు పెట్టడానికి రెడీ అయ్యారు. అసలు ఎన్నికలు గెలవడానికి ముందు నుండే యూరప్‌ను బెదిరించడం మొదలు పెట్టారు ట్రంప్. నాటోకి కేటాయింపులు పెంచని యురోపియన్ దేశాలపై రష్యాను ఉసిగొల్పుతానంటూ వార్నింగ్ ఇచ్చారు. అక్కడ మొదలైన ఈ రెవల్రీ ఇప్పుడు మరింత రాజుకుంది. ఉక్రెయిన్‌పై రష్యా చేస్తున్న యుద్ధంలో.. మధ్యవర్తిత్వానికి రెడీ అయిన ట్రంప్.. ఒంటి పోకడతో.. యూరప్ పెత్తనం అవసరంలేదని చెప్పారు. అంతేనా.. అవసరమైతే అభిప్రాయాలు తెలియజేయండి కానీ.. తగుదునమ్మా అని నిర్ణయాలు తీసుకోవద్దూ అంటూ రుబాబు చేశారు ట్రంప్. యూరప్‌తో సంబంధిం లేకుండా సౌదీలో రష్యా అధికారులతో మంతనాలు మొదలుపెట్టారు. దీనితో? యురోపియన్ దేశాలు ఈగోపై బాంబ్ వేసినట్లయ్యింది. యూరప్ నాయకుల్లో ఆందోళన పెరిగింది. ఉక్రెయిన్ ఫ్యూచర్ గురించి రష్యాతో చేస్తున్న చర్చలకు అమెరికా తమను ఆహ్వానించకపోవడంతో యూరప్ దేశాలు తీవ్రమైన అసంతృప్తికి గురయ్యారు. దీనికి తోడు? యూరప్‌పై కక్ష్యగట్టిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను "అతి త్వరలో" కలవనున్నానని డొనాల్డ్ ట్రంప్ అనడం.. అదీ, తమ భద్రతా ఆందోళనలను అస్సలు పట్టించుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడంపై యూరప్ నిప్పులు చేరుగుతోంది. అయితే, అమెరికాకు ఎదురెళ్లడానికి యూరప్ ఎలాంటి స్టెప్ తీసుకుంటుంది అనేది ఆసక్తిని రేపుతోంది. ఇప్పటికే, ఒత్తిడిలో ఉన్న యూరప్.. తమ రాజకీయ విభేదాలు, దేశీయ ఆర్థిక ఆందోళనలను పక్కనపెట్టి.. భద్రతా వ్యయాన్ని పెంచుతూ.. ఉక్రెయిన్ భవిష్యత్తుపై ఒకే తాటిపైకి ముందుకు వస్తాయా అన్నది చర్చనీయాంశమయ్యింది. ఉక్రెయిన్‌కు సాయంగా దళాలను పంపడం సాధ్యమేనా అనే సందేహాలు వస్తున్నాయి. ఉక్రెయిన్ వ్యవహారంలో మొదలైన చర్చల టేబుల్‌పై తమను తాము బలవంతంగా ఉంచుకోవడానికి యురోపియన్ యూనియన్ దేశాలు ప్రయత్నిస్తున్నాయా అనిపిస్తోంది. ఇక, డాలర్‌కు ప్రత్యామ్నాయంగా మరో కరెన్సీని తీసుకురాడానికి ప్రయత్నిస్తేనే.. బ్రిక్స్ దేశాలపై గుర్రుమన్న డొనాల్డ్ ట్రంప్.. అలాంటిది, యూరప్.. అమెరికాకు ఎదురెళితే.. ట్రంప్ ఏం చేస్తారో అనే చర్చ జరుగుతుంది. ఈ నేపథ్యంలో.. వచ్చే నాలుగేళ్లు.. యూరప్ వర్సెస్ ట్రంప్‌లా ప్రపంచ రాజకీయాలు మారాతాయా అనే డౌట్ వస్తోంది. ఇప్పటి వరకూ అమెరికాను అడ్డం పెట్టుకొని రష్యా దగ్గర కాలర్ ఎగరేస్తున్న యూరప్ దేశాలకు ఈ సందర్భం మరింత క్లిష్టంగా మారింది. అమెరికా అధ్యక్షుణ్ని యూరప్‌కు భాగస్వామి అని ఒప్పించడం అత్యవసరంగా మారింది. దానికి ఒక చిన్న అవకాశం కోసం వేచి చూస్తున్న యూరప్‌కు ట్రంప్ తీరు అడ్డంగా మారింది. అందుకే, పారిస్ సమావేశం ద్వారా ట్రంప్‌ను ఎలా తమ వైపుకు తిప్పుకోవాలా అనే ప్లాన్ చేస్తోంది యూరప్. ఇక, డొనాల్డ్ ట్రంప్ డిమాండ్ చేసిన రెండు ప్రధాన అంశాలపై యూరప్ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. ఉక్రెయిన్ పోరాటంతో సంబంధం లేకుండానే నాటో కూటమి దేశాలు జిడిపిలో రెండు శాతం మొత్తాలను నాటో కోసం ఖర్చు చేయాలని ఎప్పటి నుంచో యూరప్ పైన అమెరికా ఒత్తిడి తెస్తోంది. యూరప్ రక్షణకు అమెరికా ఎందుకు మూల్యం చెల్లించాలని మొదటిసారి అధికారంలో ఉన్నపుడే ట్రంప్ ప్రశ్నించారు. అయితే, రెండోసారి గద్దెనెక్కిన తర్వాత.. ఇప్పుడు కనీసం 5 శాతం నాటోపై కూటమి దేశాలు ఖర్చుచేయాలని అంటున్నారు. అయితే, ఇప్పటి వరకూ నాటో దేశాల రక్షణ ఖర్చును అమెరికా దాదాపు 3.5 శాతం పెడుతుంటే.. రష్యాతో సరిహద్దును పంచుకునే పోలండ్, బాల్టిక్ దేశాలు కూడా తమ సైనిక బలగాలపై రెండు శాతాన్ని మించి ఖర్చు చేస్తున్నాయి. నాటోలో ప్రస్తుతం 32 సభ్యదేశాలు ఉన్నాయి. 1991లో సోవియట్ యూనియన్ పతనానంతరం తూర్పు యూరప్‌లోని అనేక దేశాలు నాటో కూటమిలో చేరాయి. అల్బేనియా, బల్గేరియా, హంగరీ, పోలండ్, చెక్ రిపబ్లిక్, స్లోవేకియా, రొమేనియా, లిథువేనియా, లాత్వియా, ఈస్టోనియా దేశాలు నాటో పంచన చేరాయి. ఇక, ఉక్రెయిన్ మీద రష్యా దండయాత్ర తర్వాత 2022లో స్వీడన్, ఫిన్లాండ్ నాటో సభ్యత్వం కోసం దరఖాస్తు చేసుకున్నాయి. దశాబ్దల తరబడి ఈ రెండు దేశాలు తటస్థంగా ఉన్నాయి. ఇక, రష్యాతో 13 వందల 40 కిలోమీటర్ల పొడవున సరిహద్దు కలిగిన ఫిన్లాండ్ 2023లో నాటోలో చేరింది. ఇక, 2024లో స్వీడన్ కూడా చేరింది. అయితే, స్వీడన్ చేరికను మొదట టర్కీ, హంగరీ వ్యతిరేకించినా చివరకు అంగీకరించాయి. స్వీడన్, ఫిన్లాండ్ చేరడం వల్ల 1990 తర్వాత నాటో భారీ విస్తరించినట్లయ్యింది. ఈ రెండు దేశాల నుంచి మిత్రరాజ్యాల సైన్యానికి మూడు లక్షల మంది సైన్యం జత కలిసినట్టయింది. ఇక, ఉక్రెయిన్, బోస్నియా, హెర్జ్‌గోవ్నియా, జార్జియా కూడా త్వరలో నాటోలో చేరడానికి ఆరాటపడుతున్నాయి. ట్రంప్ ప్రెసిడెంట్‌గా రెండోసారి పదవి చేపట్టిన తర్వాత.. పలు వివాదస్పద వ్యాఖ్యలతో ప్రపంచమంతా తనవైపు చూసేలా చేసుకున్నారు. ముందు, పనామా, మెక్సికో, కెనడాలను యునైటెడ్ స్టేట్స్‌లో చేర్చుకుంటామని చెప్పారు. అంత్య కీలక వ్యూహాత్మక ప్రాంతమైన గ్రీన్ లాండ్‌ను ఆక్రమించుకుంటానని కూడా అన్నారు. అయితే, ప్రస్తుతం ఐరోపా దేశమైన డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్ లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం అంత సులువైన పని కాదు. ఇప్పుడు.. యూరోపియన్ యూనియన్‌లో భాగమైన డెన్మార్క్, నాటో కూటమిలో సభ్యదేశంగా ఉన్న కెనడాలకు ట్రంప్ అంటే కాలిపోతోంది. కాబట్టి యూరప్‌కు సొంత సైన్యం అవసరమని చాలా మంది అభిప్రాయపడుతున్నారనీ.. ఇప్పుడు ఆ టైం వచ్చిందని జెలెన్స్కీ అన్నారు. యూరప్, అమెరికా మధ్య ఉన్న చిరకాల బంధం ముగింపు దశకు చేరుకుందని, ఈ విషయాన్ని యూరప్ దేశాలు అర్థం చేసుకోవాలని ఇటీవల అమెరికా వైస్ ప్రెసిడెంట్ జేడీ వాన్స్ చేసిన వ్యాఖ్యల్ని జెలన్స్కీ మ్యూనిచ్‌లో జరిగిన భద్రత సదస్సుల్లో గుర్తు చేశారు. ఇక, శిక్షణా విన్యాసాల సాకుతో రష్యా తన మిత్రదేశమైన బెలారస్‌కు సైన్యాన్ని పంపాలని యోచిస్తోందని.. ఇది నాటో దేశాలకు ప్రమాదమని హెచ్చరించారు. అయితే, ఉక్రెయిన్ నాటో కూటమిలో చేరడంలో విఫలమైతే దేశ సైనిక సామర్థ్యాన్ని మరింత పెంచుకోవాల్సి ఉంటుందన్నారు ప్రెసిడెంట్ జెలెన్స్కీ. అమెరికా సైనిక మద్దతు లేకుండా తమ దేశం రష్యాను ఎదుర్కోలేదని ఒప్పుకున్నారు. కానీ, ప్రస్తుత పరిస్థితుల్లో తమకు ట్రంప్, సైనిక సహాయాన్ని ఆపివేసినా ఆశ్చర్యపోనక్కర్లేదని అన్నారు. కాగా, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్, జెలెన్ స్కీలతో ఫోన్‌లో మాట్లాడారు., ఉక్రెయిన్ విషయంలో రష్యాతో శాంతి చర్చలకు సిద్ధపడిన ట్రంప్.. యూరప్‌ను రెచ్చగొట్టే విధంగా ఒక పనిచేశారు. శాంతి పరిష్కారంలో భాగంగా ఏ దేశాలు ఉక్రెయిన్‌కు దళాలను మోహరించడానికి సిద్ధంగా ఉంటాయి..? రష్యాపై ఆంక్షలను పెంచడానికి ఏ ప్రభుత్వాలు సిద్ధంగా ఉంటాయి..? వాటిలో ఇప్పటికే ఉన్న వాటిని మరింత కఠినంగా అమలు చేయడం వంటి ఆరు అంశాలపై ప్రశ్నలతో కూడిన ఒక పత్రాన్ని అమెరికా యూరోపియన్ మిత్రదేశాలకు పంపింది. అయితే, నాటోలో అమెరికా రాయబారిగా ఉన్న జూలియాన్ స్మిత్ దీనిపై స్పందిస్తూ.. ఇలాంటి సంక్లిష్టమైన దౌత్య పనికి సాధారణంగా వారాల తరబడి సమావేశాలు జరుగుతాయనీ.. ఇలా ప్రశ్నాపత్రాలు నింపినంత మాత్రాన పరిస్థితిని చక్కదిద్దడం సాధ్యం కాదని అన్నారు.

# పవన్ పై ఉండవల్లి కొత్త ప్రేమ



రాజమండ్రి, ఫిబ్రవరి 21,

మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయ సన్యాసం చేశారు. 2014 లో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఆయన రాజకీయాలకు దూరంగా ఉంటానని ప్రకటించారు. అయితే ఆయన మాత్రం రాజకీయంగా దూరమయినా రాజకీయ సూచనలు చేయడం మాత్రం ఆపుకోలేకపోతున్నారు. జగన్ అధికారంలో ఉన్నప్పుడు కూడా తరచూ మీడియా సమావేశాల్లో పాల్గొనేవారు. ప్రధానంగా పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో పాటు రాష్ట్ర విభజన హామీలు, మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ఇలా అనేక అంశాలపై మీడియా సమావేశాలు పెట్టి మాట్లాడేవారు. తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయన పెద్దగా మాట్లాడటం లేదు. అధికారంలోకి వచ్చి తక్కువ రోజులే కావడంతో పెద్దగా స్పందించడం లేదన్నది ఆయన సన్నిహితుల వాదన,2004 నుంచి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జీవించి ఉన్నంత వరకూ ఉండవల్లి అరుణ్ కుమార్ ఒకవెలుగు వెలిగారు. రెండుసార్లు రాజమండ్రి పార్లమెంటు సభ్యుడిగా గెలిచారు. వైఎస్ ఆయన సలహాలు స్వీకరించేవారు. వైఎస్ ఆత్మ కేవీపీ రామచంద్రరావు కూడా ఉండవల్లితో చర్చించి ముఖ్యమైన నిర్ణయాలను వైఎస్ కు చేరవేసేవారు. ఉండవల్లి అరుణ్ కుమార్ సలహాలు తీసుకుంటున్నారంటే అందుకు కారణం ఆయన న్యాయవాది కూడా అవ్వడం కారణం. జక్కంపూడి రామ్మోహన్ రావు సాన్నిహిత్యంతో రాజకీయ రంగంలోకి కాలుమోపిన ఉండవల్లి అరుణ్ కుమార్ తర్వాత కాంగ్రెస్ లో కీలకంగా మారారు. అలాంటి ఉండవల్లి అరుణ్ కుమార్. వైఎస్ తనయుడు వైఎస్ జగన్ కూడా ఆయనను సంప్రదించలేదు. జగన్ మైండ్ సెట్ వేరు. ఇక చంద్రబాబుకు ఉండవల్లి అరుణ్ కుమార్ కు మధ్య వైరుధ్యాలున్నాయి. అందుకే ఆయన ఈ మధ్య కాలంలో పవన్ కల్యాణ్ ను ప్రశంసించడం మొదలు పెట్టారంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు పవన్ కల్యాణ్ ఆశాజ్యోతి అంటూ కీర్తించారు. ప్రస్తుతం ఉన్న రాజకీయ నేతల్లో పవన్ కల్యాణ్ చాలా డిఫరెంట్ నాయకుడని ఉండవల్లి అన్నారంటే దువ్వుతున్నట్లే కనిపిస్తుంది. ఉన్నది ఉన్నట్టు మాట్లాడితే రాజకీయాల్లో మనలేమన్న విషయం పవన్ కల్యాణ్ కు తెలుసునని, కానీ, పవన్ కల్యాణ్ ఉన్నది ఉన్నట్టు మాట్లాడి అందరినీ మెప్పిస్తున్నారని ఉండవల్లి అన్నారంటే అందులో లోతైన అర్థముందని చెబుతున్నారు. ఉండవల్లి అరుణ్ కుమార్ కు బీజేపీ అంటే పడదు. బీజేపీ పొత్తుతో పవన్ ఉన్నారు. అయినా సనాతన ధర్మం అంటూ కాషాయవస్త్రాలు నిరంతరం ధరించే పవన్ కల్యాణ్ ను ప్రశంసిస్తున్నారంటే ఏదో పరమార్థం ఉండి ఉంటుందన్నది అనుకోక తప్పదు. అయితే ఉండవల్లి అరుణ్ కుమార్ రాజకీయాల్లోకి తాను రానని చెబుతున్నారు. అంత అవసరం కూడా తనకు లేదంటున్నారు. అంతవరకూ బాగానే ఉంది. రాష్ట్ర ప్రయోజనాల కోసం మాత్రమే ఉండవల్లి మాట్లాడుతుంటారని చెబుతున్నారు. వినే నేత పవన్ కల్యాణ్ ఒక్కడే కావడంతో ఆయనతో తన మనసులో మాట చెప్పుకోవడానికే ఉండవల్లి ఈ రకమైన కామెంట్స్ చేసినట్లు అర్థమవుతుందన్నారు. మొత్తం మీద పవన్ అయినా తన హితోక్తులు వినకబోతారా? అన్న ఆశతోనే ఆయన ఈ వ్యాఖ్యలు చేసినట్లు కనపడుతుంది.

# ఇక ఫుల్ టైమ్ పాలిటిక్సేనా

విజయవాడ ఫిబ్రవరి 21, (

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పూర్తి స్థాయి రాజకీయాలకే పరిమితమయ్యేటట్లే కనిపిస్తుంది. ఆయన ఇకపై సినిమాలు చేయడానికి సిద్ధంగా లేరన్న వార్తలు ఆయన ఫ్యాన్స్ ను ఆశ్చర్యానికి గురిచేస్తున్నాయి. ఇప్పటి వరకూ ఒప్పందం చేసుకున్న సినిమాలను ఎలాగోలా పూర్తి చేసి పూర్తి స్థాయి రాజకీయాలు చేయాలని నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఆయన రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఆరోగ్యం కూడా ఇబ్బంది పెడుతుంది. సరైన సమయంలో తిండి లేకపోవడం, నిద్రలేమి వంటి వాటితో తరచూ అనారోగ్యానికి గురవుతున్నారు. కానీ కసితో రాజకీయాలకు వచ్చిన పవన్ కల్యాణ్ దానినే ప్రధానంగా ఎంచుకోవవాలని నిర్ణయించుకున్నారు. రెండు పడవల మీద కాలు మోపేకంటే ఒకదానిలో ఉండి లక్ష్యాన్ని చేరడం కోసం ఆయన ఈ నిర్ణయం తీసుకున్నట్లు సన్నిహితులు చెబుతున్నారు. ఎందుకంటే ఇటీవల ఒక దర్శకుడు పవన్ కల్యాణ్ తో సమావేశమై కథ వినిపించడానికి సిద్ధమవ్వగా అందుకు పవన్ సున్నితంగా తిరస్కరించినట్లు టాలీవుడ్ వర్గాలు చెబుతున్నాయి. తాను ఇకపై సినిమాలు చేయదలచుకోలేదని, ప్రస్తుతం తాను ఉప ముఖ్యమంత్రిగా ఉన్నానని, ప్రజల సమస్యలను పరిష్కరించడానికే ఎక్కువ సమయం వెచ్చించాల్సి ఉన్నందున సినిమాలకు ఇకపై సంతకం చేయనని చెప్పినట్లు తెలిసింది. పవన్ సన్నిహితుడు తివిక్రమ్ కూడా ఈ విషయాన్ని తన సన్నిహితుల వద్ద చెప్పడంతో ఇందులో నిజముందని అనుకోవాల్సి ఉంది. ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రిగా ఉన్నప్పటికీ ఏపీ ప్రజలు తనపై ఎన్నో ఆశలు పెట్టుకున్నారని, తాను రాజకీయాల్లో ఎదిగి తిరిగి ఓడి వెనుదిరగడానికి పవన్ ఇష్టపడటం లేదు. జనసేన పార్టీ పెట్టినప్పుడే తాను ఇరవై ఐదేళ్లు రాజకీయాలు చేయడానికి సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు పవన్ కల్యాణ్. అనుకున్నట్లుగానే పదో ఏడాది ఆయన ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టారు. అయితే తాను అనుకున్న పనులన్నీ పూర్తి చేయలేకపోతున్నారు. ఎన్నికల సందర్భంగా తాను ఇచ్చిన హామీలతో పాటు కొన్ని కీలక, సున్నిత అంశాలను కూడా పరిష్కరించడానికి ఆయన సతమతమవుతున్నారు. రాష్ట్ర ఖజానాలో నిధులు లేకపోవడంతో ప్రభుత్వంపై కూడా ఆయన వత్తిడి తేలేకపోతున్నారు.. ప్రధానంగా యువతకు తాను ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోతున్నాననే బాధ అయనలో కనపడుతుందంటున్నారు. ముఖ్యంగా ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వారికి పది లక్షల రూపాయల వరకూ రుణం మంజూరు చేసేదానిపైనా కూడా ఎలాంటి చర్యలు చేపట్టలేకపోతున్నారు. దీంతో అధికారులతో నిరంతరం చర్చలు జరుపుతుండటం, భోజనం చేసే సమయం కూడా లేకపోవడంతో ఆయన అనారోగ్యం పాలవుతున్నారు. జ్వరం, స్పాండిలైటిస్ తో బాధపడుతూ ఆయన ఇటీవల పుష్కర స్నానానికి వెళ్లిన ఫొటోలతో పవన్ బాడీ షేమింగ్ కూడా సోషల్ మీడియాలో గురయ్యారు. దీంతో? ఆయన పూర్తిగా సినిమాలకు స్వస్తి చెప్పాలన్న నిర్ణయానికి వచ్చినట్లు చెబుతున్నారు. నిజంగా ఇది పవన్ కల్యాణ్ ఫ్యాన్స్ కు బ్యాడ్ న్యూస్.

# ఈ చెట్టు 33 లక్షలట...

రాజమండ్రి, ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

దేశ విదేశాలకు చెందిన విభిన్న మొక్కలతో కనువిందు చేసే కడియం నర్సరీలో ఏదో ఓ ప్రత్యేకత కనిపిస్తూనే ఉంటుంది.. అందుకే భారత కుబేరుడు ముఖేష్ అంబానీ అంతటి వాడే నేరుగా తన వారిని కడియం పంపించి తాను గుజరాత్‌లో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన పార్కులో ఇక్కడి నుంచే లక్షల రూపాయలు వెచ్చించి మొక్కలను తీసుకెళ్లారు... ఒకప్పుడు దేశీయ జాతులకు చెందిన మొక్కలను అభివృద్ధి చేసే పద్ధతి నుంచి మరికొన్నాళ్లకు విదేశీజాతుల మొక్కలను కడయం నర్సరీల్లోనే అభివృద్ధి చేసే స్థాయికి చేరుకున్నారు ఇక్కడి రైతులు. విభిన్నంగా ఆలోచించి ఏకంగా విదేశాల్లో వందేళ్ల వయసున్న మొక్కలను ప్రత్యేక కంటైనర్లు ద్వారా ఇక్కడికి రప్పించి అంతర్జాతీయ స్థాయి నర్సరీ మార్కెట్‌తో పోటీపడుతున్నారు.. ఇదిలా ఉంటే కడియం నర్సరీలో ఇప్పుడు ఓ అరుదైన ఏళ్లనాటి చెట్టు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. ఎన్నో వెరైటీ బోన్సాయ్ మొక్కలను అభివృద్ధి చేసి నర్సరీల నిండానింపిన అనుభవం ఉన్న కడియం నర్సరీ రైతులు తాజాగా తీసుకువచ్చిన భారీ ఆకారంగల బోన్సాయ్ చెట్లతో వృక్ష ప్రేమికులను అమితంగా ఆకర్షిస్తున్నారు.

తూర్పుగోదావరి జిల్లాలోని కడియంలో శ్రీ శివాంజనేయ నర్సరీ రైతు మల్లు పోలరాజు మూడు రోజుల క్రితం విదేశాల నుంచి వీటిని తీసుకొచ్చిన చెట్లు ఇప్పుడు అందరినీ ప్రత్యేకంగా ఆకర్షిస్తోంది.. భారీ ఆకారంలో కలసాన్ని పోలి ఉన్న ఈ భారీ వృక్షాలు అందర్నీ అబ్బుర పరుస్తున్నాయి. ఈ చెట్టును "సిల్క్ ఫ్లోస్ ట్రీ అని పిలిచే దీని శాస్త్రీయ నామం. వీటిని ప్రత్యేక కంటైనర్ ఉంచి 75 రోజుల క్రితం షిప్ లో వేస్తే చెన్నై నుంచి ఇక్కడికి తీసుకువచ్చారు. దక్షిణ అమెరికా దేశంలో విరివిగా ఉండే ఈ మొక్కలను స్పెయిన్, థాయిలాండ్ వంటి దేశాల్లో విక్రయాలు చేపడుతున్నారు. పెద్దపెద్ద పార్కులు, హోటల్స్, ధనవంతుల గార్డెన్స్ లోనూ వీటిని ప్రత్యేక ఆకర్షణ కోసం పెంచుకుంటుంటారని నర్సరీ యజమాని తెలిపారు. ఈ చెట్టు వయసు వంద నుంచి నూట ఇరవై ఏళ్లు ఉంటుందని చెప్పారు.. కడియం నర్సరీలో ఉన్న ఈ చెట్లు ఇటీవలే హైదరాబాద్‌లోని చిలుకూరు సమీపంలో నిర్మించిన ఎక్స్‌పీరియం లో ఉన్నాయట.. సాధారణంగా బోన్సాయ్ మొక్కలు అంటేనే చాలా ఖరీదైనవిగా చెబుతుంటారు. ఇంత ఖరీదు ఎందుకు అంటే ఏళ్ల తరబడి వీటిని ఓ ప్రత్యేక రూపంలోకి మళ్లించేందుకు చాలా ప్రయాస పడుతుంటారు. అంతేకాకుండా కొన్ని ప్రత్యేక వాతావరణంలో కూడా వీటిని కాపాడుకోవాల్సి ఉంటుంది.. కావాల్సిన ఆకృతిలోకి మళిచేందుకు చాలా కష్టపడాల్సి వస్తుంది.. అయితే ఇప్పుడు కడియం నర్సరీలో దర్శనమిస్తున్న ఈ అరుదైన వృక్షం సొంతం చేసుకోవాలంటే మాత్రం కళ్లు బైర్లు కమ్మాల్సిందే.. ఈ అరుదైన చెట్లు విషయానికి వస్తే ఒక్కొక్కటి రూ.35 నుంచి 40 లక్షలు ఉంటాయి.కాగా, నర్సరీలో ఉన్న ఈ చెట్టు ధర రూ.33 లక్షలు అని నర్సరీ యజమాని తెలిపారు. ప్రస్తుతం మోడులుగా కనిపిస్తున్న వీటికి చిన్నచిన్న కొమ్మలు వచ్చి రంగురంగుల పువ్వులు పూస్తాయి. అప్పుడు మరింత శోభాయమానంగా నీ మొక్కలు సందర్శకులను అలరిస్తాయి. ప్రపంచ నర్సరీ రంగంలో ఏమాత్రం తీసి పోమని చాటి చెప్పడానికే వీటిని ఇక్కడకు తీసుకొచ్చినట్లు నర్సరీ రైతు మల్లు పోలరాజు తెలిపారు.

## 53ఎలాంటి మార్పు లేని తెలంగాణ పాలన
## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

మెదక్‌సీఎంలు మారారే గానీ తెలంగాణ పాలనలో ఎలాంటి మార్పు లేదని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. రాబోయే శాసనమండలి ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను మేధావులు గెలిపించి సత్తా చాటాలన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నాడు అయన మెదక్ పట్టణంలో మీడియాతో మాట్లాడారు. ఎన్నికల తరువాత ప్రజా సమస్యలపై ఉద్యమబాటలో పయనిస్తామన్నారు. అనేక రాష్ట్రాల్లో మోదీ నేతృత్వంలోని డబుల్ ఇంజన్ ప్రభుత్వం ఏ విధంగా అభివృద్ధిలో దూసుకుపోతుందో చూస్తున్నారని చెప్పారు. కర్ణాటక, హిమాచల్, తెలంగాణలో అవినీతి, అక్రమ ప్రభుత్వాల చేతకాని విధానాల వల్ల కనీసం జీతాలివ్వలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన గ్యారెంటీలు, సబ్ గ్యారెంటీల మాట దేవుడెరుగు, కనీస హామీలను కూడా అమలు చేయలేని పరిస్థితుల్లో 14 నెలలుగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన కొనసాగుతుందన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు తెలంగాణను అప్పులకుప్పగా మార్చాయని కేంద్రమంత్రి జి. కిషన్ రెడ్డి మండిపడ్డారు.

దశ, దిశను సూచించే ఎన్నికలు..తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు రాష్ట్ర దశ దిశను సూచించే ఎన్నికలని కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో భాగంగా మెదక్ లో శుక్రవారం ఉదయం ఉపాధ్యాయులతో జరిగిన మీట్ అండ్ గ్రీట్ లో పాల్గొని ప్రసంగిస్తూ బీఆర్ ఎస్, కాంగ్రెస్ విధానాలను తూలనాడారు.

## లేని పోని ప్రయత్నాల్లో టీడీపీ

కాకినాడ, ఫిబ్రవరి 21,

అధికారం అనేది ఒక మత్తు లాంటిది. అందులోనూ రాజకీయాల్లో ఒక్కసారి ఆ మత్తు తలకెక్కితే ఎలాంటి పనైనా చేయిస్తుంది అంటారు తలపండిన పాలిటీషియన్లు. ఇప్పుడు తుని మున్సిపల్ వైస్ ఛైర్మన్ గొడవలు ఎన్నిక విషయంలో కూటమి అదే తప్పు చేస్తుందా అన్న అభిప్రాయం చాలా మందిలో కలుగుతుంది. తుని మున్సిపాలిటీలో 30 వార్డులు ఉన్నాయి. వాటిలో ఒక సభ్యుడు మృతి చెందగా ఇంకా 29 కౌన్సిలర్లు ఉంటే అవన్నీ వైసీపీకి చెందినవే. వారిలో ఇటీవల 10 మంది టీడీపీలోకి జంప్ చేశారు. మిగిలిన వారిలో 18 మందిని మున్సిపల్ చైర్మన్ సుధారాణితో సహా క్యాంపులో ఉంచారు వైసీపీ నేతలు. లేకుంటే వారిని అధికార పార్టీ తమ వైపు లాగేస్తారనేది వారి భయం. తిరుపతిలో జరిగింది అదే. ఇప్పుడు అదే వ్యూహంతో పదేపదే తుని మున్సిపల్ వైస్ చైర్మన్ ఎన్నిక వాయిదా పడుతూ వస్తోంది. తాజాగా నాలుగోసారి కూడా అదే జరిగింది. ఎన్నిక జరపాలంటే కనీసం 14 మంది కౌన్సిలర్లు హాజరు కావాల్సి ఉంటుంది. కానీ ఆసంఖ్య ఎప్పుడు 10 దాటడం లేదు. వారు కూడా వైసీపీ నుంచి టిడిపిలోకి జంపు చేసిన వారే. మరోవైపు తమకు అన్యాయం జరుగుతుందంటూ వైసిపి కీలక నేతలైన ద్వారపూడి చంద్రశేఖర్ రెడ్డి, కన్నబాబు, దాడిశెట్టి రాజా, ముద్రగడ పద్మ నాభం లాంటివారు పిలుపునిచ్చిన చలో తుని కూడా ఆగిపోయింది. దీంతో తుని పరిసర ప్రాంతాల్లో మంగళవారం అంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ప్రస్తుతం జనాల్లో ఇదే టాపిక్ పై చర్చ మొదలైంది. ఆల్మోస్ట్ రాష్ట్రంలో ఏకపక్షంగా అధికారంలో ఉంది కూటమి. మరో ఒకటి రెండేళ్లలో మున్సిపాలిటీలు వాళ్ళ వశం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఈ మాత్రం దానికి అనవసరమైన ఇగోలకి టిడిపి వెళ్తుందా అన్న చర్చే సోషల్ మీడియాలో ఎక్కువగా జరుగుతోంది. ఈ నెపాన్ని తునిలో దశాబ్దాలపాటు తిరుగులేని నాయకుడిగా వెలుగొందిన యనమల రామకృష్ణుడుపై పెడుతున్నారు. 2024 ఎన్నికల ప్రచారాన్ని గుర్తు చేసుకుంటే వైసీపీ అధినేత నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన స్లోగన్ కళ్ళ ముందు కదలాడుతుంది. "వైనాట్ 175" అంటూ చేసిన హడావుడి మామూలుది కాదు. అసెంబ్లీలోని మొత్తం సీట్లు తమకే రావాలన్నది ఆయన స్లోగన్. అంటే అసలు సభలో ప్రతిపక్షమే ఉండొద్దా అని అప్పట్లోనే విమర్శలు వెల్లువెత్తాయ్. దాన్ని అహంకారంగా ప్రచారం చేసిన అప్పటి ప్రత్యర్థులు ఇప్పుడు తాము కూడా అదే బాటలో ఉండడాన్ని ప్రజాస్వామ్యవాదులు తప్పు పడుతున్నారు. రాజకీయాల్లో అనవసరమైన ఇగోలతో వివాదాలు సృష్టించడం వల్ల అవతల పార్టీకి ప్రజల్లో సానుభూతి పెరిగే అవకాశం ఉంటుందనేది ఎనలిస్ట్‌ల అభిప్రాయం. దానికి గడచిన ఎన్నికల ఫలితాలే ఉదాహరణ అని వారు అంటున్నారు.

## సీఐ బత్తున శ్రీనివాస రావు విధులనుంచి తొలగింపు

నరసరావుపేట:

సస్పెన్షన్లో ఉన్న సీఐ బత్తుల శ్రీనివాసరావును విధుల్లోంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో రామారావు అనే వ్యక్తి చేసిన ఫిర్యాదులో నిజాలు నిర్ధారణ కావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఆర్థిక లావాదేవీల విషయంలో రూ.35 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా మోసం చేశారని రామారావు ఫిర్యాదుతో 2021లో గుంటూరు నగరంపాలెం ఠాణాలో శ్రీనివాసరావుపై జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇదే కేసులో ప్రస్తుతం సస్పెన్షన్లో ఉన్నారు. ఇతనిపై నగరంపాలెంలో మూడు, అరండల్పేట్లో ఒకటి, విశాఖపట్నం, తెనాలిలో పలు చీటింగ్ కేసులున్నాయి. గురజాల మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు కోడలు బస్సులో వెళ్తుండగా ఆమె బంగారం చోరీ అయింది. ఆ కేసు దర్యాప్తులో కూడా చేతివాటం చూపినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. కొన్నాళ్లు రాజుపాలెంలో ఐస్క్రీం వ్యాపారం చేసి ఒకరిని మోసగించారు. విశాఖపట్నంలో విశ్రాంత ఆర్మీ అధికారికి రూ.35 లక్షలు మేర మోసం చేశారు. ఈయన స్వస్థలం ప్రకాశం జిల్లా పోతవరం గ్రామం. గుంటూరు విద్యానగర్లో స్థిరపడ్డారు. తొలుత నకరికల్లు, పెదకూరపాడు, ఈపూరు, పిడుగురాళ్ల, నరసరావుపేటలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. తర్వాత పదోన్నతిపై నరసరావుపేట, గుంటూరులో సీఐగా చేశారు.

భారత శక్తి

మంగళవారం, 11 ఫిబ్రవరి 2025

## నేడు అంతర్జాతీయ కవలల దినోత్సవం.

( పెండ్యాల రామ్ కుమార్,మంథని )

సృష్టిలో కవలలు ఒక అద్భుతం. జన్యుపరమైన అమరిక వల్ల ఈ విధంగా శిశువులు ఏకరూపంలో జన్మిస్తారని విజ్ఞానశాస్త్రం చెబుతున్నా ఇంత సారూప్యత కనిపించడం అద్భుతమే.. రూపంలోనే కాకుండా కొందరు లక్షణాల్లోనూ ఏకత్వం చూపిస్తారు. మరికొందరు కవలల్లో ఆలోచనలు భిన్నంగా ఉండటం ఎక్కువగా కనిపిస్తుంది. కవలలు జన్మించడం ఆ తల్లిదండ్రులకు మధురానుభూతి, శిశువులకు మరుపురాని అనుభూతి. బిడ్డలిద్దరినీ ఒకేలా తయారు చేసి అమ్మానాన్నలు సంబరపడిపోతుంటారు. వారికంటూ ఓ రోజు ఉండటం విశేషం. కవలల దినోత్సవం ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 22 న జరుపుకుంటారు . ప్రపంచవ్యాప్తంగా దాదాపు 125 మిలియన్ల 'మల్టీపుల్స్' (ఒకే కాన్పులో జన్మించిన ఒకరికన్నా ఎక్కువమంది) ఉన్నారు. ప్రపంచం లో మొట్టమొదట సారి కవలల దినోత్సవాన్ని పోలెండ్ వారు 1976లో నిర్వహించారు. కవలలందరికి ప్రపంచ కవలల దినోత్సవ శుభాకాంక్షలు.

## బ్రిటిషు దుష్టపాలనపై ఎదిరించి తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

భారతదేశంలో తొలి స్వాతంత్ర్య తిరుగుబాటు 1857లో మొదలైంది. కానీ అంతకు పదేళ్ల ముందే బ్రిటీష్ వారిపై తిరుగుబాటు చేసిన తెలుగు వీరుడు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి.1846 జూన్ నెలలో మొదలైన నరసింహారెడ్డి తిరుగుబాటు 1847 ఫిబ్రవరిలో ఆయన వీరమరణంతో ముగిసింది. ఈ 8 నెలల కాలంలో బ్రిటీష్ వారిని ముప్పుతిప్పలు పెట్టి.. మూడు కాదు ముప్పై చెరువుల నీళ్లు తాగించాడు నరసింహారెడ్డి. తనకు రావాల్సిన భరణాన్ని ఇవ్వకుండా.. తన అనుచరుడిని అతి దారుణంగా బ్రిటీష్ వాళ్లు చంపేయడంతో వాళ్లపై తిరుగుబాటు చేస్తాడు ఉయ్యాలవాడ. కోయిలకుంట్లతో పాటు మరికొన్ని ధనాగారాలపై తన అనుచరులతో దాడి చేసి.. వాటిని దోచేస్తాడు నరసింహారెడ్డి. ఆ తర్వాత ఆయన కోసం బ్రిటీష్ వాళ్ళు వెతుకుతారు. తనను పట్టుకోవాలని చూసిన బ్రిటీష్ వాళ్లను కూడా చంపేస్తాడు రెడ్డి. అంతేకాకుండా ఎప్పటికప్పుడు వాళ్ల ఖజానాలపై పడి తుపాకులతో పాటు నగదును కూడా దోచుకెళ్లేవాడు ఉయ్యాలవాడ. ఆ రోజుల్లోనే ఉయ్యాలవాడను పట్టుకుంటే 1000 రూపాయల నజరానా ప్రకటించింది బ్రిటీష్ ప్రభుత్వం. దాన్నిబట్టి ఆయన ఎంతగా వాళ్లను భయపెట్టాడో అర్థం చేసుకోవచ్చు. కడప స్పెషల్ కమిషనర్ కేసు విచారణ జరిపి, నరసింహారెడ్డి ప్రభుత్వంపై తిరుగుబాటు చేయడమేకాక, హత్యలకు, దోపిడీలకు, పాల్పడినట్లు తీర్పు చెబుతూ, ఉరిశిక్ష విధించాడు.1847 ఫిబ్రవరి 22న ఉదయం 7 గంటలకు జుర్రేటి వద్ద ఉయ్యాలవాడ నరసింహారెడ్డిని కలెక్టర్ కాక్రేన్ సమక్షంలో బహిరంగంగా ఉరితీసింది బ్రిటిషు ప్రభుత్వం. విప్లవకారులని భయభ్రాంతులను చేయడానికి నరసింహారెడ్డి తలను 1877 దాకా కోయిలకుంట్ల కోటలో ఉరికొయ్యకు వ్రేలాడదీసే ఉంచారు.

## సీఐ బత్తున శ్రీనివాస రావు విధులనుంచి తొలగింపు

నరసరావుపేట:

సస్పెన్షన్లో ఉన్న సీఐ బత్తుల శ్రీనివాసరావును విధుల్లోంచి పూర్తిగా తొలగిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రొంపిచర్ల మండలం సంతగుడిపాడులో రామారావు అనే వ్యక్తి చేసిన ఫిర్యాదులో నిజాలు నిర్ధారణ కావడంతో ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. ఆర్థిక లావాదేవీల విషయంలో రూ.35 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఇవ్వకుండా మోసం చేశారని రామారావు ఫిర్యాదుతో 2021లో గుంటూరు నగరంపాలెం ఠాణాలో శ్రీనివాసరావుపై జీరో ఎఫ్ఐఆర్ నమోదైంది. ఇదే కేసులో ప్రస్తుతం సస్పెన్షన్లో ఉన్నారు. ఇతనిపై నగరంపాలెంలో మూడు, అరండల్పేట్లో ఒకటి, విశాఖపట్నం, తెనాలిలో పలు చీటింగ్ కేసులున్నాయి. గురజాల మాజీ ఎమ్మెల్యే మల్లికార్జునరావు కోడలు బస్సులో వెళ్తుండగా ఆమె బంగారం చోరీ అయింది. ఆ కేసు దర్యాప్తులో కూడా చేతివాటం చూపినట్లు అప్పట్లో వార్తలొచ్చాయి. కొన్నాళ్ల రాజుపాలెంలో ఐస్క్రీం వ్యాపారం చేసి ఒకరిని మోసగించారు. విశాఖపట్నంలో విశ్రాంత ఆర్మీ అధికారికి రూ.35 లక్షలు మేర మోసం చేశారు. ఈయన స్వస్థలం ప్రకాశం జిల్లా పోతవరం గ్రామం. గుంటూరు విద్యానగర్లో స్థిరపడ్డారు. తొలుత నకరికల్లు, పెదకూరపాడు, ఈపూరు, పిడుగురాళ్ల, నరసరావుపేటలో ఎస్సైగా విధులు నిర్వర్తించారు. తర్వాత పదోన్నతిపై నరసరావుపేట, గుంటూరులో సీఐగా చేశారు.

## రాయదారి గ్రామంలో అగ్ని ప్రమాదం

నిర్మల్‌పెంబి మండలంలోని రాయదారి గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ తో ఐదు ఇండ్లు, మూడు పశువుల పాకలకు మంటలు అంటుకున్నాయి. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు ముమ్మరంగా ప్రయత్నాలు చేసారు. ఘటనతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## సిఐడికి నరసరావుపేట సాయి సాధన చిట్స్ మోసం కేసు

పల్నాడుసాయి సాధన చిట్ ఫండ్ కేసును సీఐడీకి అప్పగిస్తునట్లు జిల్లా ఎస్పి శ్రీనివాసరావు వెల్లడించారు. దర్యాప్తు బృందంలో సభ్యులుగా బాపట్ల ఎస్పి తుషార్ డూడి, రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, మాచర్ల రూరల్ సిఐ హాఫీజ్ బాషాలున్నారు.

# వైసీపీకి సేనాని సెగ... పవన్ పై కామెంట్స్ కు దూరం

విజయవాడ, ఫిబ్రవరి 21, ఎన్నికల్లో అంత ఘోరంగా ఓడడానికి కారణాలేంటని విశ్లేషించుకుంటున్న టైమ్‌లో ఆ ఒక్కడి జోలికి వెళ్లకుంటే బాగుండేదని..నేతల తమ మనోగతం బయటపెట్టారట. పవన్‌ను పర్సనల్‌గా అటాక్ చేయడం వల్లే కాపులు తమకు దూరమయ్యారని భావిస్తున్నారట వైసీపీ నేతలు. సేనానిని విమర్శించడం వల్ల యూత్ ఓట్లు కూడా తమకు పోలరైజ్ కాలేదని అనుకుంటున్నారట. పలువురు నేతల సూచనల ప్రభావమో..లేక వైసీపీ అధినేతే వాస్తవాలను గమనించారో తెలియదు కానీ..సేనాని జోలికి మాత్రం వెళ్లడం లేదంటున్నారు.అసెంబ్లీ ఎన్నికలకు ముందు పవన్ లక్ష్యంగా మాటల తూటాలు పేల్చేవారు వైసీపీ నేతలు. జగన్‌తో సహా ఆయన మౌత్ పీస్‌లుగా ఉన్న నేతలంతా..సేనానిని గట్టిగా అటాక్ చేసేవారు. పవన్ రెండు పెళ్లిళ్లు చేసుకున్నారని..చంద్రబాబుకు దత్తపుత్రుడని విమర్శించేవారు. అలా పవన్‌ను ఒంటరిని చేయడం లేదా పవన్ రాజకీయ ఎత్తుగడలను చిత్తు చేస్తే చాలు తనదే అధికారమనే భావనలో ఉండేవారట వైసీపీ లీడర్లు.అందుకే అప్పుడు ఎక్కడికి వెళ్లినా పవన్‌పై పర్సనల్ అటాకింగ్ చేసేవారని అంటున్నారు. వైసీపీ సోషల్ మీడియాలో కూడా జనసేనానినే టార్గెట్ చేసేవారు. అయితే ఎన్నికల ఫలితాల తర్వాత సేనాని సెగ ఏంటో తెలిసి వచ్చిందంటున్నారు. పవన్‌పై ఎక్కుపెట్టిన బాణాలు మిస్ ఫైర్ అయ్యాయనే అభిప్రాయానికి వచ్చారట.అందుకే ప్రభుత్వంలో కీలకంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌పై విమర్శలు తగ్గించి, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌నే టార్గెట్ చేస్తున్నారని పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. గతంలో పవన్‌ను ఎక్కువగా టార్గెట్ చేయడం వల్లే తమకు తీవ్ర నష్టం జరిగిందని పార్టీ వర్గాల్లో చర్చ నడుస్తుందట. ఆ కారణంగానే జగన్ తన స్వరాన్ని సవరించారన్న టాక్ వినిపిస్తోంది.పవన్, చంద్రబాబును విడదీసి పాలిటిక్స్ ప్లే చేయాలనుకున్నారట. కానీ వైసీపీ ఎత్తులు తలకిందులు అవ్వడమే కాకుండా పవన్, చంద్రబాబు మధ్య బంధం మరింత బలపడింది. పవన్ ఒంటరిగా పోటీ చేస్తే ఓట్లు చీలి తాను మళ్లీ అధికారంలోకి వస్తామని జగన్ అండ్ కో స్కెచ్ అనుకునేవారట. అందుకే చంద్రబాబు కన్నా ఎక్కువగా పవన్ వెంట పడేవారట.కానీ జగన్ అంచనాకు భిన్నంగా ఆ ఇద్దరూ ఒక్కటవ్వడంతో అధికారం వైసీపీ చేతుల నుంచి జారిపోయిందంటున్నారు. ఎన్నికల తర్వాత కార్యకర్తలు, పలువురు నేతలతో పలుమార్లు మాట్లాడిన జగన్..పవన్ విషయంలో విమర్శల డోస్ ఎక్కువైందన్న విషయాన్ని గ్రహించారట. అందుకే ఇప్పుడు ఆయన జోలికి వెళ్లకుండా సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌ను మాత్రమే టార్గెట్ చేస్తున్నారని అంటున్నారు.మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీతో ములాఖత్ అయ్యేందుకు విజయవాడ సబ్‌జైలుకు వెళ్లిన జగన్..మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు, లోకేశ్‌పైనే తీవ్ర విమర్శలు చేశారు. అరగంటసేపు మీడియాతో మాట్లాడిన జగన్ కూటమి ప్రభుత్వంలో అత్యంత కీలకంగా పనిచేస్తున్న డిప్యూటీ సీఎం పవన్‌ను ఒక్కమాట కూడా ఆడలేదు. ప్రభుత్వం అరెస్ట్‌లు చేస్తుంటే పవన్ ఏం చేస్తున్నారన్న ప్రశ్న కూడా వేయలేదన్న చర్చ జరుగుతోంది. ఇది జగన్‌లో మారిన వైఖరికి ఎగ్జాంపుల్ అని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.డిప్యూటీ సీఎం హోదాలో పవన్ మాట్లాడిన తర్వాతే వైసీపీ సోషల్ మీడియా అరెస్టులు జరిగాయని, పవన్‌ను రెచ్చగొడితే రాజకీయంగా జరిగే లాభం కన్నా, నష్టమే ఎక్కువగా ఉంటోందని వైసీపీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అందుకే తమ అధినేతకు చెప్పి..పవన్ విషయంలో సాఫ్ట్‌గా మాట్లాడాలని..అవసరమతే ఆయన ప్రస్తావన తేకపోవడమే బెటరని సూచించినట్లు తెలుస్తోంది. తమ సూచనతో జగన్ రూట్ మార్చారని పలువురు వైసీపీ లీడర్లు గుసగుసలు పెట్టుకుంటున్నారు.జగన్ మద్దతుదారులుగా ఉన్నవారు కూడా పవన్‌కు అనుకూలంగా జపం చేస్తున్నారు. రేపోమాపో వైసీపీలో చేరబోతున్నారంటున్న మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ అయితే ఏపీకి ఆశాకిరణం పవన్ ఒక్కడేనని ఆకాశానికి ఎత్తుతున్నారు. కేంద్రం నుంచి ఏపీకి ఏది సాధించాలన్న పవన్‌తోనే సాధ్యం అవుతదని చెప్పుకొచ్చారు. ఇక మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి అయితే ఎన్నికల ఫలితాల తర్వాత పవన్‌ను తక్కువ అంచనా వేశామని ఒప్పుకున్నారు.యూత్‌లో పవన్‌కు ఉన్న క్రేజ్..కూటమి బంపర్ విక్టరీకి ఉపయోగపడిందని కూడా చెప్పేశారు. లాస్ట్‌కు వైసీపీని వీడిన విజయసాయిరెడ్డి కూడా పవన్ పట్ల సాఫ్ట్ వాయిస్ వినిపించారు. ఇలా వైసీపీ అధినేత సన్నిహితులుగా ఉన్నవారంతా పవన్‌ను పొగుడుతున్నారు. జగన్ మాత్రం పవన్ పేరెత్తకుండా జాగ్రత్త పడుతున్నారు. దీంతో సేనాని సెగ వైసీపీకి గట్టిగానే తాకిందన్న చర్చ జరుగుతోంది.

# సిక్కోలు వైసీపీలో గ్రూపుల గోల

శ్రీకాకుళం, ఫిబ్రవరి 21, (

ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా వైసీపీలో గ్రూపుల గోల చల్లారడం లేదు. ఎన్నికలకు ముందు కూడా పార్టీలో గ్రూపు పాలిటిక్స్‌కు చెక్ పెట్టకపోవడంతో తీవ్ర నష్టం జరిగిందని అంటున్నారు క్యాడర్, లీడర్లు. వైసీపీ ముఖ్యనేతల దగ్గరే తమ ధిక్కార స్వరం వినిపిస్తున్నారట. ఇప్పుడైనా నియోజకవర్గ ఇంచార్జ్‌లను మార్చాలని లేకపోతే మరోసారి నష్టపోవాల్సి వస్తుందని పార్టీ పెద్దలకు తెగేసి చెప్తున్నారట క్యాడర్.అయితే ఇప్పటికే వైసీపీ అధిష్టానం కొంత నష్టనివారణ చర్యలు మొదలుపెట్టింది. ఆమదాలవలస నియోజకవర్గ ఇంచార్జ్ తమ్మినేని సీతారాం, టెక్కలి ఇంచార్జ్ దువ్వాడ శ్రీనివాస్‌ను తప్పించింది. తమ్మినేనికి పార్లమెంటరీ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించారు. ఎంపీగా పోటీ చేసి ఓడిపోయిన పేరాడ తిలక్‌కు టెక్కలి నియోజకవర్గ బాధ్యతలు ఇచ్చింది అధిష్టానం.ఇక మిగతా నియోజకవర్గాల్లో కూడా ఇంచార్జ్‌లను మార్చాలని పట్టుబడుతున్నారట క్యాడర్. ముఖ్యంగా ఎచ్చెర్ల నియోజకవర్గ ఇంచార్జ్ గొర్లె కిరణ్ కుమార్, రాజాం ఇంచార్జ్‌గా ఉన్న డాక్టర్ తలే రాజేష్, పాతపట్నం ఇంచార్జ్ రెడ్డి శాంతి, ఇచ్ఛాపురం ఇంచార్జ్ పిరియా విజయలను మార్చాలని పట్టుబడుతున్నారట వైసీపీ కార్యకర్తలు, లీడర్లు. ఎలక్షన్ తర్వాత రాజాం నియోజకవర్గ పరిస్దితి మరింత దయనీయంగా తయారైందంట. గత ఎన్నికల్లో పోటీ చేసి ఓడిన డాక్టర్ తలేరాజేశ్ ఇప్పుడు పేరుకే ఇంచార్జ్‌గా ఉన్నారట.పార్టీ కార్యక్రమాలకు కూడా పాల్గొనడం లేదట. అయితే రాజాం మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు ఇంచార్జ్‌గా ఉండేందుకు ఆసక్తి కనబరుస్తున్నారట. క్యాడర్ కూడా జోగులుకే జై కొడుతున్నారట. ఇక ఇచ్ఛాపురం నియోజకవర్గంలో గ్రూప్ పాలిటిక్స్ ఇబ్బందికరంగా మారాయట.ఎమ్మెల్సీ నర్తు రామారావు, జడ్పీ ఛైర్మన్ పిరియా విజయసాయిరాజ్ వేర్వేరు వర్గాలను మెయింటెన్ చేస్తున్నారు. దాంతో ఇచ్ఛాపురంలో కొత్త వ్యక్తికి ఇంచార్జ్ బాధ్యతలు ఇవ్వాలని కోరుతున్నారట స్థానిక నేతలు. ఇచ్ఛాపురంలో గ్రూపు రాజకీయాలకు చెక్ పెట్టాలంటే ఇంచార్జ్‌ను మార్చి కొత్త వ్యక్తిని నియమించాలంటున్నారట ద్వితీయ శ్రేణి నేతలు.వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు గ్రూపుల గోలతో నిత్యం రచ్చకెక్కేవి ఎచ్చెర్ల పాతపట్నం నియోజకవర్గాలు. ఈ రెండు నియోజకవర్గాల్లో ఇంచార్జ్‌లు, నాటి ఎమ్మెల్యేల తీరు నచ్చక పలువురు వైసీపీని విడిచిపెట్టి వెళ్లారు. గొర్లె కిరణ్‌ను మార్చాలని ఎచ్చెర్లలోని ఆయన వ్యతిరేక గ్రూపు డిమాండ్ చేస్తోందట.ఇక పాతపట్నంలో నాన్ లోకల్ అయిన రెడ్డి శాంతిని తప్పించి స్థానిక నేతలకు నియోజకవర్గ బాధ్యతలు కట్టబెట్టాలంటున్నారు క్యాడర్. ఘోర ఓటమి పాలైనా నేతల గ్రూపుల గోల మాత్రం చల్లారడక పోవడంతో కార్యకర్తలు విసిగిపోతున్నారట. అధిష్టానం దిద్దుబాటు చర్యలకు దిగుతుందో లేదోనని నిట్టూర్పుతో ఎదురు చూస్తున్నారట. సిక్కోలు నేతలను వైసీపీ అధినేత ఎంతవరకు సెట్ చేస్తారో చూడాలి మరి.

# 55 మంది డాక్టర్ల తొలగింపు

విజయవాడ, ఫిబ్రవరి 21,

ఏపీలో ఏకంగా 55 మంది ప్రభుత్వ వైద్యులను విధుల నుండి తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మొత్తం 78 మందిలో 23 మంది ప్రభుత్వానికి సరియైన సమాధానం ఇవ్వగా, మిగిలిన వారిని విధుల నుండి తొలగించారు. ఒకేసారి భారీ సంఖ్యలో వైద్యులను తొలగించడం వెనుక పెద్ద కారణమే ఉంది. అదేమిటో తెలుసుకుందాం.కృష్ణా జిల్లా ఉయ్యూరుకు చెందిన మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఫిర్యాదు మేరకు ఈ చర్యలు తీసుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా, సెలవు పెట్టకుండా కొందరు వైద్యులు విధులకు డుమ్మా కొడుతూ.. వేతనాలు పొందుతున్నట్లు శ్రీనివాస్ గౌడ్ ఏకంగా లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుతో ప్రభుత్వం పలు మార్లు వైద్యులకు షోకాజ్ నోటీసులు కూడా జారీ చేసింది. మొత్తం 78 మంది వైద్యులు విధులకు గైర్హాజరు అవుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిలో కొందరు ప్రొఫెసర్ లు కాగా, మరికొందరు అసిస్టెంట్ ప్రొఫెసర్లు కావడం విశేషం. రోగులకు సేవలు అందించాల్సిన వీరు, విధులకు గైర్హాజరు కావడంపై లోకాయుక్తతో పాటు ప్రభుత్వం సీరియస్ గా పరిగణించింది.దీనితో 78 మంది ప్రొఫెసర్ అసోసియేట్ ప్రొఫెసర్ లకు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులకు 23 మంది స్పందించి సరియైన సమాధానం ఇచ్చినట్లు సమాచారం. మిగిలిన వారు సమాధానం ఇవ్వక పోవడంతో మరోమారు నోటీసులు జారీ చేసినట్లు తెలుస్తోంది. ఆ నోటీసులకు కూడా ఎటువంటి సమాధానం ఇవ్వక పోవడంతో, చేసేదేమి లేక ప్రభుత్వం తగు చర్యలు తీసుకున్నట్లు సమాచారం. షోకాజ్ నోటీసులకు స్పందించని 55 మందిని విధుల నుండి ప్రభుత్వం తొలగించింది. ఈ మేరకు 55 మందిని తొలగించినట్లు లోకాయుక్తకు ప్రభుత్వం సమాచారం



అందజేసింది.కాగా ఖాళీగా ఉన్న పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసే చర్యలు తీసుకోనున్నట్లు సమాచారం. సాధ్యమైనంత త్వరగా భర్తీ చేసి, రోగులకు ఇబ్బంది కలగకుండా చూసేలా ప్రభుత్వం కృషి చేయనుంది. మొత్తం మీద 2023లో అందిన ఫిర్యాదు మేరకు లోకాయుక్త తీసుకున్న చొరవతో విధులకు గైర్హాజరు అవుతున్న 55 మందిని విధుల నుండి తొలగించడం ఇప్పుడు సంచలనంగా మారింది. ఎట్టకేలకు రెండేళ్ల తర్వాత చర్యలు తీసుకున్నారని, ఇలాంటి వైద్యులపై ప్రభుత్వం ఓ కన్నేసి ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.వైద్యో నారాయణో హరి అంటారు. వైద్యుడు దేవుడితో సమానంగా భావించే సమాజంలో ఉంటూ.. విధుల పట్ల అశ్రద్ద వహించే వైద్యులపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ ఇప్పుడు వినిపిస్తోంది. అసలే రానున్నది ఎండా కాలం. వడదెబ్బ సోకే అవకాశాలు ఎక్కువ. అలాగే పలు రకాల వ్యాధుల భయం కూడా ప్రజల్లో ఉన్న పరిస్థితుల్లో వైద్య ఆరోగ్య శాఖ వైద్యశాలల తీరుతెన్నులపై ఓ నిఘా ఉంచాలని, అర్హత లేకుండా వైద్యం చేసే వ్యక్తులను అరికట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## రాయదారి గ్రామంలో అగ్ని ప్రమాదం ఐదు ఇళ్లు, మూడు పాకలు దగ్ధం

నిర్మల్ ఫిబ్రవరి 21,

పెంబి మండలంలోని రాయదారి గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగింది. షార్ట్ సర్క్యూట్ తో ఐదు ఇండ్లు, మూడు పశువుల పాకలకు మంటలు అంటుకున్నాయి. మంటలు ఆర్పేందుకు అగ్నిమాపక సిబ్బంది, స్థానికులు ముమ్మరంగా ప్రయత్నాలు చేసారు. ఘటనతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు.

## సిఐడికి నరసరావుపేట సాయి సాధన చిట్స్ మోసం కేసు

పల్నాడు ఫిబ్రవరి 21,

సాయి సాధన చిట్ ఫండ్ కేసును సీఐడీకి అప్పగిస్తునట్లు జిల్లా ఎస్పి శ్రీనివాసరావు వెల్లడించారు. దర్యాప్తు బృందంలో సభ్యులుగా బాపట్ల ఎస్పి తుషార్ డూడి, రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు, మాచర్ల రూరల్ సిఐ హాఫీజ్ బాషాలున్నారు. సుమారు 500 మంది ఖాతాదారులను మోసం చేసి సాయి సాధన యజమాని పాలడుగు పుల్లారావు గుంటూరు కోర్టులో లొంగిపోయిన విషయం తెలిసిందే. పుల్లారావు ప్రస్తుతం గుంటూరు జైలులో ఉన్నాడు.

## ఏపీలో జీబీఎస్ టెర్రర్

విజయవాడ ఫిబ్రవరి 21,

రాష్ట్రంలో జీబీఎస్ మరణాలు పెరుగుతుండడంతో భయాందోళనలను పెంచుతోంది. ఈ వ్యాధి సోకి ఇప్పటికే ముగ్గురు మరణించారని అధికారులు వెల్లడించారు. మరణాలు, కేసులు పెరగడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. కర్నూలు జిల్లాలో మొదటి జీబీఎస్ కేసు నమోదైంది. భగత్ సింగ్ నగర్కు చెందిన గోకారమ్మ(46) అనే మహిళకు జీబీఎస్ వ్యాధి సోకింది. ఆమెకు కర్నూలు జీజీహెచ్ లో చికిత్స అందిస్తున్నారు.

## బ్రిడ్జిపై నుంచి పడిపోయిన కంటైనర్ లారీ

కడప ఫిబ్రవరి 21,

డ్రైవర్ నిద్రమత్తులో వుండడంతో కంటైనర్ లారీ అదుపుతప్పి గోటూరు బ్రిడ్జి పైనుంచి కిందకి పడిపోయింది. మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన కంటైనర్ లారీ చెన్నై నుంచి బాంబేకి వెళుతుండగా ల్లా వల్లూరు మండల పరిధిలోని గోటూరు గ్రామం జాతీయ రహదారిలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో.. బ్రిడ్జిపై నుంచి శుక్రవారం తెల్లవారుజామున 5:30 కి అదుపుతప్పి కింద పడడం జరిగింది. కంటైనర్ లారీలో డ్రైవర్ శివానంద సంజయ్(28), క్లీనర్ సంతోష్ లు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న వల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్వల్ప గాయాలైన డ్రైవర్, క్లీనర్ ను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ కు తరలించి విచారణ చేపట్టారు..

## నలుగురు స్టూడెంట్స్ మిస్సింగ్

హైదరాబాద్ ఫిబ్రవరి 21,

అంబర్ పేట్ లో నలుగురు విద్యార్థులు మిస్సింగ్ అయ్యారు. ప్రేమ్ నగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు, పరీక్షలో కాపీ కొడుతుండగా దొరికిపోయారు. తల్లిదండ్రులకు చెప్తానని టీచర్లు అనడంతో సాయంత్రం ఇంటికి వచ్చి డ్రెస్ మార్చుకొని ఇంట్లో నుంచి స్టూడెంట్స్ వెళ్లిపోయారు. కనిపించిన నికిత్, హర్ష, అజ్మత్, నితీష్ సికింద్రాబాద్ లోని సీసీటీవీలో కనిపించారు. పోలీసులు సీసీటీవీ ఫూటేజ్ ఆధారంగా వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

## నడి రోడ్డులో డాక్టర్ పై హత్యయత్నం

వరంగల్ ఫిబ్రవరి 21,

వరంగల్ జిల్లాలో దారుణం జరిగింది. కారులో వెళుతున్న వ్యక్తిని కారు ఆపి. ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి దుండగులు పారిపోయారు. వరంగల్ - బట్టుపల్లి మధ్య రహదారిపై ఘటన జరిగింది. దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని పోలీసులు 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. దాడిలో గాయపడిన వ్యక్తి డా.గాదె సిద్ధార్థ రెడ్డి గా గుర్తించారు. దాడికి పాల్పడింది ఎవరు.అనే అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## కారు ను ఢీ కొన్న ట్రావెల్స్ బస్సు.

బాలిక మృతి , ముగ్గురికి గాయాలు.

తిరుపతి ఫిబ్రవరి 21,

కారు ను ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బాలిక మృతి చెందింది. ముగ్గురికి గాయాలు అయ్యాయి. నాయుడుపేట-పూతలపట్టు ప్రధాన రహదారిలోని ఆర్ సి పురం జంక్షన్ వద్ద ఘటన జరిగింది. కదిరికి చెందిన వేణుగోపాల్, అతడి భార్య అశ్విని, కుమార్తె హరిప్రియ, మరొకరు కారులో ప్రయాణం చేస్తున్నారు. శ్రీకాళహస్తి దైవ దర్శనం చేసుకున్న కుటుంబ సభ్యులు తిరుమల వెళుతుండగా ఆర్ సి పురం జంక్షన్ వద్ద మలుపు తీసుకుంటుండంగా బెంగళూరు నుండి తిరుపతికి వస్తున్న ట్రావెల్స్ బస్సు అతివేగంగా ఢీకొనడంతో ప్రమాదం జరిగింది. ప్రమాద ఘటనలో హరిప్రియ (4) అక్కడకక్కడే మృతి చెందింది. కళ్ళ ఎదుటే కూతురు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు. రక్త గాయాలతో బోరున విలపించారు.

## హైడ్రా పోలీస్ స్టేషన్ రెడీ

హైదరాబాద్, ఫిబ్రవరి 21,

హైడ్రా గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. హైడ్రా పేరు వింటేనే అక్రమదారులు భయపడాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే హైడ్రాకు ప్రభుత్వం రోజురోజుకీ మరింత బలాన్ని చేకూరుస్తోంది. ఆర్థికంగా ప్రభుత్వం ఫుల్ సపోర్ట్ చేస్తోంది. గతంలో హైడ్రాకు పోలీస్ స్టేషన్ కూడా అందుబాటులోకి రానుందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే. పోలీస్ స్టేషన్ ఏర్పాటు అయ్యాక హైడ్రాకు మరింత బలం చేకూరనుంది. మార్చి మొదటి వారంలో హైడ్రా పోలీస్ స్టేషన్ అందుబాటులోకి రానుంది. ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. పోలీస్ స్టేషన్ కు సంబంధించిన అన్ని రకాల పనులు ఫిబ్రవరి చివరి వారంలోగా పూర్తి చేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్ కీలక ఆదేశాలు జారీ చేశారు. దీంతో పోలీస్ స్టేషన్ లో కావాల్సిన సిబ్బంది గురించి కమిషనర్ ప్రభుత్వానికి లేఖ రాశారు. కావాల్సిన సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హైడ్రాకు ఒక పోలీస్ స్టేషన్ కాక వెబ్ సైట్, మొబైల్ యాప్ కూడా అందుబాటులోకి రానున్నాయి. హైడ్రాకు సంబంధించిన వెబ్ సైట్ , మొబైల్ యాప్ కూడా రూపొందించేందుకు ఇప్పటికే అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఇప్పటికే వీటికి సంబంధించిన పనులు కూడా వేగవంతంగా జరుగుతున్నాయి. మొబైల్ యాప్ లో చెరువులు, కుంటలు, ఎఫ్టీఎల్, బఫర్ జోన్ ల వివరాలను తెలియజేయనున్నారు. దీంతో భాగ్యనగర వాసులకు ఎలాంటి స్థలం కొనాలో ఈజీగా తెలుసుకోవచ్చు. ఎక్కడ ల్యాండ్ కొనకూడదో తెలుసుకోవచ్చు. హైడ్రా పోలీస్ స్టేషన్, వెబ్ సైట్, యాప్ సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాలని నిర్ణయించారు. మార్చి ఫస్ట్ వీక్ లో ఈ మూడు అందుబాటులోకి రానున్నట్లు హైడ్రా కమిషనర్ రంగనాథ్ పేర్కొన్నారు. హైడ్రా ప్రధాన కార్యాలయానికి పైగా ప్యాలెస్ ను కేటాయించిన విషయం అందరికీ తెలిసిందే. ఈ భవంతికి సంబంధించిన మరమ్మతులను హెచ్ఎండీఏ చేపడుతోంది. పైగా ప్యాలెస్ భవనానికి పూర్తి స్థాయిలో మరమ్మతులు చేయడానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ కూడా ఇచ్చింది. అయితే, ఈ మరమ్మతుల పనులు అన్నీ పూర్తి కావడానికి సంవత్సర కాలం పట్టే అవకాశముందని అధికారులు చెబుతున్నారు. అలాగే రీజనల్ ఆఫీసులను కూడా ఏర్పాటు చేయనున్నారు. భాగ్యనగరానికి సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని బుద్ధ భవన్ లో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాచకొండకు సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని తార్నాకలోని పాత హెచ్ఎండీఏ కార్యాలయంలో ఏర్పాటు చేయనున్నారు. సైబరాబాద్ కు సంబంధించిన రీజనల్ కార్యాలయాన్ని నానక్ రాం గూడలోని హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్లో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే వీటి పనులు ప్రారంభమయ్యాయి.

## అద్దెకు తెచ్చిన కార్ల అమ్మకాలు పోలీసుల అదుపులో సూత్రధారి

రంగారెడ్డి

జల్సాలకు అలవాటుపడి ఈజీగా డబ్బులు సంపాదించాలనే తలంపుతో వివి కార్ టూర్స్ ట్రావెల్స్ పేరుతో కార్లను అద్దెకు తీసుకొని వాటిని విక్రయిస్తున్న చీటర్స్ ముఠా ప్రధాన సూత్రధారిని అరెస్టు చేసిన జగద్గిరిగుట్ట పోలీసులు రిమాండుకు తరలించారు..

అంబేద్కర్ కోనసీమ జిల్లా కు చెందిన విశ్వజనీంద్ర జీవనోపాధికై ఖాతరు వెళ్లిన అతను గాజులరామారం దేవేందర్ నగర్ లో వివి కార్ టూర్స్ ట్రావెల్స్ సంస్థ ను ప్రారంభించారు.. అద్దె చెల్లింపులు హామీ ఇస్తూ కార్ యజమాని శేఖర్ తో వాహన లీజు ఒప్పందాలు చేసుకొని రెండు మూడు నెలలు అద్దె చెల్లించి ఆపై అద్దెలు ఆపివేసాడు.. దీంతో కార్ యజమాని అద్దె చెల్లించకుండా తప్పించుకు తిరుగుతూ చివరికి తన కార్యాలయాన్ని మూసివేసి పరారయ్యాడు.. దీంతో బాధితుడు జగద్గిరిగుట్ట పోలీసులకు ఫిర్యాదు చేసాడు.. కేసు నమోదు చేసుకున్న పోలీసులు విశ్వజనీంద్రను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా తీగె లాగితే డొంక కదిలినట్లుగా గా అతను అనేక మందితో అద్దె ఒప్పందాలు చేసుకొని 32 కార్ల తో ఉడాయించి వాటిని విక్రయించినట్లు గా గుర్తించారు.... ఈ కుంభకోణంలో మరో ముగ్గురు రమణ, సత్యనారాయణ,వెంకటేష్ లు ఉన్నట్లు పోలీసులు తేల్చారు.. వారు ముగ్గురు పరారీలో ఉన్నారు.

తనఖా పెట్టిన మరియు కొన్నింటిని తెలంగాణ, ఆంధ్ర రాష్ట్రాలలో తక్కువ ధరకు విక్రయించిన 32 కార్లకు గాను 26 కార్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.. వాటి విలువ దాదాపు 2.5 కోట్ల రూపాయల వరకు ఉండవచ్చని అంచనా..నిందితుని అరెస్టు చేసి రిమాండుకు తరలించి మరో ముగ్గురి నిందితుల ఆచూకికై దర్యాప్తు చేస్తున్నారు..

## నడి రోడ్డులో డాక్టర్ పై హత్యయత్నం

వరంగల్

వరంగల్ జిల్లాలో దారుణం జరిగింది. కారులో వెళుతున్న వ్యక్తిని కారు ఆపి. ఇనుప రాడ్లతో విచక్షణ రహితంగా దాడి చేసి దుండగులు పారిపోయారు. వరంగల్ - బట్టుపల్లి మధ్య రహదారిపై ఘటన జరిగింది. దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తిని పోలీసులు 108 ద్వారా ఆస్పత్రికి తరలించారు. దాడిలో గాయపడిన వ్యక్తి డా.గాదె సిద్ధార్థ రెడ్డి గా గుర్తించారు. దాడికి పాల్పడింది ఎవరు.అనే అన్ని కోణాల్లో పోలీసులు విచారణ చేస్తున్నారు.

## కారు ను ఢీ కొన్న ట్రావెల్స్ బస్సు.

తిరుపతి

కారు ను ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో బాలిక మృతి చెందింది. ముగ్గురికి గాయాలు అయ్యాయి. నాయుడుపేట-పూతలపట్టు ప్రధాన రహదారిలోని ఆర్ సి పురం జంక్షన్ వద్ద ఘటన జరిగింది. కదిరికి చెందిన వేణుగోపాల్, అతడి భార్య అశ్విని, కుమార్తె హరిప్రియ, మరొకరు కారులో ప్రయాణం చేస్తున్నారు.

# అడ్డంగా బుక్కైన జగన్...

విజయవాడ, ఫిబ్రవరి 21, ( ఏదైనా చేస్తే నమ్మేలా చేయాలి. అబద్ధం ఆడినా అద్దంలో ఉండాలి. లేకుంటే ఇబ్బందులు ఎదుర్కోవడం తప్పదు. రాజకీయాల్లో రకరకాల జిమ్మిక్కులు చేసే వ్యూహకర్తల బృందాలు వచ్చాయి. ఆపై సోషల్ మీడియా విభాగాలు చాలా రకాల కసరత్తులు చేస్తాయి. అయితే ఇప్పుడు అవి చేసే ప్రయత్నాలు ఇట్టే తెలిసిపోతున్నాయి. నిన్నటి కి నిన్న



విజయవాడ సబ్ జైలులో ఉన్న వల్లభనేని వంశీ మోహన్ ను పరామర్శించారు జగన్మోహన్ రెడ్డి. ఆ క్రమంలో జైలు బయట జరిగిన ఓ ఘటన సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. జగన్మోహన్ రెడ్డి పై ఓ బాలిక పెంచుకున్న పిచ్చి ప్రేమ బయటపడింది. అయితే దీని వెనుక ఐపాక్ టీం ఉందని తేలిపోయింది.జగన్మోహన్ రెడ్డితనకంటే.. ఎక్కువగా నమ్మింది ఐప్యాక్ టీంనే. వాళ్లు నిలబడమంటే నిలబడతారు. కూర్చోమంటే కూర్చుంటారు. అంతలా ఉంటుంది జగన్మోహన్ రెడ్డి పై ఐప్యాక్ టీం ప్రభావం. 2019లో తన విజయానికి ఐ ప్యాక్ టీం కారణమని జగన్మోహన్ రెడ్డి బలంగా నమ్మారు. అయితే 2024లో ఓటమికి కూడా అదే ఐప్యాక్ కారణమని చెప్పిన జగన్మోహన్ రెడ్డి వినడం లేదు. ఇంకా వారినే నమ్ముకుంటున్నారు. దీంతో పాత చింతకాయ పచ్చడి మాదిరిగా వారు ఏవేవో స్కీములు వేస్తున్నారు. అందులో భాగంగానే విజయవాడ సబ్ జైలు వద్ద జరిగిన చిన్నారి యాక్షన్ అంటూ ప్రచారం నడుస్తోంది.విజయవాడ రోడ్ షోలో ఓ చిన్నారి ఏడుస్తూ జగన్ వద్దకు చేరుతుంది. తండ్రి భుజాల మీద కూర్చోబెట్టుకుని దగ్గరకు తీసుకెళ్లాడు. వ్యక్తి వ్యక్తి కుక్క పెట్టి జగన్మోహన్ రెడ్డి దగ్గర తీసుకున్నారు. ఆ పాప వెంటనే సెల్ఫీ తీసుకుని ఆనందించింది. అయితే అక్కడితో ఆ ఎపిసోడ్ ముగియలేదు. చదువుకున్న ఏడుపు ఆపేసి సెల్ఫీ తీసుకోవడమే ఫక్కున నవ్వు తెప్పించే అంశం. మొత్తం ఇది ఒక డ్రామాను తలపించింది. ఐ ప్యాక్ నాటకంగా భావించిన టిడిపి సోషల్ మీడియా వెతికి వెతికి మరి పట్టుకుంది. తెర వెనుక ఏం జరిగిందో వివరించే ప్రయత్నం చేసింది.

అయితే అలా ఏడ్చిన చిన్నారి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారిని.. ఆమె తండ్రి బంగారు నగల దుకాణంలో మంచి ఉద్యోగం చేస్తున్నాడని.. తల్లి కూడా ప్రైవేటు ఉద్యోగి అని.. పాప చదివేది రవీంద్ర భారతి స్కూలులో అని తేలిపోయింది. అంటే అది ఉన్నతమైన కుటుంబమే కదా. దీంతో ఈ టోటల్ వ్యవహారం ఒక ఫన్ ఎపిసోడ్ గా మిగిలిపోయింది. ఐప్యాక్ చేసిన నాటకాలుగా తేలిపోయింది. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ఇదో ప్రతికూల ప్రభావం చూపుతోంది. ఈసారి నిజంగా జరిగిన ఘటనలను బయటపెట్టినా.. అదంతా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సృష్టి అని భావించేలా పరిస్థితి వచ్చింది.

చిన్నారి దేవిక చుట్టూ స్టోరీ

చిన్నారి దేవిక.. ఈ పేరు ఇప్పుడు మారుమోగిపోతోంది. ఇన్స్టాగ్రామ్, ట్విట్టర్, ఫేస్బుక్ ఇలా ఏ సోషల్ మీడియా ప్లాట్ ఫామ్ ఓపెన్ చేసిన ఈ చిన్నారి పేరే వినిపిస్తోంది. అందుకు కారణం ఆ చిన్నారి వైఎస్ జగన్ను చూడాలంటూ ఏడుస్తూ మరీ ఫోటో దిగడం.. ఆ ఫోటో, వీడియోలు వైరల్ కావడం.వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ ఇటీవల వల్లభనేని వంశీ పరామర్శించేందుకు విజయవాడలోని జిల్లా కారాగారానికి వచ్చారు. దీంతో జగన్ ను చూడటానికి వైసీపీ అభిమానులు అక్కడికి భారీగా చేరుకున్నారు. అందులో దేవిక అనే పాప కూడా అక్కడికి వచ్చింది. జగన్ తో ఫోటో దిగడానికి పట్టుబట్టింది దీంతో జగన్ బయటకు వచ్చి ఆమెను ముద్దాడారు. అనంతరం ఆ చిన్నారి జగన్తో సెల్ఫీ తీసుకుంది.


దేవికపై ట్రోలింగ్స్

ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో ట్రెండింగ్గా మారాయి. దీంతో ఆమెపై ట్రోలింగ్ మొదలైంది. ఒక్కొక్కరు ఒక్కో విధంగా ట్రోలింగ్ చేయడం మొదలు పెట్టారు. అందులో ఒకరు ట్వీట్ చేస్తూ.. "సొంత నిర్ణయాలు తీసుకోడు.. ఐ ప్యాక్ ఏమి చెప్తే అది చేస్తాడు" అంటూ ట్వీట్లో రాసుకొచ్చారు. ఇంకొరేమో "సొంత మేన అల్లుడి ద మేన కోడల్ని మోసం చేసినోడు.. ఊళ్ళో ఉన్నోళ్లకి మేన మామ.. వాళ్ళ వయసు ఏంటి చేయిస్తున్న పనులేంటి" అంటూ ట్వీట్ చేశారు.

అలాగే స్వంత చెల్లిని, బాబాయి కూతురుని పేటీఎం బ్యాచ్తో బూతులు తిట్టించే ఈ మహానుభావుడు.. జనాల పిల్లల్ని మాత్రం ప్రేమగా చూస్తాడని నమ్మే వెర్రి గొర్రెలు ఆంధ్రాలో లేరని ఇంకా తెలియదా.. ఐ ప్యాక్ డ్రామాలు ఆపండ్రా.. చిరాకేస్తుంది అంటున్నారు. ఈ మేరకు కావాలనే వైసీపీ వాళ్లు ఈ డ్రామా చేయించారంటున్నారు. అక్కడి దిగిన ఫోటోలకు సంబంధించి కెమెరా యాంగిల్స్ను సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు. మరోవైపు ఆ చిన్నారి తల్లినే మార్చేసి.. వేరొకరితో పోల్చుతున్నారు. దీంతో రాజకీయాల కోసం ఆ చిన్నారి తల్లినే మార్చేసిన సోషల్ మీడియా సైకోలు అంటూ ఇంకొందరు విరుచుకు పడుతున్నారు. అలాగే మరొకరు "ఈ అభిమానం ఐప్యాక్ సొంతం, అసలు ఐప్యాక్ లేకపోతే మీకు ఇలాంటి వీడియోలు ఎక్కడ నుంచి వస్తాయ్..! మీ పేటీఎం బ్యాచ్కి దండాలు పెట్టాల్సిందే" అంటూ అందుకు సంబంధించిన వీడియోలు షేర్ చేస్తున్నారు. "ఐ ప్యాక్ టీం రంగంలోకి దిగింది అనుకుంటా ఇంకా ఇలాంటివి ఎన్నో వస్తాయి. కానీ ప్రతీ సారి జనాలను మోసం చేయలేవు జగన్" అంటూ మరొకరు ట్వీట్ చేశారు. లా టీడీపీ ఫ్యాన్స్ విమర్శలు చేస్తుంటే.. వైసీపీ ఫ్యాన్స్ మాత్రం ఇలాంటి అభిమానం, ప్రేమ వైఎస్ జగన్కు మాత్రమే సొంతం అంటూ మరోవైపు వీడియోలు విస్తృతంగా షేర్ చేస్తున్నారు. ఇక ఆ చిన్నారి దేవిక అలాగే ఆమె ఫ్యామిలీపై కొందరు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దేవిక తండ్రి ఓ షాప్ లో పాట్నర్ అని ట్రోల్స్ చేస్తున్నారు. కానీ వాస్తవంగా ఆ చిన్నారి తండ్రి ఒక షాప్లో నెలవారీ జీతానికి పనిచేస్తున్నారని తెలిసింది. అలాగే వీరికి ఒక అపార్ట్మెంట్ ఉందని అంటున్నారు. కానీ వారు ఉండేది ఒక అపార్ట్మెంట్లోని అద్దెకు అని తెలుస్తోంది. ఇక ఆ చిన్నారి ఢిల్లీ పబ్లిక్ స్కూల్లో చదువుతున్నట్లు ప్రచారం చేస్తున్నారు. అయితే వాస్తవం ప్రకారం.. దేవిక రవీంద్ర భారతిలో చదువుతున్నట్లు తెలిసింది. ఇక ఆ పాపపై ఎందుకు ఇన్ని ట్రోలింగ్స్ చేస్తున్నారని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఈ చిన్నారి విషయంలో టీడీపీ, వైసీపీ ఫ్యాన్స్ సోషల్ మీడియాలో పోస్టుల యుద్ధం చేస్తున్నారు. ఎవరి వాదన వారు వినిపిస్తున్నారు. దీంతో ఎవరి వాదన కరెక్టో తెలియక నెటిజన్లు జుట్టు పీక్కుంటున్నారు.

# భారత తొలి విద్యాశాఖ మంత్రి, భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ -నేడు ఆయన వర్ధంతి

( పెంద్యాల రామ్ కుమార్, మంథని ) ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్. ఆయన అసలుపేరు 'మొహియుద్దీన్ అహ్మద్', 'అబుల్ కలాం' అనేది బిరుదు, 'ఆజాద్' కలంపేరు. ఆలియా బేగమ్, ఖైరుద్దీన్ అహ్మద్ లకు 1888 నవంబరు 11 న మక్కాలో జన్మించాడు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. భారత ప్రభుత్వంలో 11 సంవత్సరాలపాటు విద్యాశాఖామంత్రిగా పనిచేసాడు. ఆయన భారతదేశ మొదటి విద్యాశాఖ మంత్రిగా పని చేశారు. నవంబర్ 11న ఆయన జన్మదినం సందర్భంగా మన దేశంలో జాతీయ విద్యా దినోత్సవాన్ని జరుపుకుంటారు. 1947 ఆగస్టు 15 నుండి అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి 1958 ఫిబ్రవరి 2 వరకు కేంద్ర విద్యా శాఖ మంత్రిగా సేవలు అందించారు. ఈయన సేవలను గుర్తించిన భారత ప్రభుత్వం ఈయనకు భారతరత్న అవార్డు సైతం ఇచ్చింది. అంతేకాదు ఈయన పేరిట పలు విద్యానంస్థలు కూడా నెలకొల్పబడ్డాయి. అబుల్ కలాం మంత్రిగా ఉన్న సమయంలో ఢిల్లీలోని ప్రసిద్ధ జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం నహా భారతదేశం అంతటా వివిధ కళాశాలలు మరియు విశ్వవిద్యాలయాలు స్థాపించబడ్డాయి. ఈయన సేవలకు గుర్తుగా 2008లో భారత ప్రభుత్వం ఆయన పుట్టినరోజును జాతీయ విద్యా దినోత్సవంగా నిర్ణయించింది. మౌలానా అబుల్ కలాం ఆజాద్ మక్కానగరంలో 1888 నవంబరు 11 న జన్మించాడు. అతని వంశస్థులు బాబర్ రోజుల్లో హేరాత్ (ఆఫ్ఘనిస్తాన్లో ఒక నగరం) కు చెందిన వారు. ఆజాద్ ముస్లిం పండితులు, లేదా మౌలానాల వంశం నుండి వచ్చాడు. అతని తల్లి ఒక అరబ్, షేక్ మహ్మద్ జహీర్ వత్రి, అతని తండ్రి మౌలానా ఖైరుద్దీన్ ఆఫ్ఘన్ మూలాల ఉన్న ఒక బెంగాలీ ముస్లిం. ఖైరుద్దీన్ సిపాయి తిరుగుబాటు సమయంలో భారతదేశం నుండి మక్కా వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. 1890 లో ఆయన తన కుటుంబంతో కలకత్తా వెళ్లారు. ఆజాద్ సంప్రదాయ ఇస్లామిక్ విద్య అభ్యసించాడు. అతని విద్య ఇంట్లోనే సాగింది. మొదట తండ్రి, పిదప ఉపాధ్యాయులు ఇంట్లోనే బోధించారు. ఆజాద్ మొదట అరబిక్, పెర్షియన్ నేర్చుకున్నాడు. తరువాత తత్వశాస్త్రం, రేఖాగణితం, గణితం, బీజగణితం అభ్యసించాడు. స్వీయ అధ్యయనం ద్వారా ఇంగ్లీష్, ప్రపంచ చరిత్ర, రాజకీయాలు నేర్చుకున్నాడు.ఆజాద్ మౌలానా అగుటకు కావలసిన మత శిక్షణ పొందాడు.అతను దివ్య ఖురాన్ పై భాష్యం వ్రాసాడు.. అతను జమాలుద్దీన్ ఆఫ్ఘానీ పాన్-ఇస్లామిక్ సిద్ధాంతాలలో, అలిగర్ సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్ ఆలోచనలలో ఆసక్తి చూపేవాడు. పాన్-ఇస్లామిక్ భావాలతో అతను ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, ఈజిప్ట్, సిరియా, టర్కీ సందర్శించాడు.ఇరాక్ లో అతను ఇరాన్ రాజ్యాంగ ప్రభుత్వ స్థాపనకు పోరాటం సల్పుతున్న నిర్వాసిత విప్లవ కారులను కలుసుకున్నాడు. ఈజిప్ట్ లో అతను షేక్ ముహమ్మద్ అబ్దుహ్,



సయీద్ పాషా వంటి అరబ్ ప్రపంచంలోని ఇతర విప్లవకారులను కలుసుకున్నాడు. అతను కాన్స్టాంటినోపుల్లో యంగ్ టర్క్స్ భావాలతో పరిచయం పెంచుకున్నాడు. ఈ పరిచయాలు అన్నీ అతనిని ఒక జాతీయవాద విప్లవవాదిగా రూపాంతరం చెందించాయి.విదేశాల నుంచి తిరిగొచ్చిన అనంతరం ఆజాద్, బెంగాల్ కు చెందిన అరవింద ఘోష్, శ్రీ శ్యాం సుందర్ చక్రవర్తి వంటి ప్రముఖ విప్లవకారులను కలుసుకున్నారు, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు ఉద్యమాన్ని చేపట్టారు. విప్లవాత్మక చర్యలు బెంగాల్, బీహార్ లకు పరిమితం అగుట ఆజాద్ కు తెలిసి రెండు సంవత్సరాల లోపల, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉత్తర భారతదేశం, బొంబే లాంటి ప్రాంతాలలో రహస్య విప్లవ కేంద్రాలు ఏర్పాటుచేసారు. ఆసమయంలో విప్లవ వాదులు ముస్లింల విప్లవ వ్యతిరేకులుగా భావించసాగారు ఎందుకంటే బ్రిటిష్ ప్రభుత్వం భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి వ్యతిరేకంగా ముస్లిం కమ్యూనిటీని ఉపయోగిస్తుందని భావించాడు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ తన సహచరులను ముస్లింల పట్ల వారి పగను పోగొట్టటానికి ప్రయత్నించాడు. 1912 లో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఉర్దూలో ' అల్ హిలాల్' వార పత్రిక ముస్లింల మధ్య విప్లవాత్మక భావాలను పెంచడానికి ప్రారంభించారు. అల్ హిలాల్ మోర్లే-మింటో సంస్కరణల ఫలితంగా రెండు వర్గాల మధ్య చెలరేగిన సంఘర్షణల తర్వాత హిందూ మతం-ముస్లిం వర్గాల మధ్య ఐక్యత కుదుర్చటంలో ఒక ముఖ్యమైన పాత్ర పోషించింది. 'అల్ హిలాల్' అతివాద భావనల ఒక విప్లవాత్మక ధ్వనిగా మారింది. ప్రభుత్వం వేర్పాటువాద భావనల ప్రచారకునిగా "అల్- హిలాల్"ను భావిస్తింది. ప్రభుత్వం దానిని 1914 లో నిషేధించింది.ఆజాద్ భారతీయ జాతీయ వాదం, హిందూ -ముస్లిం ఐక్యత ఆధారంగా విప్లవాత్మక ఆలోచనలతో మరో పత్రికను "అల్ బలఘ్" ప్రారంభించారు.1916 లో ప్రభుత్వం ఈ పత్రికను కూడా నిషేధించారు, రాంచిలో ఆజాద్ ను నిర్బంధించారు. ఆతరువాత మొదటి ప్రపంచ యుద్ధం 1920 తర్వాత విడుదల చేసారు. విడుదల తరువాత ఆజాద్ ఖిలాఫత్ ఉద్యమం ద్వారా ముస్లిం కమ్యూనిటీలో బ్రిటిష్ వ్యతిరేక భావాలు పెంచారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధీజీ ప్రారంభించిన "సహాయ నిరాకరణ" ఉద్యమం ను సమర్థించి 1920 లో భారత జాతీయ కాంగ్రెస్ లో చేరాడు. ఇతడు ఢిల్లీ కాంగ్రెస్ ప్రత్యేక సెషన్ అధ్యక్షుడు గా (1923) ఎన్నికయ్యాడు.మౌలానా అబుల్ కలాం ఆజాద్ 1940 (రాంగఢ్) లో కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికయ్యాడు , 1946 వరకు ఆ పదవిలో ఉన్నాడు.అతను విభజనకు వ్యతిరేకి. విభజన అతని కలలను నాశనం చేసింది. హిందువులు , ముస్లింలు కలసి సహజీవనం చేస్తున్న ఒక ఏకీకృత దేశం బద్దలు అగుట అతని కలను నాశనం చేసి అతనిని వివరీతంగా బాధించింది.మౌలానా ఆజాద్ గాంధీజీ ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని 1930 లో అరెస్టు అయ్యాడు. అతనిని ఒక సంవత్సరంన్నర పాటు మీరట్ జైల్లో ఉంచారు. ఖిలాఫత్ ఉద్యమం, సహాయ నిరాకరణోద్యమం, ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని 10 సంవత్సరాలపాటు జైలుశిక్ష అనుభవించాడు. 1958 ఫిబ్రవరి 22 న మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ మరణించాడు. గాంధీజీ ఇతడిని భారత ప్లాటో అని, గాంధీ , నెహ్రూ ఇతడిని మౌలానా, మీర్-ఎ-కారవాన్ అని పిలిచేవాడు. భారత ప్రభుత్వం ఆయన మరణానంతరం 1992లో అతనికి భారతరత్న ఇచ్చి గౌరవించింది.

# లక్ష కోట్లతో ఇండియా అప్పు తీరిపోతుందే

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21,

చదువుతుంటే సినిమా గుర్తుకు వస్తోంది కదూ. కానీ పై ఉపోద్ఘాతం సినిమా గురించి కాదు. కాల్పానిక సాహిత్యం అంతకన్నా కాదు. మొత్తంగా బ్యాంకుల్లో ఉండిపోయిన డబ్బు.. ఎవరు తీసుకోవడానికి ముందుకు రాని డబ్బు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా వేల కోట్లు ఉన్నాయి.. అవి సంవత్సరాలుగా అందులోనే మూలుగుతున్నాయి. ఓ నివేదిక ప్రకారం చాలామంది డబ్బులను పొదుపు చేసి మర్చిపోవడంతో అవన్నీ కూడా ఇన్ ఆక్టివ్ మోడ్ లోకి వెళ్లిపోతాయి. దీనినే బ్యాంకింగ్ పరిభాషలో నిర్వహణ లేని సొమ్ము అని పిలుస్తారు. అయితే క్లెయిమ్ చేయని డబ్బు కొన్ని వేల కోట్ల వరకు ఉంటుందట. ఆ డబ్బు సేవింగ్స్, కరెంట్ అకౌంట్స్, టర్మ్ డిపాజిట్లు, లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పాలసీల్లో ఉందట. బ్యాంకు డిపాజిట్లలో 62,000 కోట్లు, స్టాక్స్ లో 25 వేల కోట్లు, మ్యూచువల్ ఫండ్స్ లో 35వేల కోట్లు, ఈపీఎఫ్ లో 48 వేల కోట్లు, ఇన్సూరెన్స్ లో 21,500 కోట్ల రూపాయల నగదు ఉందట. ఇదంతా కలిపి లక్ష కోట్లు పై మాటే ఉందట.. అయితే ఈ డబ్బును కేంద్రం తీసుకోవడానికి అవకాశం లేకపోవడంతో అలానే ఉంటున్నదట. నిబంధనలు అందుకు అంగీకరించకపోవడంతో ఆ డబ్బు చాలా సంవత్సరాలుగా ఇన్ యాక్టివ్ మోడ్ లో ఉంటున్నదట.యాక్టివ్ మోడ్ లో ఉన్న డబ్బును ప్రభుత్వం తీసుకోవడానికి ఉండదు. నిబంధనలు కూడా అందుకు అంగీకరించవు. ఆ డబ్బును ఇతర మార్గాలకు మళ్లించే అవకాశం కూడా లేదు. ఆ డబ్బును ఏం చేస్తారనేది ఇప్పటివరకు తెలియదు. అయితే ఈ డబ్బు కనుక ప్రభుత్వం చేతికి వస్తే చాలావరకు అప్పు తీరుతుంది.. ప్రస్తుతం మన దేశపు అప్పు లక్షల కోట్లను దాటింది. ప్రభుత్వాలు పంచుట పథకాలకు పన్నులను మళ్లిస్తున్న నేపథ్యంలో కీలక రంగాలకు కేటాయింపులు లేకుండా పోయాయి. ఫలితంగా అభివృద్ధి కార్యక్రమాలకు అప్పులు తేవాల్సి వస్తోంది. ఆ అప్పులను దీర్ఘకాలిక వడ్డీ కింద చేర్చి.. ప్రతి ఏడాది కిస్తీల మాదిరిగా చెల్లించాల్సి వస్తోంది. అయితే ప్రభుత్వానికి గనక ఇలా మూలుగుతున్న డబ్బు చేరితే అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టవచ్చు. లేదా దేశం తెచ్చిన అప్పును కొంతలో కొంత తీర్చవచ్చు.. దానివల్ల ప్రభుత్వాలకు పన్నులు పెంచే అవకాశం ఉండదు. ధరలను పెంచే అవకాశం ఉండదు. పైగా పన్నులను తగ్గించవచ్చు. ధరల స్థిరీకరణ పై కూడా సమగ్రమైన నిర్ణయం తీసుకోవచ్చు. అయితే ఈ డబ్బు కొన్ని సంవత్సరాలుగా అలానే ఆయా విభాగాలలో ఉన్నట్టు తెలుస్తోంది. ఒకవేళ ఈ డబ్బు గనుక ప్రభుత్వం తీసుకోవాలి అనుకుంటే నిబంధనలను సరళతరం చేయవచ్చు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం ఆ నిర్ణయం తీసుకుంటుందా? లేదా? అనేది తెలియాల్సి ఉంది. మొత్తానికి ఇంత డబ్బు మూలుగుతున్న విషయం బయటకి తెలియడంతో జనాల్లో విస్తృతమైన చర్చ మొదలైంది.. ఆ డబ్బును బయటికి తీసుకొచ్చి వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చు చేస్తే దేశం బాగుపడుతుందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

# బ్రిడ్జిపై నుంచి పడిపోయిన కంటైనర్ లారీ

కడప

డ్రైవర్ నిద్రమత్తులో వుండడంతో కంటైనర్ లారీ అదుపుతప్పి గోటూరు బ్రిడ్జి పైనుంచి కిందకి పడిపోయింది. మహారాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కు సంబంధించిన కంటైనర్ లారీ చెన్నై నుంచి బాంబేకి వెళుతుండగా ల్లా వల్లూరు మండల పరిధిలోని గోటూరు గ్రామం జాతీయ రహదారిలో డ్రైవర్ నిద్రమత్తులో ఉండడంతో.. బ్రిడ్జిపై నుంచి శుక్రవారం తెల్లవారుజామున 5:30 కి అదుపుతప్పి కింద పడడం జరిగింది. కంటైనర్ లారీలో డ్రైవర్ శివానంద సంజయ్(28), క్లీనర్ సంతోష్ లు ఉన్నారు. సమాచారం తెలుసుకున్న వల్లూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్వల్ప గాయాలైన డ్రైవర్, క్లీనర్ ను 108 అంబులెన్స్ ద్వారా కడప రిమ్స్ కు తరలించి విచారణ చేపట్టారు..

# నలుగురు స్టూడెంట్స్ మిస్సింగ్

హైదరాబాద్

అంబర్ పేట్ లో నలుగురు విద్యార్థులు మిస్సింగ్ అయ్యారు. ప్రేమ్ నగర్ లోని ఓ ప్రైవేట్ పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థులు, పరీక్షలో కాపీ కొడుతుండగా దొరికిపోయారు.

తల్లిదండ్రులకు చెప్తానని టీచర్లు అనడంతో సాయంత్రం ఇంటికి వచ్చి డ్రెస్ మార్చుకొని ఇంట్లో నుంచి స్టూడెంట్స్ వెళ్లిపోయారు. కనిపించిన నికిత్, హర్ష, అజ్మత్, నితీష్ సికింద్రాబాద్ లోని సీసీటీవీలో కనిపించారు. పోలీసులు సీసీటీవీ ఫూటేజ్ ఆధారంగా వారి ఆచూకీ కోసం గాలిస్తున్నారు.

====================

# పార్టీ ఇమేజ్ కే కాషాయం ప్రాధాన్యం

న్యూఢిల్లీ ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

దేశ రాజధాని న్యూఢిల్లీకి తదుపరి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేశారు. న్యూఢిల్లీ సీఎంగా రేఖా గుప్తా పేరును బీజేపీ ప్రకటించింది. బుధవారం సాయంత్రం రాజధానిలో బీజేపీ లేజిస్లేటివ్ మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి పేరును బీజేపీ అగ్రనాయకత్వం ప్రకటించింది. రేఖ గుప్తాను ఆ పార్టీ ఎమ్మెల్యేలంతా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అయితే రేఖాగుప్తా తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ వెంటనే సీఎం సీటును జాక్ పాట్ గా కొట్టేశారు. ఆమె షాలిమార్ బాగ్ అసెంబ్లీ నియోజక వర్గ నుంచి బీజేపీ ఎమ్మెల్యేగా విజయం సాధించారు. దీంతో బీజేపీ 27ఏళ్ల కలను సాకారం చేసుకుంది.వాస్తవానికి బీజేపీలో సీఎంల ఎంపిక సాఫీగా కొనసాగుతుంది. ఎంత మంది సీనియర్లు సీఎం సీటు కోసం పోటీ పడినప్పటికీ వారందరినీ కూల్ చేసి.. ఆ పార్టీ పెద్దలైన మోదీ, అమిత్ షా ఎవరికి సీఎం పదవి అప్పగించాలని అనుకుంటారో వారికే అప్పగిస్తారు. ఈ క్రమంలోనే ఢిల్లీలో రేఖా గుప్తాకు ముఖ్యమంత్రిగా అవకాశం ఇచ్చారు. దేశ రాజకీయాల్లో కీలక పాత్ర పోషిస్తున్న రాజధాని ఢిల్లీకి ఫస్ట్ టైం ఎమ్మెల్యేను సీఎంగా బీజేపీ ప్రకటించడంతో రాజకీయ వర్గాలు ఆసక్తిగా గమనించాయి. చాలా మంది సీనియర్ నేతలను కాదని ఈమెకు బీజేపీ అధిష్టానం ఇంత ప్రియారిటీ ఇచ్చిందో అని ఆలోచనలో పడ్డారు. ఎమ్మెల్యేగా కూడా రాజకీయ అనుభవం లేని మహిళను సీఎం స్థానంలో కూర్చోబెట్టడంలో బీజేపీ హైకమాండ్ ప్లాన్ ఏంటని అనుకుంటున్నారు. రేఖా గుప్తా ప్రమాణ స్వీకారం చేసిన మరుక్షణం నుంచి రాజకీయ వర్గాల్లో ఈ ప్రశ్నలు చక్కర్లు కొడుతున్నాయి.ఢిల్లీలో 48 స్థానాల్లో బీజేపీ గెలిచినప్పటి నుంచి ఢిల్లీ సీఎం వీళ్లు అవుతారంటూ చాలా మంది పేర్లు వినిపించాయి. కానీ బీజేపీ మొదటి నుంచే మహిళను సీఎం చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బన్సూరీ స్వరాజ్, స్మృతీ ఇరానీ పేర్లు తెరమీదకు వచ్చాయి. కానీ అనూహ్యంగా రేఖా గుప్తా పేరును బీజేపీ హైకమాండ్ ప్రకటించింది. సీఎం పదవి కోసం చాలా మంది వారసులు పోటీ పడ్డారు. కేజ్రీవాల్ ను ఓడించిన పర్వేశ్ వర్మతో పాటు సుష్మస్వరాజ్ కూతురు కూడా లైన్లో ఉన్నారు. కానీ వారందరినీ కాదని రేఖా గుప్తాను అవకాశం ఇచ్చారు.అంతకు ముందు మహారాష్ట్ర, హర్యానా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో కూడా ఊహించని పేర్లను ప్రకటించారు మోదీ, షా. మధ్యప్రదేశ్ సీఎంగా శివరాజ్ సింగ్ చౌహాన్ ను కాదని మోహన్ యాదవ్ ను సెలక్ట్ చేశారు. చౌహాన్ కు మధ్యప్రదేశ్ లో భారీ క్రేజ్ ఉంది. అయినా సరే ఆయనను కేంద్రానికే పరిమితం చేశారు. కొత్త నాయకత్వానికి అవకాశం అందించారు. రాజస్థాన్ లో వసుంధర రాజే వంటి వారు గట్టిగా ఒత్తిడి తెచ్చినప్పటికీ భజన్ లాల్ శర్మకు ఛాన్స్ ఇచ్చారు. మహారాష్ట్రలో దేవేంద్ర ఫడ్నవీస్ కు అవకాశం ఇవ్వడానికి ఆయన సీఎంగా చేసి.. డిప్యూటీ సీఎంగా ఉండటానికి ఏ మాత్రం సంకోచించకపోవడమే కారణం. హర్యానాలో కూడా నాయబ్ సింగ్ సైనీకి అవకాశం కల్పించారు.మోదీ, అమిత్ షాల వెనుక ఈ సెలక్షన్ పద్ధతి పార్టీ బలోపేతం కావాలి కానీ నాయకులకు వ్యక్తిగత ఇమేజ్ పెరగకూడదన్న కారణం ఉందని అనుకోవచ్చు. బీజేపీ ప్రస్తుత ముఖ్యమంత్రులంతా కూడా ఓ రకంగా పాపులారిటీ లేని వారే. ఒక్క ఆదిత్యనాథ్ మాత్రమే ప్రస్తుతం కాస్త ఇమేజ్ ఉన్న ముఖ్యమంత్రి. పార్టీ కన్నా ఎక్కువగా ఏ నేత బీజేపీలో పాపులర్ కాకూడదన్నది బీజేపీ అగ్రనేతల వ్యూహం అని అంటున్నారు.

# టెస్లా కంపెనీ కోసం రాష్ట్రాలు పోటీ

ముంబై, ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

టెస్లా ఇండియాలో వ్యాపారం ప్రారభించబోతోంది. ముందుగా కార్లు దిగుమతి చేసుకుని అమ్మబోతోంది. మెల్లగా ప్లాంట్ ఏర్పాటు చేయనుంది. ఇంత కాలం అధిక దిగుమతి పన్నుల కారణంగా టెస్లా కంపెనీ భారత్ లో కార్ల అమ్మకాలు చేపట్టలేదు. ఇప్పుడు ఇప్పుడు 40,000 డాలర్ల కంటే ఎక్కువ ధర ఉన్న హై-ఎండ్ కార్లపై కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుంచి 70 శాతానికి కేంద్రం తగ్గించింది. దీంతో ఇండియాలో కార్యకలాపాలు ప్రారంభించాలని నిర్ణయించారు. . టెస్లా కంపెనీ కార్ల అమ్మకాలు మన దేశంలో ముందుగా మొదలవుతాయి. దీని కోసం ఇతర దేశాలలో ఉత్పత్తి అయిన ఆ కంపెనీ కార్లను దిగుమతి చేసుకుంటారు. జర్మనీ ప్లాంట్ నుంచి కార్లను ఇండియాకు దిగుమతి చేయనున్నారు. టెస్లా పవర్ ఇండియా పేరుతో పాత బ్యాటరీలను రీకండిషన్ చేయడానికి, విక్రయించడానికి తన బ్యాటరీ బ్రాండ్ రీస్టోర్‌ను ఇటీవలే ప్రారంభించింది. 2026 నాటికి దేశవ్యాప్తంగా 5,000 రీస్టోర్ బ్రాండ్ స్టోర్‌లను ప్రారంభించాలని యోచిస్తోంది. త్వరలో ప్లాంట్ పెట్టేందుకు ఎలాన్ మస్క్ నిర్ణయించారు. మస్క్ మాత్రం వ్యాపార ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. భారత్‌లో ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడం వల్ల టెస్లా కారు ధరలు తగ్గడంతో పాటు పెద్ద మార్కెట్‌ను ఆకర్షించగలుగుతుంది. భారత్ ప్రభుత్వం కూడా ఈవీ ఉత్పత్తికి ప్రోత్సాహకాలు అందిస్తున్నందున అవకాశాలు అందిపుచ్చుకోవాలని అ?కుంటోంది. టెస్లా ప్లాంట్ కోసం.. నాలుగైదు రాష్ట్రాలు పోటీ పడుతున్నాయి. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన .. ఈవీ



పాలసీలు మెరుగ్గా ఉన్న పలు రాష్ట్రాల విషయంలో టెస్లా ఆసక్తి చూపిస్తోంది. గుజరాత్, మహారాష్ట్ర, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు టెస్లాను తమ రాష్ట్రానికి ఆహ్వానించేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. భూమితో పాటు పారిశ్రామిక రాయితీలు ఇచ్చేందుకు సిద్ధపడుతున్నాయి. మస్క్ పెట్టుబడి ప్రకటన చేశారు కానీ.. ప్లాంట్ పెడతారా.. ప్లాంట్ ఎప్పుడు పెడతారు అన్నది మాత్రం చెప్పలేదు. టెస్లా కోసం తెలుగు రాష్ట్రాలు కూడా గట్టిగా ప్రయత్నించే అవకాశం ఉంది. కియా కార్ల పరిశ్రమను తీసుకొచ్చినందున.. మరో సారి అలాంటి పెట్టుబడి తీసుకు వస్తే.. ఆటోమోబైల్ హబ్ గా మారే అవకాశం ఉంది. ఇందు కోసం కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకునే చాన్స్ ఉంది. అయితే గుజరాత్ కూడా రేసులో ఉంది. ఎలాన్ మస్క్ ఏ రాష్ట్రం వైపు మొగ్గు చూపుతారన్నది ఆసక్తికరంగా మారింది. అన్ని రాష్ట్రాలు తమ రాష్ట్రంలోనే ప్లాంట్ పెట్టేలా ప్రయత్నించనున్నాయి. తెలంగణ కూడా గట్టిగా ప్రయత్నిస్తోంది.

# అలిగి ఇంటిని విడిచిపోయిన బాలికలు సురక్షితంగా అప్పగింత

గన్నవరం ఫిబ్రవరి 21,

కాలేజీకి సరిగా వెళ్లడం లేదనే కోపంతో తల్లిదండ్రులు మందలించారని, మనస్థాపానికి గురై ఇంటి నుండి పారిపోయిన ఐదుగురు మైనర్ బాలికలను గుర్తించి, సురక్షితంగా వారి తల్లిదండ్రులకు అప్పజెప్పారు గన్నవరం పోలీసులు.

వివరాల్లోనికి వెళితే గన్నవరం మండలం ముస్తాబాద్ గ్రామానికి చెందిన సల్మాన్ ఖాన్ అనే వ్యక్తి తన కుమార్తెను కాలేజీకి గైర్హాజరయిందని మందలించి, నాలుగు రోజులుగా కాలేజీకి పంపకుండా ఇంటి దగ్గరే ఉంచారు. గురువారం రాత్రి బాలిక తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసి పడుకుంది. కాలేజీకి పంపకుండా ఇంటి దగ్గరే ఉంచుతున్నారని, తీవ్ర మనస్థాపానికి గురైన ఆ మైనర్ బాలిక, మిగిలిన నలుగురు స్నేహితురాళ్లతో కలిసి తెల్లవారుజామున ఇంటి నుండి చెప్పకుండా వెళ్లిపోయింది. తెల్లవారుజామున 02:00 గంటల సమయంలో చూడగా తన కుమార్తె కనిపించకపోవడంతో, కంగారుపడిన తండ్రి సల్మాన్ ఖాన్ చుట్టుపక్కల బంధువులను, తన స్నేహితురాలను విచారించారు. తన కుమార్తెతో పాటు మరో నలుగురు స్నేహితురాళ్ళు కనబడడం లేదని వారి తల్లిదండ్రులు చెప్పడంతో, అందరూ కలిసి ఇంటి నుండి వెళ్లిపోయారని గ్రహించారు. వెంటనే హెల్ప్ లైన్ నెంబర్-112 కాల్ చేసి తమ కుమార్తె కనిపించడం లేదని ఫిర్యాదు చేశారు.

ఆ కంప్లైంట్ ను గన్నవరం పోలీస్ స్టేషన్కు బదిలీ చేయగా, ఫిర్యాదు స్వీకరించిన గన్నవరం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గాలింపు చర్యలు చేపట్టారు.

అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి వారు ఏ ఏ మార్గాల గుండా వెళ్ళిందీ తెలుసుకుని, వారు పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ లో ఉన్నట్లుగా గుర్తించి, అక్కడి పోలీసుల సహకారంతో వారిని గుర్తించి, కౌన్సిలింగ్ చేసి గన్నవరం స్టేషన్కు చేర్చారు.

# క్రమబద్ధీకరణకు ఓకే...

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు తీపి కబురు చెప్పింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉంటూ ప్రజలకు, రియల్ ఎస్టేట్ రంగానికి ఇబ్బందిగా మారిన ఎల్ఆర్ఎస్ పై కీలక నిర్ణయం తీసుకుంది. అనుమతి లేని లేఅవుట్ల క్రమబద్ధీకరణ(ఎల్ఆర్ఎస్)కు రేవంత్ సర్కార్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగేళ్లుగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తుల పరిష్కారానికి మార్గం సుగమమైంది.కేవలం మూడు నెలల్లో తేల్చి క్రమబద్ధీకరించాలన్న ప్రభుత్వ ఆదేశాలతో అధికారులు రంగంలోకి దిగేశారు. క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలించి పరిష్కరించేందుకు ప్రత్యేక టీమ్ లను రెడీ చేశారు. గడిచిన నాలుగేళ్లుగా పెండింగులోవున్న ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేసుకునే ఎట్టకేలకు మార్గం సుగమమైంది. ఎల్ఆర్ఎస్ ఫీజులోనూ 25 శాతం రాయితీ ఇచ్చింది ప్రభుత్వం.సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో నేరుగా క్రమబద్ధీకరణ ఫీజును చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. మార్చి 31లోగా రిజిస్ట్రేషన్లను పూర్తి చేసుకున్నవారికి మాత్రమే ఎల్ఆర్ఎస్ ఫీజులో రాయితీ వర్తించనుంది. బుధవారం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, శ్రీధర్‌బాబు, సీఎస్ శాంతికుమారి ఆధ్వర్యంలో ఈ అంశంపై సమీక్ష జరిగింది.ఎల్ఆర్ఎస్ స్కీమ్‌ను వేగంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని పేర్కొంది. అనుమతి లేని లే అవుట్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్లపై గతంలో ప్రభుత్వం నిషేధం విధించింది. వాటిని కొనుగోలు చేసినవారికి నాలుగేళ్లుగా రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం లేకుండా పోయింది. వీరందరికీ ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది.వ్యక్తిగతంగా ప్లాట్లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ పెండింగులో ఉన్నవారు.. లే అవుట్లలో విక్రయం కాకుండా పెద్ద సంఖ్యలో మిగిలిన ప్లాట్లకు కూడా క్రమబద్ధీకరణ అమలయ్యేలా ప్రస్తుతం వెసులుబాటు కల్పించింది ప్రభుత్వం. ఒక లే అవుట్‌లో 10 శాతం ప్లాట్లు రిజిస్టర్ అయ్యాయి. మిగిలిన 90 శాతం ప్లాట్లు రిజిస్టరు కాలేదు. ఎల్ఆర్ఎస్ కింద వాటి క్రమబద్ధీకరణతోపాటు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పిస్తారు.ఇప్పటికే ప్లాట్లు కొనుగోలు చేసి విక్రయ దస్తావేజు కలిగిన వారంతా మార్చి 31లోగా స్పందిస్తే రాయితీ కూడా లభిస్తుంది. నాలుగేళ్లుగా ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల పరిష్కారం కోసం చాలామంది పేద ప్రజలు, రియల్ సెక్టార్ ఎదురు చూస్తోంది. వారి ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకున్న ప్రభుత్వం, ఈ వెసులుబాటు కల్పించింది. దాన్ని వినియోగించుకోవాలని మంత్రులు సూచించారు.ఎల్ఆర్ఎస్ అమల్లో పలు వెసులుబాట్లు కల్పిస్తున్నందున నిషేధిత జాబితాలోని భూముల ప్లాట్ల విషయంలో జాగ్రత్తగా ఉండాలని ఆదేశించారు. ప్రభుత్వం కల్పించిన వెసులుబాటులో ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేదు. నేరుగా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాల వద్ద సొమ్ము చెల్లించి రిజిస్ట్రేషన్లు చేసుకునే సౌకర్య కల్పించింది.అక్రమ లేఅవుట్లు, ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణకు అప్పటి బీఆర్ఎస్ సర్కారు ఎల్ఆర్ఎస్ (ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం)-2020 ను అమల్లోకి తెచ్చింది. రూ.వెయ్యి చొప్పున ఫీజు విధించి దరఖాస్తులు ఆహ్వానించింది. వారిలో చాలా మంది స్పందించారు. కొన్నింటిని పరిశీలించి పరిష్కరించారు. పలువురు కోర్టును ఆశ్రయించారు.

# ఖచ్చితంగా ఐదేళ్లుంటాం

కరీంనగర్ ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

కరీంనగర్ లో మంత్రి శ్రీధర్బాబు హాట్ కామెంట్స్ చేసారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పటిష్టంగా ఉంది...ఐదేళ్ళు ఢోకా లేదు. కాంగ్రెస్ పార్టీ పటిష్టంగా, నాయకులు ఐక్యంగా ఉన్నారు. గ్రాఫ్ తగ్గిందని, లుకలుకలు ఉన్నాయని విపక్షాలు భ్రమలో ఉన్నాయి. బిఆర్ఎస్ ప్రత్యక్షంగా, పరోక్షంగా బిజెపి కి సపోర్ట్ చేస్తుంది. కాంగ్రెస్ కు ప్రధాన ప్రతిపక్షం బిఆర్ఎస్.. మేము బిఆర్ఎస్ తో ఎలా నడుస్తాం. గత ప్రభుత్వం చేసిన తప్పులు లోపాలు ఖచ్చితంగా ఎత్తిచూపుతాం. బిఆర్ఎస్ ఎన్ని ప్రయత్నాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాకి ఏమి కాదు. గత పదేళ్ళ బిఆర్ఎస్ పాలనలో జరిగిన అవినీతిని పకడ్బందీగా బయటికి తీస్తున్నాం. హత్య రాజకీయాలని ఉపేక్షించం... భూపాలపల్లి జిల్లాలో హత్యపై ప్రభుత్వం కచ్చితంగా విచారణ జరుపుతుంది. దోషులను చట్టపరంగా శిక్షిస్తుందని అన్నారు.

# లారీ, టెంపో ఢీ..డ్రైవర్ దుర్మరణం

అన్నమయ్య ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

అన్నమయ్య జిల్లా, కురుబలకోట మండలం, అంగళ్ళు బైపాస్ రోడ్డులోని ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై శుక్రవారం ఉదయం 6 గంటలకు ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మదనపల్లె టమోటా మార్కెట్లో టమోటాలు అన్లోడ్ చేసి, ములకలచెరువుకు వైపు వెళుతుండగా, కదిరి వైపు నుంచి వస్తున్న లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ప్రమాదంలో టెంపులో ఉన్న డ్రైవర్ అక్కడికక్కడే దుర్మరణం చెందాడు. మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

# జడ్చర్ల ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్.. 80 మంది విద్యార్థులకు అస్వస్థత

జడ్చర్ల ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల మండలం పోలేపల్లి వద్ద ఉన్న ఎన్ఎంఐఎంఎస్ యూనివర్సిటీలో ఫుడ్ పాయిజన్తో పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైయారు. విషయం బయటికి రాకుండా డాక్టర్లను యూనివర్సిటీకి పిలిపించి వైద్యం అందించిన సిబ్బంది, విద్యార్థుల ఆరోగ్యం నయం అవ్వకపోవడంతో విషయం బయటకు పొక్కింది. కేవలం 27 మందికే అస్వస్థత అని నిర్వాహకులు తెలిపారు. . కానీ దాదాపు 80 మంది విద్యార్థులకు అస్వస్థత అని సమాచారం. బయట ఫుడ్ తినడం వల్ల జరిగిందని చెప్తున్న నిర్వాహకులు, లేదు హాస్టల్ ఫుడ్ వల్లనే ఫుడ్ పాయిజన్ జరిగిందని విద్యార్థులు తేల్చి చెప్పారు.

# సూళ్లూరుపేట నారాయణ స్కూల్ బస్సు బోల్తా

తిరుపతి ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

తడ మండలం బోడి లింగాలపాడు జాతీయ రహదారిపై విద్యార్థులను తీసుకువెళుతున్న సూళ్లూరుపేట నారాయణ స్కూల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. బస్సులో 30 మంది విద్యార్థులుండగా, పలువురికి గాయాలు అయ్యాయి. డ్రైవర్ నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణంగా తెలుస్తోంది. గాయపడిన విద్యార్థులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనతో తల్లిదండ్రులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. అయితే ప్రాణాపాయం లేకపోవడంతో వారు ఊపిరిపీల్చుకున్నారు.

# శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య

ఖమ్మం ఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

నగరంలోని ఇల్లందు క్రాస్ రోడ్ లోని శ్రీ చైతన్య క్యాంపస్ లో ఇంటర్ ఫస్టియర్ చదువుతున్న దేగల యోగానందిని ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. శుక్రవారం ఉదయం స్టడీ అవర్ కు వచ్చి తిరిగి హాస్టల్ కి వెళ్లి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలుది అల్లూరి సీతారామరాజు జిల్లా , ఎటపాక గ్రామం, తండ్రి సత్యరాజ్.

# కర్నూలు లో బీజీఎస్ కేసు నమోదు

కర్నూలుఫిబ్రవరి 21, (న్యూస్ పల్స్)

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో జీబీఎస్ కేసు వెలుగు చూసింది. కర్నూలు నగరంలోని భగత్ సింగ్ నగర్ కు చెందిన 44 ఏళ్ల ఒక మహిళ జ్వరం, కాళ్ల నొప్పులు, బలహీ నత లక్షణాలతో కర్నూలు జీజీహెచ్ లోచేరింది. ఆమెకు వైద్యులు పరీక్షలు నిర్వహించగా జీబీఎస్ వ్యాధి ఉన్నట్లు నిర్ధారణ అయింది. ఈ నేపథ్యంలో అప్రమత్తమైన అధికారులు బాధిత రోగిని ఏఎంసీలో ఉంచి, ఇమ్యూనోగ్లోబిన్ ఇంజెక్షన్తో చికిత్స అందిస్తున్నారు వైద్యులు

# యూరియా కొరత .. రైతులు ఆగ్రహం

కరీంనగర్యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మల్లాపూర్ సొసైటీలో యూరియా బస్తాలు అందుబాటులో ఉన్నాయని సమాచారంతో ... రైతులు పెద్ద సంఖ్యలో వచ్చారు. కానీ సొసైటీకి 350 బస్తాలు మాత్రమే రావడంతో కొంతమంది రైతులకు బస్తాలు దొరకలేదు. దీనిపై పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పలుకుబడి ఉన్నవాళ్లకే యూరియా బస్తాలు అందజేశారని మండిపడ్డారు. తక్కువ బస్తాలే ఉన్నప్పుడు అందరికీ వచ్చేలా చూడాలి కదా అని ప్రశ్నించారు.

========================

## మరో 2 నెలలు కాళేశ్వరం కమిషన్ పొడిగింపు

హైదరాబాద్,, ఫిబ్రవరి 21

కాళేశ్వరం ప్రాజెక్టులో నాణ్యతా లోపాలు, అవినీతి తదితర అంశాలపై విచారిస్తోన్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ గడువు మరో రెండు నెలలు పెంచారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల కుంగుబాటు, లోపాలు,అవకతవకలపై న్యాయ విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. అయితే విచారణ పూర్తికాకపోవడంతో ప్రభుత్వం మరోసారి గడువును పొడిగించింది. ఈ మేరకు ఉత్తర్వులు విడుదల చేసింది. ఏప్రిల్ 30వ తేదీ వరకు కమిషన్ గడువు పొడిగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతేడాది మార్చిలో ప్రభుత్వం కమిషన్‌ను ఏర్పాటు చేయగా ఏప్రిల్ నుంచి విచారణ ప్రక్రియ ప్రారంభించింది.ఇప్పటికే నీటిపారుదల శాఖ ఈఎన్‌సీలు, మాజీ ఈఎన్‌సీలతో పాటు చీఫ్ ఇంజనీర్లు, ఎస్ఈలను విచారించిన కమిషన్.. ఇక నీటిపారుదల శాఖ కార్యదర్శులుగా, ఇతర హోదాల్లో పనిచేసిన ప్రస్తుత, మాజీ ఐఏఎస్‌లను విచారించి బ్యారేజీల నిర్మాణంలో కీలక నిర్ణయాలు ఎవరు తీసుకున్నారన్న అంశంపై సాక్ష్యాలను సేకరించేందుకు సన్నద్ధమైంది. కాంట్రాక్ట్ఏజెన్సీలు, సబ్ కాంట్రాక్ట్ సంస్థలూ విచారణకు రావాల్సి ఉండడంతో మరోసారి గడువు పొడిగించారు.కాళేశ్వరం కమిషన్ గడువును ప్రభుత్వం ఇప్పటికే రెండుసార్లు పొడిగించింది. కమిషన్ ఏర్పాటు చేసినప్పుడు తొలుత జూన్ 30 వరకు గడువు ఇచ్చారు. ఆ టైంలోగా నివేదికను సమర్పించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కానీ, విచారించాల్సిన అధికారులు ఎక్కువ మంది ఉండడం, ప్రాజెక్టులో చాలా వరకు సాంకేతికాంశాలు ముడిపడి ఉండడంతో విచారణ పూర్తి కాలేదు. తొలుత 60 మంది వరకు రిటైర్డ్, ప్రస్తుత ఇంజనీర్లను పిలిచిన కమిషన్.. వారి నుంచి వివరాలు సేకరించి అఫిడవిట్లు దాఖలు చేయాలని ఆదేశించింది.ఆ విచారణను కొనసాగించాల్సి రావడంతో గడువును ఆగస్టు 31 వరకు పొడిగించారు. దీంతో రెండో దశలో రిటైర్డ్ ఐఏఎస్లను కమిషన్ విచారణకు పిలిచింది. అప్పటికే టెక్నికల్ నిపుణుల కమిటీని ఏర్పాటు చేయడం, విజిలెన్స్ రిపోర్టు రెడీ కాకపోవడం, ఎన్డీఎస్ఏ రిపోర్టు ఆలస్యమవడం వంటి కారణాలతో గడువును అక్టోబర్ 31 వరకు పొడిగించారు. ఈ దశలో ఓపెన్ కోర్టు ద్వారా దాదాపు 30 మంది అధికారులను కమిషన్ విచారించింది. ఐఏఎస్లు పలు డాక్యుమెంట్లను సమర్పించకపోవడం, వారిని ఓపెన్ కోర్టులో విచారించాల్సి ఉండడంతో మరోసారి గడువును పొడిగించాల్సి వచ్చింది.

## అందుబాటులోకి మరో వెటర్నరీ వ్యాక్సిన్ సెంటర్

నిజామాబాద్,, ఫిబ్రవరి 21

తెలంగాణలో భారీ వెటర్నరీ వ్యాక్సిన్ ప్రొడక్షన్ సెంటర్ అందుబాటులోకి రానుంది. దేశంలోనే అతి పెద్దదిగా టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ డిసైడ్ అయింది. హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలం మామిడిపల్లిలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో అత్యాధునిక వసతులతో రూ.300 కోట్లతో దీన్ని నిర్మించనున్నారు. ఈ మేరకు తెలంగాణ పశుసంవర్ధక శాఖ ప్రతిపాదనలు సైతం సిద్ధం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం తర్వాత.. దీని ఏర్పాటు కార్యాచరణ ప్రారంభం కానున్నట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.ప్రస్తుతం హైదరాబాద్ శాంతినగర్‌లోని పశుసంవర్ధక శాఖ సముదాయంలో టీఎస్‌వీబీఆర్ఐ సెంటర్ ఉంది. ఇది పశువుల ఆరోగ్యంపై రీసెర్చ్, వ్యాధుల నిర్ధారణ, వ్యాక్సిన్ ఉత్పత్తి తదితర సేవలను అందిస్తోంది. గోట్‌ఫాక్స్‌తోపాటుగా మరో ఆరు రకాల వ్యాక్సిన్‌ను ఈ సెంటర్‌లో ఉత్పత్తి చేస్తున్నారు. ఏపీ, కర్ణాటక, తమిళనాడు, ఛత్తీస్‌గఢ్, పంజాబ్ సహా మరో 14 రాష్ట్రాలకు టీఎస్‌వీబీఆర్ఐ సెంటర్ నుంచే వ్యాక్సిన్లు సరఫరా చేస్తున్నారు. దీంతో టీకాల ఉత్పత్తిని పెంచటంతో పాటుగా.. కొత్త టీకాలను అభివృద్ధి చేయాలని భావిస్తున్నారు. అందులో భాగంగా కొత్తగా టీకాల ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. అందుకు అవసరమైన భూమి కోసం పలు ప్రాంతాలను సైతం పరిశీలించారు. హైదరాబాద్ శివారు మామిడిపల్లిని ఎంపిక చేసి డీపీఆర్ రూపకల్పనకు ఆదేశాలిచ్చారు.దేశంలో ప్రస్తుతం నేషనల్ రీసెర్చ్ సెంటర్ ఆన్ ఈక్విన్స్, ఇండియన్ వెటర్నరీ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ లిమిటెడ్ ఉన్నాయి. ఈ సెంటర్ల కంటే భారీ సామర్థ్యం, అధునాతన వసతులు, టెక్నాలజీతో హైదరాబాద్‌లో పశువైద్య వ్యాక్సిన్ ప్రొడక్షన్ సెంటర్ నిర్మించనున్నారు. ఇందులో బ్యాక్టీరియల్, వైరల్ వ్యాక్సిన్ ప్రొడక్షన్ ప్లాంట్లు, యానిమల్ బ్రీడింగ్ సెంటర్, ఈటీపీ, క్వాలిటీ కంట్రోల్, యానిమల్ టెస్టింగ్ ల్యాబ్‌లు, ఆర్అండ్‌డీ, రా మెటీరియల్, ఫినిష్డ్ స్టోర్స్, ప్యాకేజింగ్, స్టాఫ్ క్వార్టర్స్ నిర్మించనున్నారు. రీసెర్చ్ చేసేందుకు ఏకంగా రూ.100 కోట్లతో అధునాతన యంత్రాలను కూడా ఏర్పాట చేయనున్నారు. ప్రతి యూనిట్‌కు నలుగురు చొప్పున వెటర్నరీ నిపుణులను నియమిస్తారు. కొత్తగా 200 మంది సిబ్బందిని కూడా నియమించుకోనున్నారు. కేంద్రం సహకారంతో ఈ వ్యాక్సిన్ సెంటర్ నిర్మించాలని సర్కార్ యోచిస్తోంది.

## భార్య హంతకుడిని అరెస్టు చేసిన పోలీసులు

విజయనగరంవిజయనగరం జిల్లా దత్తిరాజేరు మండలం చుక్క పేట గ్రామానికి చెందిన ఏకల గౌరి ని భర్త ఏకల సత్యనారాయణ హత్య చేసిన కేసులో హంతకుడు సత్యనారా యణ ను పెద మానాపురం పోలీసులు అరెస్టు చేశారు. దీనిపై బొబ్బిలి డిఎస్పీ భవ్య రెడ్డి పెద మానాపురం పోలీస్ స్టేషన్లో మీడియా సమావేశం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆమె మాట్లా డుతూ హత్య చేసి పారిపోయిన హంతకుడు వివిధ ప్రాంతాల్లో పనులు చేసుకొని భార్య బతికి ఉందా లేదా, పిల్లలు ఎలా ఉన్నారో తెలుసుకునేందుకు వచ్చిన వ్యక్తి ని పట్టుకున్నట్లు తెలిపారు. భార్య మీద అను మానం తో హత్య చేసి నట్లు నిందితుడు తెలిపినట్లు డిఎస్పీ తెలిపారు.

# ఏడాది తర్వాత ఎన్నికల వేడే...

వరంగల్, ఫిబ్రవరి 21

ఎన్నికల ముందు అభ్యర్థుల ప్రచార హోరు.. పార్టీలలో చేరికల జోరు కనిపిస్తుంది. ఎన్నికలు ముగిసిన మరుక్షణం, ఎక్కడి దొంగలు అక్కడే గప్ చుప్ అనేలా పరిస్థితి మారిపోతుంది. కానీ ఓ నియోజకవర్గంలో మాత్రం నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్నట్లు ప్రతిరోజు ఎన్నికల సీన్ కనిపిస్తోందట. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పోటాపోటీగా నాయకులను, కార్యకర్తలను తమ పార్టీలలో చేర్చుకుంటూ పొలిటికల్ హీట్ పెంచేస్తుండటం చర్చల్లో నలుగుతుంది. లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో సత్తా చాటుకోవడానికి అక్కడ రెండు పార్టీ నేతలు పొలిటికల్ హీట్ పెంచుతున్నారంట.. .ఎన్నికల ముందు పార్టీలు తమ బలం పెంచుకునేందుకు ఇతర పార్టీలలోని నాయకులను చేర్చుకోవడం.. ఎవరు వచ్చినా వెల్కమ్ చెప్పడం రొటీన్‌గా జరిగేదే .. అయితే అసెంబ్లీ ఎన్నికలతో పాటు లోక్‌సభ ఎలక్షన్స్ ముగిసినా.. ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు నాయకులు, కేడర్న్ చేర్చుకోవడానికి పోటాపోటీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాయకులు, కార్యకర్తల దగ్గరకి వెళ్లి బాబ్బాబు మా పార్టీలోకి రండి అంటూ రెండు పార్టీల్లోని నాయకులు గ్రామాల మీద పడుతుండడంతో.. ఇదేందయ్యా అంటూ స్థానికులు ఆశ్చర్యపోతున్నారట.మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు, కాంగ్రెస్ నాయకురాలు ఝాన్సీ రెడ్డి మధ్య ఆధిపత్య పోరులో ఎవ్వరూ తగ్గట్లేదు. పాలకుర్తి నియోజకవర్గంలో నాదంటే నాదే పైచేయి అని చూపించుకునే ప్రయత్నం చేస్తున్నారు. సార్వత్రిక ఎన్నికలు ముగిసినా.. స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని నియోజకవర్గంలో పట్టు కోసం ఎవరికి వారు వలసలను ప్రోత్సహిస్తూ పొలిటికల్ హీట్ పెంచేస్తున్నారు. తమ పార్టీల్లోకి ఎవరు వస్తానన్నా వెల్‌కమ్ చెప్పేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం ఝాన్సీ రెడ్డికి కీలక అనుచరునిగా ఉన్న ఎస్సార్ఆర్ ఫౌండేషన్ అధినేత పరుపాటి శ్రీనివాస్‌రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమక్షంలో ఎర్రబెల్లి తమ పార్టీలో చేర్పించి కాస్త పైచేయి సాధించాడు. అయితే దానికి కౌంటర్ గా ఎర్రబెల్లి అనుచరుడు బిల్లా సుధీర్ రెడ్డిని ఝాన్సీరెడ్డి కోడలు , ఎమ్మెల్యే యశస్విని రెడ్డి గాంధీ భవన్ వేదికగా కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఇలా ఒకరికొకరు తగ్గేదేలే అంటూ వలసల పర్వానికి తెరలేపితే, బీఆర్ఎస్ లో చేరిన శ్రీనివాస్‌రెడ్డి ఇంకాస్త దూకుడు పెంచారు. రాయపర్తి నియోజకవర్గంలోని తండాలలో తిరుగుతూ 15 రోజుల్లోనే 1200 మందికి పైగా గ్రామీణ స్థాయి కార్యకర్తలను బీఆర్ఎస్‌లో చేర్చారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన శ్రీనివాస్ రెడ్డి, ఝాన్సీ రెడ్డికి కంట్లో నలుసులా మారారని చర్చ జరుగుతుంది. గత కొద్ది రోజులుగా స్పీడ్ పెంచిన శ్రీనివాస్‌రెడ్డి జయరామ్ తండా, బాలునాయక్ తండా, ఏకేతండా, పెరికవేడు, మైలారం, సన్నూరు గ్రామాల్లోని కాంగ్రెస్ శ్రేణులను వందల సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేర్చుకుని గులాబీ కండువా కప్పారు. మరోవైపు పాలకుర్తి మండలంలోనూ కాంగ్రెస్ పార్టీ నుండి బీఆర్ఎస్‌లోకి వలసలపర్వం కొనసాగుతోంది.స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి కూడా అమలు చేయట్లేదని.. ఆ అసంతృప్తితో కాంగ్రెస్ నుంచి ప్రతిపక్ష పార్టీలోకి వలసలు పెరగడానికి కారణమన్న చర్చ నియోజకవర్గంలో జరుగుతోంది. మరోవైపు మార్పు కోసం ఓటు వేస్తే కనీసం తమను ఝాన్సీరెడ్డి పట్టించుకోవట్లేదని, ఇచ్చిన హామీల అమలు పక్కన పెడితే.. కష్టాల్లో ఉన్న కార్యకర్తలను పరామర్శించి భరోసా ఇచ్చేందుకు సైతం తమ నాయకురాలు రావట్లేదని పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ శ్రేణులు అసహనం వ్యక్తం చేస్తున్నాయంట . ఇదే అదనుగా బీఆర్ఎస్ నాయకులు ప్రజల్లో తిరుగుతూ, కాంగ్రెస్ శ్రేణులను ఆకట్టుకోవడంలో సక్సెస్ అవుతున్నారని పొలిటికల్ సర్కిల్స్‌లో టాక్ వినిపిస్తోంది.కొద్దిరోజుల నుండి మాజీ మంత్రి ఎర్రబెల్లి సైతం నియోజకవర్గంలో తిరుగుతూ స్థానిక సంస్థల ఎన్నికలకు బీఆర్ఎస్ క్యాడర్‌ని సంసిద్ధం చేస్తున్నారు. పాలకుర్తి నియోజకవర్గంలో 6 జడ్పీటీసీలు, 6 మండల ప్రజా పరిషత్తులను గులాబీ పార్టీ క్లీన్ స్వీప్ చేయబోతోందని ప్రచారం చేస్తూ క్యాడర్లో ఉత్సాహం నింపుతున్నారు. అదలా ఉంటే క్షేత్రస్థాయిలో ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి తీరుతో విసుగు చెందిన క్యాడర్ సైతం ఎర్రబెల్లి వైపే మొగ్గుచూపుతోందని కాంగ్రెస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి. ఆ క్రమంలో హస్తం నీడ నుంచి బయటకు వచ్చి పలువురు కారు ఎక్కేస్తున్నారని.. పరిస్థితి చక్కదిద్ది ఆ వలసలకు చెక్ పెట్టకపోతే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో హస్తం పార్టీకి మొండి చేయి తప్పదనే చర్చ జరుగుతుంది.

# ఈటెల వర్సెస్ అరుణ

హైదరాబాద్, ఫిబ్రవరి 21 (న్యూస్ పల్స్)

తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి ఎంపిక క్లయిమాక్స్‌కు చేరిందా? రేసులో ఇద్దరు నేతలు మిగిలారా? ఎవరి వైపు అధిష్టానం మొగ్గు చూపుతుంది? తొలుత ఈటెల వైపు మొగ్గు చూపినా, అరుణ అయితే బెటరని ఓ అంచనాకు వచ్చిందా? ఈటెలకు మరో పదవి ఇవ్వాలనే



ఆలోచన చేస్తోందా? దీనిపై ఆ పార్టీలో ఎలాంటి చర్చ జరుగుతోంది?తెలంగాణ బీజేపీ కొత్త అధ్యక్షుడి ఎంపిక ఆలస్యమవుతోంది. తొలుత జనవరి సెకండ్ వీక్‌లో ప్రకటన వస్తుందని జోరుగా వార్తలు వచ్చాయి. ఇప్పుడు ఫిబ్రవరి చివరలో అని అంటున్నారు. ప్రస్తుతం అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలకు ముందే కొత్త అధ్యక్షుడు రాబోతున్నారని వరంగల్ పర్యటనలో వెల్లడించారు. దీంతో పార్టీలో ఏం జరుగుతోందన్న చర్చ నేతలు, కార్యకర్తల్లో మొదలైంది.తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం బీసీల చుట్టూనే తిరుగుతోంది. రాష్ట్ర జనాభాలో 56 శాతం బీసీలు ఉన్నట్లు కులగణన నివేదిక తేల్చింది. ఈవిషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా వెల్లడించారు. సంస్థల ఎన్నికల్లో మా పార్టీ 42 సీట్లను బీసీలకు ఇస్తామన్నారు. రిజర్వేషన్ల విషయంలో కేంద్రం వెనక్కి తగ్గినా, పార్టీ పరంగా తాము సీట్లు కేటాయిస్తామని స్వయంగా వెల్లడించారు. ఈ క్రమంలో బీజేపీ ఆలోచనలో పడింది.తొలుత ఈటెలను నియమించాలనే దాదాపు ఓ అంచనాకు వచ్చారు. కాంగ్రెస్ పార్టీని అనుసరిస్తే ఆ ట్రాప్‌లో పడ్డామనే అపవాదు వస్తుందని కమలనాథులు భావిస్తున్నారట. ఎలాంటి సమస్య లేకుండా మహిళకు అప్పగిస్తే బాగుంటుందని మెజార్టీ నేతలు చెబుతున్నారు. అలాగైతే రేసులో ఉన్న ఏకైన మహిళ డీకె అరుణ. మహిళా కోటాలో ఆమెని ఎంపిక చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. అదే జరిగితే ఈటెలకు బిగ్ షాక్ తప్పదని అంటున్నారు. బీజేపీ ఆలోచన వెనుక కారణాలు చాలానే ఉన్నాయట. స్థానిక సంస్థల ఎన్నికల ముందు అధ్యక్షురాలిగా డీకే అరుణను నియమిస్తే పార్టీ మంచి ఫలితాలు వస్తాయని లెక్కలు వేస్తోందట ఆ పార్టీ. దీనిద్వారా దక్షిణ తెలంగాణ లో పార్టీ పట్టు సాధించేందుకు అవకాశాలు ఉంటాయని అంటున్నారు. ప్రస్తుతం తెలంగాణలో ప్రధాన పార్టీలు మహిళలకు అధ్యక్ష పదవి ఇచ్చిన సందర్భం లేదు. ఇది పార్టీకి కలిసి వస్తుందని భావిస్తోందిడీకే అరుణ విషయానికొస్తే.. మూడుసార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన అనుభవం ఆమె సొంతం. ప్రస్తుతం మహబూబ్‌నగర్ ఎంపీగా కొనసాగుతున్నారు. అరుణకు పగ్గాలు అప్పగిస్తే పార్టీ బలోపేతం అంచనా వేస్తున్నారు. గతంలో కర్ణాటక రాష్ట్ర ఎన్నికల ఇన్‌ఛార్జ్‌గా పని చేశారామె. కేంద్రం మైనార్టీ, వక్ఫ్ బోర్డు ఆస్తుల కమిటీలో సభ్యురాలిగా కొనసాగుతున్నారు.సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీగా గెలిచిన తర్వాత తెలంగాణ నుంచి కేంద్రమంత్రిగా డీకే అరుణకు అవకాశం కల్పిస్తారని ఆమె వర్గీయులు భావించారు. అయితే ఆ పదవి బండి సంజయ్‌కు దక్కింది. మరో పదవి వస్తుందని ఆమె చాలా ఆశలు పెట్టారు. ఇటీవల జరిగిన రాష్ట్రాల్లో ఎన్నికల్లో వరుసగా బీజేపీ విజయం సాధించింది. ఈ క్రమంలో ఢిల్లీ స్థాయిలో పైరవీలు మొదలైనట్టు తెలుస్తోంది. మొత్తానికి తెలంగాణ బీజేపీ నేతల ఉత్కంఠకు ఎప్పుడు తెరపడుతుందో చూడాలి.

## కన్నీరు తెప్పిస్తున్న రామలింగం ఉదంతం

కరీంనగర్, ఫిబ్రవరి 21, (

మేడిగడ్డ కుంగుబాటుకు గురికావడాన్ని ఆయన సహించలేకపోయారు. అందువల్లే కెసిఆర్ కు, హరీష్ రావుకు వ్యతిరేకంగా న్యాయపోరాటం చేస్తున్నారు. అటువంటి వ్యక్తి ప్రత్యర్థుల చేతిలో దారుణ హత్యకు గురయ్యారు. ప్రత్యర్థులు ఆయనను కత్తులతో పొడిచి అంతమొందించారు. ఈ ఘటనపై అతని కుటుంబీకులు ఆందోళనకు దిగారు.. భూపాలపల్లి జిల్లా చెందిన రాజలింగమూర్తి సామాజిక కార్యకర్తగా పనిచేస్తుంటాడు. సమాజ హితం అంటే అందరికి చాలా ఇష్టం. అయితే అటువంటి వ్యక్తి భూపాలపల్లి జిల్లాలో బుధవారం రాత్రి అత్యంత దారుణంగా హత్యకు గురయ్యారు. మేడిగడ్డ కుంగుబాటుకు గురైనప్పుడు కోర్టులో కేసు వేసింది ఇతనే. బహుశా రాష్ట్రంలో ఎవరు కూడా ఈ విషయంపై దృష్టి సారించనప్పుడు.. ఇతడే ప్రత్యేకంగా చొరవ తీసుకొని.. కీలక ఆధారాలతో కోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. కెసిఆర్, హరీష్ రావును ప్రతివాదులుగా పేర్కొన్నాడు. అయితే అటువంటి రాజలింగ మూర్తిని ప్రత్యర్థులు దారుణంగా చంపేశారు. కత్తులు, గొడ్డళ్లతో నరికి అంతమొందించారు. అయితే రాజలింగమూర్తి పై గతంలో వివాదాలకు సంబంధించిన కేసులు ఉన్నాయని పోలీసులు అంటున్నారు. కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్ కుంగిపోవడానికి భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం కారణమని రాజలింగ మూర్తి కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీంతో కేసీఆర్, హరీష్ రావు కు కోర్టు నోటీసులు అందించింది. రాజలింగమూర్తి భూపాలపల్లి జిల్లాలో ఉన్న అనేక వివాదాలలో జోక్యం చేసుకునేవారని తెలుస్తోంది. బుధవారం రాత్రి 7:30 గంటల సమయంలో కొంతమంది వ్యక్తులు కత్తులతో, ఇతర మారణాయుధాలతో రాజలింగమూర్తిని హత్య చేశారని తెలుస్తోంది.. హత్యకు గురైన రాజలింగమూర్తి భార్య గతంలో భారత రాష్ట్ర సమితి తరఫున వార్డ్ కౌన్సిలర్ గా గెలిచారు. 2019లో జరిగిన పురపాలక ఎన్నికల్లో భూపాలపల్లిలోని 15వ వార్డు నుంచి ఆమె భారత రాష్ట్ర సమితి తరపున పోటీ చేసి కౌన్సిలర్ గా గెలిచారు. అయితే ఆమె గెలిచిన కొద్ది నెలలకే భారత రాష్ట్ర సమితి నుంచి బహిష్కరించారు..రాజలింగమూర్తి బుధవారం తన స్వగ్రామమైన జంగేడు శివారు ప్రాంతమైన పకీరు గడ్డలో బంధువుల ఇంట్లో జరిగిన శుభకార్యానికి వెళ్ళాడు. అక్కడినుంచి తిరిగి తన ద్విచక్ర వాహనంపై భూపాలపల్లికి తిరిగి వస్తుండగా.. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్యాలయం ఎదురుగా ఉన్న రోడ్డును అతడు దాటుతుండగా దుండగులు ఒక్కసారిగా దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో నలుగురైదుగురు పాల్గొన్నారు. వారంతా కూడా మంకీ క్యాప్ లు ధరించారు. ఒకసారిగా కత్తులతో, మారణాయుధాలతో నరికారు. రాజలింగమూర్తికి తలకు బలమైన గాయాలయ్యాయి. ఉదరం నుంచి అంతర్గత అవయవాలు బయటికి వచ్చాయి. స్థానికులు అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.. అయితే ఆసుపత్రికి తీసుకెళ్తుండగానే అతడు కన్నుముశాడు. రాజలింగమూర్తి వరంగల్ నగరానికి చెందిన ఓ న్యాయమూర్తి ద్వారా భూ వివాదాలను పరిష్కరించే వాడని తెలుస్తోంది. అయితే అతడిపై అనేక కేసులు ఉన్నాయని సమాచారం. అంతేకాదు సింగరేణి తవ్వుతున్న ఓపెన్ కాస్ట్ గనుల వల్ల పర్యావరణం దెబ్బతింటుందని భావించి.. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కూడా రాజలింగమూర్తి ఫిర్యాదు చేశాడు. మరోవైపు రాజలింగమూర్తి హత్యకు మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర చంద్రయ్య, వార్డ్ మాజీ కౌన్సిలర్ కొత్త హరిబాబు కారణమని, వారిపై చర్యలు తీసుకోవాలని అతని భార్య సరళ ఆరోపించింది. రాజలింగమూర్తి హత్యకు గురైన అనంతరం.. భూపాలపల్లి లోని అంబేద్కర్ కూడలిలో జాతీయ రహదారిపై సరళ కుటుంబ సభ్యులతో ఆందోళన చేసింది. పోలీసులు కల్పించుకొని.. న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ఆమె తన ఆందోళన విరమించింది. మరోవైపు నిందితులను కఠినంగా శిక్షించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# బీసీల చుట్టూనే రాజకీయం

హైదరాబాద్,, ఫిబ్రవరి 21

తెలంగాణలో రాజకీయాలు బీసీల చుట్టూనే తిరుగుతున్నాయా? అధికార కాంగ్రెస్ పార్టీ వేసిన అస్త్రానికి విపక్షాల్లో వణుకు మొదలైందా? అదే జరిగితే తమ పరిస్థితి ఏంటని నేతలు ఎందుకంటున్నారు? వచ్చే ఎన్నికలు బీసీల చుట్టూనే రాజకీయాలు తిరుగుతాయా? అదే జరిగితే బీఆర్ఎస్ పరిస్థితి ఏంటనేది అసలు చర్చ. దీనిపై హైకమాండ్ నుంచి నేతలకు ఎలాంటి సంకేతాలు వచ్చాయి?రాజకీయాల్లో ఎత్తుకు పైఎత్తులు వేయాలి. సమయం, సందర్భంగా వ్యవహరించిన వారు మాత్రమే నిలదొక్కుకుంటారు. లేకుంటే వెనుకబడిపోవడం ఖాయం. తెలంగాణలో రాజకీయాలు ఇప్పుడు బీసీల చుట్టూనే తిరుగుతోంది. కాంగ్రెస్ ప్లాన్ ప్రకారం బీసీలకు రాజ్యాధికారం కావాలనే పట్టుబడుతున్నారు ఆ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ. ఈ క్రమంలో తెలంగాణలో ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏడాదిలోపు కులగణన చేపట్టారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56 శాతం ఉందని నివేదిక తేల్చింది.తెలంగాణకు భవిష్యత్తులో బీసీ వ్యక్తి ముఖ్యమంత్రి అవుతాడని బయటపెట్టారు టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్. రాష్ట్రానికి బీసీ వ్యక్తిని సీఎం చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఐదేళ్లు కొనసాగుతారని స్పష్టం చేశారు. వచ్చే ఎన్నికలు బీసీల చుట్టూనే తిరుగుతాయని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుందామని ఓబీసీ సెల్ కార్యవర్గ సభ్యులకు పిలుపునిచ్చారు ఆయన.ఈ వ్యవహారంపై మిగతా రాజకీయ పార్టీల్లో చర్చ మొదలైంది. 2014 ఎన్నికల్లో బీసీ వ్యక్తి సీఎం అనే నినాదాన్ని ఎత్తుకుంది టీడీపీ. ఆ సమయంలో టీడీపీకి బాగానే సీట్లు వచ్చాయి. ఇక 2023 నాటికి వద్దాం.

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో నల్గొండలో జరిగిన బహిరంగ సభలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా కీలక ప్రకటన చేశారు. బీజేపీ అధికారంలోకి వస్తే బీసీ వ్యక్తి సీఎం అవుతారని చెప్పుకొచ్చారు ఆయన.కాంగ్రెస్‌ను దెబ్బకొట్టడానికి అప్పట్లో ఈ ఫార్ములాను అమిత్ షా ఉపయోగించారనే ప్రచారం సాగింది. ప్రస్తుతానికి వచ్చేద్దాం.. రాహుల్‌గాంధీ మొదటి నుంచి బీసీ నినాదం ఎత్తుకున్నారు. ఈ విషయంలో బీజేపీ తర్జన భర్జన పడుతోంది. ఏం చెయ్యాలో తికమక పడుతోంది. కనీసం కాంగ్రెస్ డిమాండ్ చేస్తున్నట్లుగా కులగణన చేయడానికి ముందుకు రావడంలేదు.ఇక బీఆర్ఎస్ విషయానికొద్దాం. టీపీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ చేసిన కామెంట్స్ బీఆర్ఎస్‌లో అప్పుడే అలజడి మొదలైనట్టు ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి. రాబోయే రోజుల్లో కాబోయే ముఖ్యమంత్రి బీసీయేనని చెప్పడంతో ఒక్కసారిగా నేతలు షాకయ్యారు. దీనిపై ఏ ఒక్కరూ నోరు ఎత్తకూడదని సంకేతాలు వెళ్లినట్టు ప్రచారం మొదలైపోయింది.2014 ఎన్నికల్లో తెలంగాణ వస్తే దళితుడ్ని సీఎం చేస్తామని కేసీఆర్ పదేపదే చెప్పుకొచ్చారు. గడిచిన పదేళ్లు బీఆర్ఎస్ పాలనలో బీసీ, మహిళలకు సరైన ప్రాధాన్యత దక్కలేదని చాలామంది నేతల మాట. ప్రస్తుతం టీపీసీసీ చీఫ్ విసిరిన బీసీ బాణం.. అప్పుడే ఆ పార్టీలో చర్చకు దారితీసిందని సమాచారం. మరి జాతీయ పార్టీల మాదిరిగా బీఆర్ఎస్ పార్టీ కూడా బీసీ నినాదం ఎత్తుకుంటుందా? అన్నదే అసలు పాయింట్. మొత్తానికి కాంగ్రెస్ ట్రాప్‌లో కారు పడినట్టేనని అంటున్నారు.

# మన్నికైన సమాచార ప్రసారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని బలోపేతం చేస్తున్నాం : ఎడిజి పీఐబీ రాజేందర్ చౌదరి

విజయవాడ, భారత శక్తి ప్రతినిధి, ఫిబ్రవరి 21: తప్పుడు వార్తలు లేదా తప్పుదారి పట్టించే సమాచారానికి సంబంధించిన ఏ సంఘటనల సందర్భంలోనైనా సమష్టి ప్రయత్నాల ద్వారా తక్షణ ప్రతిస్పందనల కోసం, తద్వారా మన్నికైన సమాచార ప్రసారానికి ప్రభుత్వ యంత్రాంగాన్ని బలోపేతం చేస్తున్నామని ఎడిజి పీఐబీ రాజేందర్ చౌదరి అన్నారు.నేడు ఆంధ్రప్రదేశ్‌లోని ఆలయనగరి ఐన తిరుపతిలో రాష్ట్రీయసేవాసమితి భవనంలో ఇంటర్ మీడియా పబ్లిసిటీ కోఆర్డినేషన్ కమిటీ (ఐఎంపీసీసీ) సమావేశం జరిగింది.పత్రికా సమాచార కార్యాలయం - ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశానికి పీఐబీ ఏపీ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ (రీజియన్) రాజేందర్ చౌదరి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా మాట్లాడిన శ్రీ రాజేందర్ చౌదరి, మెరుగైన సమన్వయం మరియు సమాచార పంపిణీ కోసం ప్రభుత్వం కింద ఉన్న వివిధ సంస్థలకు వేదికను అందించడానికి, అలాగే సంక్షోభ కారక , అసమంజస సమాచార ప్రసార సందర్భాలను పరిష్కరించడానికి, ఇంకా ప్రతికూల వార్తలను నియంత్రించే దిశలో సాధనంగా ఐఎంపీసీసీ సమావేశం ఏర్పాటు అయ్యిందని అన్నారు. కేంద్ర , రాష్ట్ర మీడియా విభాగాల , ప్రభుత్వ రంగ విభాగాలైన పీఎస్‌యూల వంటి ప్రతి సంస్థలో చేపడుతున్న వివిధ పద్దతులు, ప్రయత్నాలని హైలైట్ చేయడం కూడా ఈ సమావేశం లక్ష్యం. మంచి ప్రజా సంబంధాల అనుసంధాన వ్యవస్థ ను అభివృద్ధి చేయడంపై నొక్కి చెబుతూ, మెరుగైన మీడియా ఏకీకరణ, సమన్వయం ఖచ్చితంగా కోరుకున్న ఫలితాలను సాధిస్తుందని ఆయన అన్నారు.విజయవాడలోని ప్రాంతీయ కార్యాలయం- ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, ఆంధ్రప్రదేశ్ , సెంట్రల్



బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, ఏపీ ప్రాంతీయ విభాగం నిర్వహించే పాత్ర, విధులను శ్రీ చౌదరి ప్రముఖంగా ప్రస్తావించారు. ప్రభుత్వ విధానాలు, కార్యక్రమాలు, ప్రత్యేక సాధనలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు సమాచారాన్ని అందించే బాధ్యత వీరిదని తెలిపారు. పీఐబీ ప్రభుత్వానికి మీడియాకు మధ్య వారధిగా, ఇంటర్‌ఫేస్‌గా పనిచేస్తుందని, అలాగే మీడియాలో ప్రతిబింబించిన ప్రజల ప్రతిస్పందనపై ప్రభుత్వానికి సరైన సమాచారం అందించడానికి కూడా సేవలందిస్తుందని ఆయన అన్నారు.రాబోయే వేవ్స్ 2025, 2025-26 బడ్జెట్‌లో ముఖ్యమైన ప్రకటనలు, అరకు కాఫీ బ్రాండింగ్ ప్రయత్నాలు ఆంధ్రప్రదేశ్‌లో సేంద్రీయ వ్యవసాయం సామర్థ్యంపై సమాచార వ్యాప్తిని సమగ్రంగా పెంచాలని మీడియా , ఇంకా ప్రజా సంబంధాల విభాగాలను నిర్వహిస్తున్న అన్ని శాఖలకు ఆయన సూచించారు.స్థానిక, కేంద్ర మీడియా యూనిట్ల అధిపతులు , ప్రతినిధులు, ఆకాశవాణి, ఐఐటి తిరుపతి, జాతీయ సంస్కృత యూనివర్సిటీ, ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఎన్ఏఆర్ఎల్, ఐఐఎస్ఈఆర్, పాస్‌పోర్ట్ విభాగం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, దక్షిణ మధ్య రైల్వే, ఇండియన్ కులినరీ ఇన్‌స్టిట్యూట్ మొదలైన సంస్థల ప్రతినిధులు ఐఎంపీసీసీ సమావేశంలో పాల్గొన్నారు.

# డబ్ల్యుడిసి ద్వారా జిల్లాలో సాగులోకి లక్ష ఎకరాలు: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

కడప, ఫిబ్రవరి 21(భారత శక్తి ) : వాటర్ షెడ్ డెవలప్మెంట్ కమిటీల (డబ్ల్యుడిసి) ను సమర్థవంతంగా నిర్వహిస్తూ అనుబంధ శాఖల సమన్వయంతో వచ్చే ఏడాదికి జిల్లాలో లక్ష ఎకరాలను సాగుబడిలోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నీటి యాజమాన్య సంస్థ ఆధ్వర్యంలో డీడబ్ల్యాసి - పీఎంకేఎస్ వై 2.0 (వాటర్ షెడ్ డెవలప్మెంట్ కమిటీ) ద్వారా రూపొందించడం వంటి అంశాలపై దృష్టి సారించాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాల్లో సుస్థిర అభివృద్ధి సాధనకు అవసరమైన చర్యలు చేపట్టాలని, ముందుగా ప్రతి మండలంలోని ఒక్కో గ్రామాన్ని పైలెట్ గా ఎంపిక చేసి 100 గ్రామాల్లో ప్రకృతి వ్యవసాయ పద్ధతులను ప్రారంభించాలన్నారు. సేంద్రియ సాగుబడిలో పండించిన పంట దిగుబడులను ఇప్పుడిప్పుడే పట్టణ ప్రాంత ప్రజల నుండి ఆదరణ మరింత పెరుగుతోందన్నారు. భవిష్య తరాలకు ప్రకృతి వ్యవసాయం యొక్క అవసరం, ఆవశ్యకత ఎంతో ఉ



జిల్లాలో చేపడుతున్న వివిధ రకాల నిర్మాణ పనుల పురోగతిపై జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి డ్వామా, అనుబంధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాటర్ షెడ్లు, ఫారం పాండ్లు, ఇంకుడు గుంతలు, స్టార్మ్, రైన్ వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాల ద్వారా సమీప నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటూ వ్యవసాయ, ఉద్యాన పంటల సాగుతో మెట్ట భూములను సాగులోకి తీసుకురావాలన్నారు. వ్యవసాయంలో అంతర్భాగమైన ఉద్యాన, ప్రకృతి సాగు, పాడి, మత్స్య సంపదను గ్రామాల్లో అభివృద్ధి చేసే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగులోకి తీసుకువచ్చిన వ్యవసాయ భూముల్లో సహజ పద్ధతుల ద్వారానే సేంద్రియ వ్యవసాయ సాగును అనుసరించి దిగుబడులను సాధించాలని సూచించారు.జిల్లాలో మరో ఏడాదిలోపు ఒక్క లక్ష ఎకరాలను సాగులోకి తేవాలని, ఉద్యాన పంటల సాగుకు పెంపొందించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. అందుకోసం అనుబంధశాఖలన్నీ అభివృద్ధి కమిటీగా ఏర్పడి రానున్న మూడు సంవత్సరాలలో ఎంపిక చేసిన 109 గ్రామాల్లో మొత్తం పచ్చదనంతో నింపాలన్నారు. వ్యవసాయ సాగుతో పాటు 60 శాతం పైగా ఉద్యనసాగును, మిగిలిన సూక్ష్మ శాతాన్ని పశు సంపదతో పునరుజ్జీవ కల్పన సాధించాలన్నారు. సంవర్థక వైపు మళ్లించేందుకు సుస్థిరమయిన వనరులను సమకూర్చేందుకు ప్రణాళికలు రూపొందించాలన్నారు. సాగుబడిలో ఎన్ని ఎకరాలు ఉన్నాయి ? ఏఏ పంటలు ప్రస్తుతం సాగులో ఉన్నాయి ? ప్రస్తుత వ్యవసాయ స్థితి మొదలైన వివరాలను క్షేత్ర స్థాయిలో తెలుసుకోవాలన్నారు. అన్ని రకాలైన వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు సమన్వయంతో జిల్లాలో వినూత్న ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాలన్నారు. అందు కోసం క్షేత్ర స్థాయిలో సూక్ష్మ దృష్టితో సర్వేలు నిర్వహించాలన్నారు. అత్యుత్తమ ఫలితాల కోసం సిబ్బందికి కొత్తతరహా సాంకేతిక పద్ధతులపై అవగాహన కోసం ఇతర జిల్లాలు, లేదా రాష్ట్రాలకు తీసుకెళ్లి అక్కడ అవలంభిస్తున్న వినూత్న విధానాలపై ఒరియెంటేషన్ క్యాంపులను ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా అన్ని గ్రామాల్లో సామాజిక స్థితిగతులు, ఆర్థిక స్థితిగతులు, అక్కడ అందుబాటులో ఉన్న వనరులు, వనరులను సద్వినియోగం చేసుకునేందుకు చేపట్టాల్సిన చర్యలకు సంబందించిన ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రకృతి వ్యవసాయ సాగుబడి, అందులో లాభాలపై గ్రామీణ ప్రాంత ప్రజలకు విస్తృత స్థాయి అవగాహన పెంపొందించాల్సి అవసరం ఇంధన ఉందన్నారు.జిల్లాలో స్థలం అనుకూలత ఉన్న అంగన్వాడీ కేంద్రాలలో లేదా పాఠశాలల్లో న్యూట్రీ గార్డెన్స్ ఏర్పాటుకు మ్యాపింగ్ చేయాలన్నారు. సంబందిత అంగన్వాడీ ఆయాలలో సంబందిత అంగన్వాడీ సిబ్బందితో అలాగే పాఠశాలల్లో పాఠశాల పేరెంట్స్ కమిటీలు ఏర్పాటు చేసి నిర్వహణ, సహకార బాధ్యతలు అప్పజెప్పాలన్నారు. అంతేకాకుండా వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ, పశుసంవర్ధక శాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, ఎస్సి కార్పొరేషన్ సంస్థ మొదలైన అన్ని అనుబంధ శాఖలు వారి పరిధిలో నిర్వహించాల్సిన బాధ్యతలను సకాలంలో నిర్వహిస్తూ జిల్లాకు కేటాయించిన లక్ష్యం సాధనకు కృషి చేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలు, వివోలు, ఎన్పీఎం (నాన్ పెస్టిసైడ్ మేనేజ్మెంట్) షాప్ నిర్వాహకులను కూడా న్యూట్రీ గార్డెన్ లకు నిర్వహణ, సహకారం అందించేలా ప్రొసీడింగ్స్ తయారు చేయలన్నారు. బయోడైవర్సిటీ విధానం ద్వారా అన్ని రకాల పంటలను పండించేలా రైతులను, యువతను ప్రోత్సహించాలన్నారు. ఇందులో క్యాటిల్ షెడ్ లు, టెర్రస్ గార్డెన్స్, కిన్నెర గార్డెన్స్, గోకులం న్యూట్రిషన్ కమ్యూనిటీ నర్సరీలు, గ్రీన్ మెన్యూర్ యూనిట్లను అభివృద్ధి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధి చేసే దిశగా ఆయా ప్రాంతాల్లో వనరుల ఆధారంగా ప్రకృతి వ్యవసాయం, అనుబంధ పంటల సాగుకు రైతులు మొగ్గు చూపేలా వారిలో అవగాహన పెంపొందించాలన్నారు. అనంతరం సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి, ప్రవీణ్ కుమార్ సహజ పద్ధతుల ద్వారా వ్యవసాయ సాగును ప్రోత్సహించేందుకు ఖరీఫ్ యాక్షన్ ప్లాన్ ను పిపిటి ద్వారా వివరించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తో అన్ని శాఖలు పూర్తి స్థాయిలో సహకరించి, క్షేత్ర స్థాయి సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యకర దిగుబడులను ఉత్పత్తి చేసేందుకు సహకరించాలని అధికారులను కోరాను.ఈ సమావేశంలో డ్వామా పిడి అదిశేషారెడ్డి, సీఎన్ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎస్.వి, ప్రవీణ్ కుమార్, వ్యవసాయశాఖ జిల్లా అధికారి నాగేశ్వరరావు, ఉద్యాన శాఖ డిడి సుభాషిణి, డీఆర్డీఏ పిడి ఆనంద్ నాయక్, ఐసిడిఎస్ పిడి వెంకటేశ్వర రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారులు, వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీపుల్ సర్వేని సమర్ధవంతంగా నిర్వహించాలి:జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి

## -సంక్షేమ పథకాలకు పి-4 సర్వే ఎలాంటి అడ్డంకి కాదు



కడప, ఫిబ్రవరి 21(భారత శక్తి ) : ప్రగతి పథంలో నడిపించి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన పీపుల్ సర్వేని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి పి-4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించ నున్న సర్వే పై జిల్లా కలెక్టర్ జెడ్పి సీఈఓ, డిపివో, మున్సిపల్ కమిషనర్లు, ఎంపిడిఓ లు, నియోజకవర్గ, మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశా నిర్దేశం చేసి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్టనర్ షిప్) అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను అనుసరించి ఫిబ్రవరి 20 నుండి మార్చి 02 వరకు సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడంలో భాగంగా పక్కా గృహం, విద్యుత్ సౌకర్యం, ఎల్పిజి గ్యాస్ కనెక్షన్, స్థిర, చర ఆస్తులు లేని వారిని గుర్తించి అర్హులుగా చేర్చాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాలలో గతంలో నిర్వహించిన ఇంటింటి సర్వే ద్వారా సేకరించిన సమాచారం ను అనుసంధానం చేసుకోవాలని సూచించారు. ఈ సర్వే ద్వారా అందించే వివరాల ద్వారా ప్రస్తుతం లబ్ధి పొందుతున్న సంక్షేమ పథకాలకు ఎలాంటి అడ్డంకి ఉండదన్న విషయాన్ని ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి సంద్ధం లేదన్న విషయాన్ని తెలియజేస్తూ ప్రతి గ్రామంలో పట్టణాల్లోని వార్డుల్లో ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం చేపట్టాలన్నారు.రాష్ట్రంలో జీరో పావర్టీని సాధించే దిశగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి రానున్న ఉగాది నాడు ప్రారంభించ తలపెట్టిన పి-4 (పబ్లిక్ పీపుల్ ప్రయివేట్ పర్ట్నర్ షిప్) పాలసీ అమలు పై గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. అందులో భాగంగా జిల్లా జనాభాలో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు అత్యంత ప్రాధాన్యతతో ప్రణాళికలు రూపొందించడం జరుగుతోందన్నారు. ఎన్జీవోలు, ఎన్ఆర్ఐ లు, వ్యాపారస్తులు, స్థానిక నాయకులు వివిధ రంగాల నిపుణులను 10% భాగస్వామ్యంతో కలుపుకొని వారి నైపుణ్యం, వనరులు, మార్గదర్శకత్వాన్ని పంచుకోవడం ద్వారా వారి భాగస్వామ్యంతో దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న 20% పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేయడం సాధ్యపడుతుందన్నారు. అందుకు సంబంధించి ప్రభుత్వం జీరో పావర్టీలో భాగంగా పి-4 విధానంపై అందరి ఆలోచనలు, అభిప్రాయాలను సేకరిస్తోందన్నారు. ప్రతి ఒక్కరి అవసరాలు, ఆకాంక్షలను ప్రతిబింబించే విధానాన్ని రూపొందించడంలో ప్రతి ఒక్కరు అంతర్భాగంగా చొరవ చూలన్నారు.ఈ ప్రణాళికలో భాగంగా ప్రజల నుండి అభిప్రాయాన్ని సేకరించడానికి పబ్లిక్ కన్సల్టేషన్ కోసం రూపొందించిన ప్రశ్నపత్రం ద్వారా ఫిబ్రవరి 20 నుండి మార్చి 2వ తేదీ వరకు పీపుల్స్ సర్వే నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ సర్వేలో జిల్లా వ్యాప్తంగా ప్రతి కుటుంబాన్ని భాగస్వామ్యం చేయడం జరుగుతోందన్నారు.స్వర్ణ ఆంధ్ర విజన్ 2047ను సక్రమంగా అమలు చేయడానికి ఈ పీపుల్ సర్వే అత్యంత ప్రామాణికంగా నిలుస్తుందని అన్ని శాఖల జిల్లా అధికారులు సమిష్టిగా కృషి చేస్తూ ఈ సర్వేని మండల, నియోజకవర్గ స్థాయిలో అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నారు.

# పక్కాగా ఇంటర్ పరీక్షలు: జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి

వైయస్సార్ జిల్లా, ఫిబ్రవరి 20(భారత శక్తి ): రానున్న ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తెలిపారు. అమరావతి నుండి గ్రూప్-2,ఇంటర్ పరీక్షలు,%ూ%4 సర్వే, వాట్సాప్ గవర్నెన్స్, ప్రజాస్పందనలు, తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వర్చువల్ విధానంలో సమీక్షించారు.ఈ కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాలు నుండి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి తోపాటు.. జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్,వివిధ శాఖల జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా విసి ద్వారా రాష్ట్ర చీఫ్ సెక్రెటరీ కావేటి విజయానంద్ మాట్లాడుతూ గ్రూప్-2 పరీక్ష కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. లైజెన్ ఆఫీసర్లు, చీఫ్ సూపరువైజర్లు, పోలీసు యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలను సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావివ్వకుండా జరిగేలా చూడాలని సూచించారు.అలాగే ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ప్రతి ఇంటికి అభివృద్ధి, ప్రతి ఇంటికి ప్రగతి అనే నినాదంతో నిర్వహించే పి4 సర్వే వచ్చే ఉగాది లోపల ప్లానింగ్,సచివాలయాలు, పంచాయతీరాజ్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అగ్రికల్చర్ తదితర శాఖల అధికారుల సమన్వయంతో పూర్తి చేయాలన్నారు. అలాగే ప్రభుత్వం అమలు చేస్తున్న ఫ్లాట్ షిప్ కార్యక్రమాలు పథకాలపై ఐ వి ఆర్ ఎస్, క్యూఆర్ కోడ్ ల ద్వారా ప్రజల నుంచి ప్రజాస్పందనలు స్వీకరించాలన్నారు. ప్రజల చేతిలో ప్రభుత్వం (వాట్సాప్ గవర్నెన్స్)పై ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. ప్రస్తుతం వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా 158 సేవలు అందిస్తున్నామని రానున్న కాలంలో మరిన్ని సేవలు అందుబాటులోకి రానున్నాయని కలెక్టర్లు వీటిపై మరింత దృష్టి




సారించాలన్నారు.సిఎస్ విసి ముగిసిన అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఇంటర్ పరీక్షలను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమస్యాత్మక పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల పరిధిలో ఇంటర్‌నెట్, జెరాక్స్ సెంటర్‌లను మూసి వేయించాలని ఆదేశించారు. పరీక్ష కేంద్రాల్లోకి అభ్యర్థులు, ఇన్విజిలేటర్లు, ఇతర సిబ్బంది ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకువెళ్లరాదన్నారు. పోలీసులు ముందుగా తనిఖీ చేయాలని ఆదేశించారు. ఎక్కడా మాస్ కాపీయింగ్‌కు ఆస్కారం లేకుండా చూడాలన్నారు. పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు సకాలంలో చేరాలన్నారు. పరీక్ష కేంద్రాలలో తాగునీరు, మరుగుదొడ్లు, లైట్లు, ఫ్యాన్‌లు ఉండేలా అధికారులు చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఓ అజరతయ్య, జిల్లా పంచాయతీరాజ్ అధికారిని రాజ్యలక్ష్మి, డీఈవో శంషుద్దీన్, ఏపీపీఎస్సీ అధికారులు,విద్య శాఖ అధికారులు పోలీసు, ట్రాన్స్పోర్ట్ అధికారులు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి ), పిబ్రవరి 21:తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాలేరు, ఖమ్మం నియోజకవర్గాల్లో గురువారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తిరుమలాయపాలెం మండలం మహ్మదాపురంలో బోడపట్ల నర్సయ్య గౌడ్ కుమార్తె వివాహం ఈ నెల 21న కాగా ముందస్తుగా వారి ఇంటి వద్ద నూతన వధువును





ఆశీర్వదించారు. పట్టు వస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా ఖమ్మం నగరం ఏడవ డివిజన్ టేకులపల్లిలో పొదిల పాపారావు భార్య పొదిల పార్వతి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. ఆత్మకు శాంతి కలగాలని దేవున్ని ప్రార్థించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పలు ప్రైవేట్ కార్యక్రమాల్లోనూ మంత్రి పొంగులేటి పాల్గొన్నారు.

# తాపీ మేస్త్రీలతో జువారి సిమెంట్ కంపెనీ ప్రతినిధుల సమావేశం



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), పిబ్రవరి 21:మధిర మండలంలో పనిచేస్తున్న తాపీ మేస్త్రీలతో జువారి సిమెంట్ కంపెనీ ప్రతినిధులు స్థానిక వాణి ట్రేడర్స్ %ఉ% దివ్యశ్రీ ట్రేడర్స్ షాపు యజమాని నాళ్ళ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రతినిధులు మాట్లాడుతూ అత్యంత నాణ్యత ప్రమాణాలతో జువారి సిమెంట్ తయారవుతుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా రెండో స్థానంలో జువారి సిమెంట్ నిలిచిందని తెలిపారు. పలు పరీక్షల ద్వారా తయారయ్యే ఈ సిమెంట్ పర్యావరణ పరిరక్షణగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిల్డర్లు, గృహ నిర్మాణదారులకు తాపీ మేస్త్రీలు జువారి సిమెంట్ యొక్క నాణ్యత ప్రమాణాల గురించి తెలిపి బలమైన గృహ నిర్మాణాలకు సహకరించాలని వారు ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో జువారి సిమెంట్ కంపెనీ టెక్నికల్ ఆఫీసర్ అజయ్, కస్టమర్ సర్వీస్ ఆఫీసర్ దిలీప్, తాపీ మేస్త్రీలు పాల్గొన్నారు. తదుపరి తాపీ మేస్త్రీలకు గిఫ్ట్ అందజేశారు.

# రాష్ట్రస్థాయి కేలో ఇండియా ఉషూ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన పోడకంటి పవిత్ర చారి.




ఖమ్మం బ్యూరో, భారత శక్తి, ఫిబ్రవరి 21:తెలంగాణ రాష్ట్ర స్థాయి ఉషు పోటీలు అదిలాబాద్ జిల్లా ఇందిరా ప్రియదర్శిని ఇండోర్ స్టేడియం నందు జరిగిన కేలో ఇండియా ఉమెన్స్ లీగ్ సీనియర్ విభాగంలో ఖమ్మం జిల్లాకు చెందిన పోడకంటి పవిత్ర చారి మొదటి బహుమతి గోల్డ్ మెడల్ సాధించినది అని కోచ్ పి పరిపూర్ణాచారి తెలిపారు.

పోడకండి పవిత్ర చారి నాన్- దావో ఈవెంట్ లో గోల్డ్ మెడల్ సాధించిన పవిత్ర చారి ఇండియా జాతీయ స్థాయి పోటీలకు తెలంగాణ రాష్ట్రం తరపున అర్హత సాధించడం జరిగింది.

గోల్డ్ మెడల్ సాధించిన పవిత్ర చారిని జిల్లా యువజన మరియు క్రీడల అధికారి టి సునీల్ కుమార్ రెడ్డి, ఉషూ జాతీయస్థాయి కోచ్ పరిపూర్ణ చారి అభినందనలు తెలిపారు.

# నేర నిరూపణ లో సిసి కెమెరాలు చాలా కీలకంగా పనిచేస్తాయి: మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి





మందమర్రి టౌన్, ఫిబ్రవరి 21(భారత శక్తి): ఒక్క సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని మందమరి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి అన్నారు.కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మందమర్రి పట్టణం లో గల అంగడిబజర్ లో నెల రోజుల కిందట సీసీ కెమెరాల ఉపయోగం అవసరం పై అవగాహనా కలిపించగా కాలనీ వాసుల సహకారంతో 04 సిసి కెమెరాలు అంగడి బజార్ సెంటర్ లో ఏర్పాటు చేసుకున్నారు.శుక్రవారం మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి కాలనీ వాసులతో కలిసి కమ్యూనిటీ సిసి కెమెరాలు ప్రారంభించారు.. ఈ సందర్భంగా సీఐ శశిధర్రెడ్డి సీసీ కెమెరాల ఏర్పాటు చేయడానికి సహకరించిన అంగడి బజార్ కాలనీ ప్రజలకి అభినందనలు తెలిపారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని సిసి కెమెరాలు ఉన్న ప్రాంతాలలో ఎలాంటి కేసులు నమోదు కావడం లేదని, ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాల ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని , సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగిందని తెలిపినారు. కేసుల ట్రయల్ సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు.సీసీ కెమెరాలు రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణ గా నిలుస్తాయని తెలిపినారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని కాలనీలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా ప్రతి ఒక్కరూ సిసి కెమెరాల ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన చెప్పారు.సీసీ కెమెరాల ఏర్పాటు కు కృషి చేసిన కాలనీ వాసులను సిఐ శశిధర్ రెడ్డి, స్థానిక ఎస్సై తో కలిసి సన్మానించి, మిగిలిన కాలనీ వాసులకు ఆదర్శంగా నిలిచినందుకు అభినందించారు.

# ఫారెస్ట్ శాఖ అధికారులు దౌర్జన్యాలను విరమించుకోవాలి.

### కూల్చివేసిన ఇండ్లను కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టించి బాధితులకివ్వాలి: సిపిఎం పార్టీ డిమాండ్




జన్నారం, ఫిబ్రవరి 21(భారత శక్తి):ఫారెస్ట్ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ పేదల ఇండ్లను కూల్చి వేసిందని సంకె రవి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆరోపించారు. సిపిఎం జన్నారం మండల సమావేశం డాసండ్ల రాజన్న అధ్యక్షతన స్థానిక కార్యాలయంలో జరిగింది.ముఖ్య అతిథిగా సంకె రవి హాజరై మాట్లాడుతూ జన్నారం మండలంలో మూడు రోజుల క్రితం ఫారెస్ట్ శాఖ అధికారులు గడ్డం గూడెంలో పేదలకు చెందిన సుమారు 20 ఇండ్లకు పైగా దౌర్జన్యంగా కూల్చి వెయ్యడం,పెదలను రోడ్డు పాలు చేయడాన్ని సీపీఎం మంచిర్యాల జిల్లా కమిటీ,జన్నారం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. పేదలు కూలీ,నాలీ చేసుకుంటు 25,30 సం.రాలుగ ఇండ్లు కట్టుకొని నివాస్తున్నారు.

ఇలాంటి వారిపై కనికరం లేని ఫారెస్ట్ శాఖ అధికారులు జేసిబి లు,ట్రాక్టర్లతో వచ్చి ఇండ్లను కూల్చి వేసి పేదలను తీవ్రపదజలంతో తిట్టడం,కొట్టడం అవమాన పర్చడాన్ని చూస్తుంటే పేదలందరికి ఇండ్లు కట్టెంచే బాధ్యత మాదే అన్న బీజేపీ మోడీ ప్రభుత్వం,మరో ప్రక్క ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలి.పేదలపై ఇంత జూలుం చెయ్యడం సిగ్గు చేటు.అవమానం బరించలేని వ్యక్తి ఆత్మ హత్యకు ప్రయత్నించాడని చూస్తుంటే ఫారెస్ట్ శాఖ అధికారులు ఎంత దుర్మార్గంగా వ్యవరిస్తున్నరో అర్దం అవుతుంది.

ఇండ్లు కూల్చి వేసిన ప్రాంతంలోనే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇండ్లు కట్టించి ఇవ్వాలి,ఫారెస్ట్ శాఖ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఎం డిమాండ్ చేస్తుంది.లేకుంటే బాధితుల తరుపున సీపీఎం అధ్వర్యంలో పోరాటం చెయ్యడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో సంకే రవి సిపిఎం మంచిర్యాల జిల్లా కార్యదర్శి,కనికరం అశోక్ మండల కార్యదర్శి,దుంపల రంజిత్ కుమార్ సిపిఎం మంచిర్యాల కమిటీసభ్యులు ,మండల నాయకులు కొండ గొర్ల లింగన్న,దాసండ్ల రాజన్న,అంబటి లక్ష్మన్,ఆత్రం రాజు,రాజవ్వ,మౌనిక, టేకం రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు విజయవంతం చేయండి: జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి






కడప- ఫిబ్రవరి,21(భారత శక్తి ):ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ ఏర్పాట్లతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ లోని బోర్డు మీటింగ్ హాల్ నందు ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షల నిర్వహణ, ఏర్పాట్ల పై సంబంధిత లైజన్ అధికారులతో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఈ నెల 23వ తేదీ న జరుగనున్న ఏపీపీఎస్సీ గ్రూప్-2 సర్వీసెస్ మెయిన్ పరీక్షలు ప్రశాంత వాతావరణంలో, పకడ్బందీ ఏర్పాట్లతో అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని అన్నారు. పరీక్షలు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పార్ట్-1 సెషన్, మద్యాహ్నం 3.00 గంటల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు పార్ట్-2 సెషన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 13 పరీక్షా కేంద్రాలలో రెండు సెషన్స్ లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ పరీక్ష కేంద్రాలకు ఉదయం 8.30 గంటల నుండి 9.45 గంటల వరకు, 1.30 గంటల నుండి 2.45 గంటల వరకు మాత్రమే పరీక్షా కేంద్రంలోకి అనుమతించవాలెనన్నారు. పరీక్షా కేంద్రాలలో ఎలాంటి మాల్ ప్రాక్టీసు కార్యకలాపాలకు తావు లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. లైజన్ ఆఫీసర్లు, చీఫ్ సూపర్ వైజర్లు, పోలీస్ యంత్రాంగం సమన్వయంతో పనిచేసి పరీక్షలు సజావుగా, ఎలాంటి అక్రమాలకు తావ్వివకుండా జరిగేలా చూడాలని అన్నారు. పోలీస్ శాఖ ప్రతి పరీక్షా కేంద్రంలో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పరీక్షా కేంద్రంలో త్రాగు నీటి వసతి, మరుగుదొడ్లు, అంతరాయలేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని, పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు.కలెక్టర్ కార్యాలయం నందు గ్రూప్-2 మెయిన్ పరీక్షలకు సంబంధించి హెల్ప్ డెస్క్ 08562-246344 గల నంబరు 21-02-2025 నుండి 23-02-2025 వరకు కార్యాలయ సమయం ప్రకారం పరీక్షకు హాజరగు అభ్యర్థుల సహాయారార్థం ఏర్పాటు చేయవలసిందిగా తెలిపారు.

జిల్లాలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాలు:

కె ఎల్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ఫర్ ఉమెన్, బిసైడ్ కె ఎస్ ఆర్ ఎం కాలేజ్, కృష్ణాపురం, తాడిగొట్ల, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005.గవర్నమెంట్ కాలేజ్ ఫర్ మెన్(ఏ) (ఆర్ట్స్ కాలేజ్), బిసైడ్ న్యూ కలెక్టర్ ఆఫీస్, రిమ్స్ రోడ్, కడప వైఎస్ఆర్ జిల్లా- 516004. కె ఎస్ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ ( ఆటోనమాస్), కృష్ణాపురం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005. అన్నమయ్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, బిహైన్డ్ ఆర్టీవో ఆఫీస్, ఊటుకూరు పోస్ట్, చింతకొమ్మదిన్నె విల్లేజ్ %ఉ% మండలం, వైఎస్ఆర్ జిల్లా- 516003. గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్, నియర్ హెడ్ పోస్ట్ ఆఫీస్, కడప, వైఎస్ఆర్ జిల్లా- 516001. శ్రీ వెంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (%వాఎ×ూ%), పులివెందుల రోడ్, కృష్ణాపురం, నియర్ పెట్రోల్ బంక్ బ్యాక్ సైడ్ ఆఫ్ %ఖూ=వీ%, తాడిగొట్ల గ్రామం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516004.

శ్రీహరి డిగ్రీ కాలేజ్, నియర్ తాలూకా పోలీస్ స్టేషన్, బాలాజీ నగర్, కడప, వైఎస్ ఆర్ జిల్లా - 516003.

శ్రీవెంకటేశ్వర కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నియర్ ఎస్ వి డిగ్రీ కాలేజ్, బాలాజీ నగర్, కడప, వైఎస్ ఆర్ జిల్లా - 516003. నారాయణ జూనియర్ కాలేజ్, డోర్ నెం. 2/714-18, హరి టవర్స్, నాగరాజు పేట, ఆఫీసర్స్ క్లబ్ ఎదురుగా, నియర్ కోటిరెడ్డి సిర్కిల్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001. ఎస్ కె ఆర్ అండ్ ఎస్ కె ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, నియర్ సన్ రైజ్ హాస్పిటల్, నాగరాజు పేట, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001.

నాగార్జున డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, డోర్ నెం. 39/622-68, ఆర్టీసీ బస్ స్టాండ్ ఎదురుగా - ఔట్ గెట్, 13వ వార్డు, అరవింద నగర్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516001. శ్రీ వివేకానంద డిగ్రీ కాలేజ్ ఫర్ ఉమెన్, (ఆటోనోమాస్), నియర్ వై జంక్షన్, పక్కీర్ పల్లి రోడ్, కడప వైఎస్ ఆర్ జిల్లా - 516002.

కె ఓ ఆర్ ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, నియర్ కె.ఎస్. ఆర్. ఎం. జాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్, కృష్ణాపురం, చింతకొమ్మదిన్నె మండలం, కడప వైఎస్ఆర్ జిల్లా- 516005. ఈ సమావేశం లో జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా ఎస్పీ ఇ జి అశోక్ కుమార్, డిఆర్వో విశ్వేశ్వర నాయుడు, ఏపీపీఎస్సీ ప్రత్యేక అధికారులైన పర్యవేక్షకులు కె. శారద, అసిస్టెంట్ సెక్రెటరీ (మానిటోరింగ్) జె. జయంతి, ఎస్వో జె. యశోద, సునీత, జిల్లా అధికారులు, లైజన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడి ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ లొంగుబాటు





హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి21:నిషేదిత సిపిఐ మావోయిస్టు పార్టీ గొత్తికొయ ఏరియా కమిటీ సభ్యురాలు, కేంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయణ రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ కమాండర్ వంజెం కేషా ఆలియాస్ జిన్ని శుక్రవారం వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట లొంగిపోయింది. ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలను వెల్లడిస్తూ ఛత్తీస్‌గడ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా, పామెడ్ మండలం, రాసపల్లి గ్రామానికి చెందిన వంజెం కేషా తండ్రి హిడ్మా కూడా (ప్రస్తుతం ఇతను జ్కైలులోవున్నాడు) మావోయిస్టు పార్టీలో పనిచేసేవాడు. దీనితో కేషా కూడా బాల్యంలో చ్కైతన్య నాట్య మండలి పనిచేయడంతో మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులతో పరిచయాలు కావడంతో 2017లో పామెడ్ లోకల్ స్క్వాడ్ కమాండర్ గొట్టే కమల ద్వారా మావోయిస్టు పార్టీలో చేరిన కేషా రెండు సంవత్సరాలు పాటు పున్నెం జోగ అధ్వర్యంలో చ్కైతన్య నాట్యమండలిలో పనిచేసింది. ఇదే సంవత్సరం కేషాను పార్టీ నాయకత్వం అబుజ్‌మడ్ ప్రాంతానికి బదిలీ చేసి కేంద్ర కమిటీ సభ్యుడు కడారీ సత్యనారయణ రెడ్డికి ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా నియమించింది. 2021 సంవత్సరంలో కేంద్ర మవోయిస్టు నాయకత్వం కేషాను ఏరియా కమిటీ సభ్యురాలిగా నియమించడం జరిగింది. 2022 డిసెంబర్ వరకు ప్రొటెక్షన్ గ్రూప్ సభ్యురాలిగా పనిచేసి కేషా మరో మావోయిస్టు ఏరియా కమిటీ సభ్యుడు రమేష్‌ను (ప్రస్తుతం మహరాష్ట్ర జ్కైలులో వున్నాడు) వివాహం చేసుకోని ఉత్తర బస్తర్ డివిజన్లో కొద్ది కాలం పనిచేసింది. అనంతరం 2024 ఎప్రిల్ మాసంలో తిరిగి కంద్ర కమిటీ సభ్యుడు కడారి సత్యనారయన రెడ్డి ఆలియాస్ కొసా ప్రొటెక్షన్ గ్రూప్ మహిళా కమాండర్ బాధ్యతలు చేపట్టింది.

పార్టీలో పనిచేసిన సమయంలో కొహిలబేడా పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు పార్టీ సభ్యులతో కల్సి పోలీసులపై కాల్పులు జరపడంతో ఒక పోలీస్ అధికారి మరణించగా మరో పోలీస్ అధికారి తీవ్రంగా గాయబడిన సంఘటనతో పాటు, అబుజ్‌మడ్‌లో ప్రాంతంలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో ఒక పోలీస్ అధికారి మరణించాడు. ఈ రెండు సంఘటనల్లో వనజం కేషే నిందితురాలు.

పాల్పడిన నేరాల వివరాలు

:: లొంగుబాటుకు గల కారణాలు::

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యులకు అందిస్తున్న పునరావాస పథకాలకు అకర్షితులుకావడంతో పాటు, ప్రధానంగా తాను సురక్షితంగా లొంగుబాటు అయ్యేందుకు పూర్తి సహయ సహకారాలు అందిస్తామని వరంగల్ కమిషనరేట్ పోలీస్ అధికారులు ఇచ్చిన వాగ్దనంతో పాటు ప్రస్తుతం మావోయిస్టు పార్టీపై ప్రజల్లో వ్యతిరేకత రావడం, ఆరోగ్యం కుడా సహకరించక పోవడంతో కేషా లొంగిపోయిందని. పోలీసుల ఎదుట లొంగిపోయిన వంజెం కేషాపై 4లక్షల రూపాయల ప్రభుత్వ రివార్డు వున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.



# మాజీ ఎమ్మెల్యే నల్లాల ఓదెలు ను పరామర్శించిన చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 21(భారత శక్తి): గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సికింద్రాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు ను చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి శుక్రవారం పరామర్శించారు. అనంతరం నల్లాల ఓదెలు కుమారులు నల్లాల శ్రావణ్ నల్లల క్రాంతి లతో మాట్లాడే వారిలో మనోధైర్యాన్ని నింపారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు: జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

## -ఎమ్మెల్సీ ఎన్నికలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ లు





ఖమ్మం ప్రతినిది (భారత శక్తి ), పిబ్రవరి 21:జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలపై జిల్లాల కలెక్టర్ లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ జారీ, పోలింగ్ కేంద్రాలలో అవసరమైన వసతులు, వెబ్ కాస్టింగ్, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద ఏర్పాటు, పోలీస్ బందోబస్తు, తదితర అంశాలపై రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదీర్ఘంగా చర్చించి జిల్లా కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు.వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ కు 24 పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశామన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో సిబ్బందిని నియమించి అవసరమైన శిక్షణ అందించామని అన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్ లను నేరుగా నల్గొండ తరలించేందుకు ప్రణాళిక సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు.ఎన్నికలకు అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలు అందుబాటులో ఉన్నాయని, పోలింగ్ కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టామని అన్నారు. పోలింగ్ నాడు ప్రతి రెండు గంటలకు రిపోర్ట్ అందించేలా వ్యవస్థ సిద్ధం చేసుకున్నామని కలెక్టర్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న లిఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ మాట్లాడుతూలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల బందోబస్తుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్





తిరుపతి, ఫిబ్రవరి 21,(భారత శక్తి) :సీబీసీ విజయవాడ, పద్మావతి విశ్వవిద్యాలయంతో కలిసి తిరుపతిలో అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమం భాషా వైవిధ్యాన్ని గుర్తించడంతో పాటు భారతీయ జ్ఞాన పరంపరను ప్రోత్సహించడానికి మద్దతుగా నిలిచింది.ఈ సందర్భంగా, పీఐబి, సిబిసిల ఆంధ్రప్రదేశ్ రీజియన్ అదనపు డైరెక్టర్ జనరల్ శ్రీ రాజిందర్ చౌధరి మాట్లాడుతూ, భారతదేశ భాషా వైవిధ్యం "భిన్నత్వం లో ఏకత్వం"కు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను చాటుకునేందుకు వేవ్స్ 2025 సమ్మిట్‌లో భాగంగా జరుగుతున్న క్రియేటివ్ ఛాలెంజెస్‌లో పాల్గొనాలని ఆయన సూచించారు.సామాజిక శాస్త్ర విభాగ డీన్ ప్రొఫెసర్ సి. వాణి మాట్లాడుతూ, విద్యార్థులు తమ మాతృభాషను పరిరక్షించేందుకు, సంస్కృతిని కాపాడేందుకు కథానికలు, రచనలు సృష్టించాలని ప్రోత్సహించారు.కార్యక్రమంలో భాషా పీఠం, తెలుగు విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, కృత్రిమ మేధస్సు పై ప్రత్యక్ష కవితల పోటీ ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వివిధ విభాగాల నుండి 150 మందికి పైగా విద్యార్థులు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.సాంగ్ %డ% డ్రామా డివిజన్‌కు చెందిన కళాకారులు, తెలుగు భాషా సంపదను ప్రతిబింబించే గీతాలను ప్రదర్శించి ప్రేక్షకులను ఆకట్టుకున్నారు."ఏక పేడ్ మా కే నామ్" కార్యక్రమంలో భాగంగా గౌరవనీయ అతిథులు మొక్కలు నాటుతూ పర్యావరణ పరిరక్షణ ప్రాధాన్యతను చాటిచెప్పారు.కార్యక్రమం చివర్లో పోటీ విజేతలకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు, ప్రముఖ అతిథులను శాలువాలు, జ్ఞాపికలు మరియు పుష్పగుచ్ఛాలతో సన్మానించారు. ఈ వేడుక భాషా వైవిధ్యాన్ని, సంస్కృతి పరిరక్షణను బలంగా ప్రోత్సహిస్తూ విజయవంతంగా ముగిసింది.

# రేపటిలోగా బాధితుల ఖాతాల్లోకి లక్ష రూపాయలు జమ చేస్తాం : జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 21: నిర్మల్ జిల్లా శుక్రవారం పెంబి మండలం రాయదారి గ్రామంలో నిన్న(గురువారం) జరిగిన అగ్ని ప్రమాద బాధిత కుటుంబ సభ్యులను అధికారులతో కలిసి ఆమె పరామర్శించారు. బాధితులతో ప్రమాదానికి గురైన ఇండ్ల ప్రదేశాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితులతో కలెక్టర్ మాట్లాడుతూ, అగ్ని ప్రమాద ఘటన దురదృష్టకరమన్నారు. ఈ ఘటనలో 8 ఇండ్లు పూర్తిగా ధ్వంసం అయ్యాయని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. తక్షణ సహాయం కింద రేపటిలోగా బాధితుల ఖాతాల్లోకి లక్ష రూపాయలు జమ చేస్తామని తెలిపారు. వారికి నిత్యవసర సరుకులు, బట్టలను కలెక్టర్ అందజేశారు.

బాధితులు యధాస్థితికి చేరుకునే వరకు వారికి భోజనం అందించాలని, రాత్రి బస చేసేందుకు ఏర్పాట్లను చేయాలన్నారు. బాధితులు నూతన ఇండ్ల కోసం అధికారులకు తమ వివరాలను అందజేయాలన్నారు. నూతన ఇండ్ల మంజూరు కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించామని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్ని రకాల సహాయాన్ని అందిస్తామని తెలిపారు. అగ్ని ప్రమాద శకలాలను వీలైనంత త్వరగా తొలగించేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

అగ్ని ప్రమాద బాధితులు ఎటువంటి ఆందోళన చెందవద్దని, జిల్లా యంత్రాంగం వారికి అండగా ఉంటారని ధైర్యం చెప్పారు. అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాలలో అగ్ని ప్రమాద బాధితులతో కలిసి కలెక్టర్ భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, మండల ప్రత్యేక అధికారి నరసింహ రెడ్డి, డి ఎస్ ఓ కిరణ్ కుమార్, తహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమాకాంత్, అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఆకాశమే హద్దు..

## -సమాజాన్ని మేల్కొల్పేది జర్నలిస్టులు

## -కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి రామచంద్రం



హనుమకొండ ప్రతినిధి(భారత శక్తి)ఫిబ్రవరి21:జర్నలిస్టులకు ఆకాశమే హద్దు అని, లిమిట్స్ ఉండవని,సమాజాన్ని మేల్కొల్పేది జర్నలిస్టులు మాత్రమే అని కాకతీయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి.రామచంద్రం అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం విభాగాధిపతి డాక్టర్ సంగని మల్లేశ్వర్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన ఫ్రెషర్స్ డేకు హాజరయ్యారు.ఈ సందర్భంగా రిజిస్ట్రార్ మాట్లాడుతూ జర్నలిజం విద్యార్థులకు లీడర్షిప్ క్వాలిటీస్ ఉంటాయని సమస్యల మీద ఎప్పటికప్పుడు ముందుంటారని,ఆ సమస్యల పరిష్కారానికి పాటుపడతారని అన్నారు. విద్యార్థులు భాష నైపుణ్యాన్ని పెంపొందించుకున్నప్పుడు వారికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.అబ్బాయిల కంటే అమ్మాయిలకు ఇంకా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని టీవీ మీడియాలో అమ్మాయిలు ఇప్పుడు ఎక్కువగా కనబడుతున్నారని అన్నారు. జర్నలిజం విభాగంలో ఉన్నటువంటి సమస్యల పరిష్కారానికి చొరవ చూపుతానని,అన్ని వసతులు కల్పించే విధంగా కృషి చేస్తానని అన్నారు.కాకతీయ విశ్వవిద్యాలయం కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య టి.మనోహర్ మాట్లాడుతూ విద్యార్థులు రెగ్యులర్ గా క్లాసులకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయి పర్యటనలో వారి అనుభవాలను రంగరించి ఎన్నో మెలుకువలను తెలుసుకునేందుకు విద్యార్థులు కష్టపడితే విద్యార్థులందరూ కూడా త్వరగా సెటిలయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు.సి డి ఓ ఈ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్ మాట్లాడుతూ అన్ని కోర్సుల కంటే జర్నలిజం కోర్స్ ముఖ్యమైనదని,దీని ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ ఎఫ్ సి డైరెక్టర్ ఐలయ్య, కాకతీయ విశ్వవిద్యాలయం కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ మమత,జర్నలిజం విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీకాంత్ యాదవ్, డాక్టర్ సుధాకర్, వెంకటేశ్వర్లు, డాక్టర్ మోటె చిరంజీవి తో పాటు మొదటి, ద్వితీయ సంవత్సర విద్యార్థిని విద్యారులు పాలొన్నారు.




# రివ్యూ: జాబిలమ్మ నీకు అంత కోపమా.. ధనుష్ డైరెక్ట్ చేసిన యూత్‌ఫుల్ మూవీ ఎలా ఉంది?

చిత్రం: జాబిలమ్మ నీకు అంత కోపమాబీ నటీనటులు: పవిష్, అనిఖా సురేంద్రన్, ప్రియా ప్రకాష్ వారియర్, ప్రియాంక అరుళ్ మోహన్, మాథ్యూ థామస్, వెంకటేష్ మేనన్, రబియా ఖాటూన్, రమ్య రంగనాథన్ తదితరులుబీ సంగీతం: జీవీ ప్రకాశ్ కుమార్బీ సినిమాటోగ్రఫీ: లియోన్ బ్రిట్టోబీ రచన, దర్శకత్వం: ధనుష్బీ నిర్మాణ సంస్థలు: వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌కె ప్రొడక్షన్స్బీ విడుదల తేదీ: 21-02-2025

ఓ వైపు కథానాయకుడిగా వరుస సినిమాలతో జోరు చూపిస్తూనే.. మరోవైపు దర్శకుడిగానూ ప్రేక్షకుల్ని మెప్పించే ప్రయత్నం చేస్తున్నారు ధనుష్. గతేడాది 'రాయన్'తో విజయాన్ని అందుకున్న ఆయన.. ఇప్పుడు 'జాబిలమ్మ నీకు అంత కోపమా' అంటూ యువతరం ప్రేమకథతో అలరించేందుకు సిద్ధమయ్యారు. మరి ఈ చిత్ర కథేంటి?(%జీఖుఎఅశ్రీఖుఎఖు చీవవనెబ ాాత్ష్రు ఖశీజ్ఖుఝు =వ-జఱవష%) దీనికి ప్రేక్షకుల నుంచి ఎలాంటి ఫలితం దక్కింది?

కథేంటంటే: ప్రభు (పవిష్) ఓ చెఫ్. నీల (అనికా సురేంద్రన్) అనే అమ్మాయితో ప్రేమలో పడి.. కొన్ని అనుకోని పరిస్థితుల వల్ల ఆమెకు దూరమవుతాడు. ఆ బ్రేకప్ బాధ నుంచి తేరుకునే లోపే ప్రభు తల్లిదండ్రులు అతడికి ప్రీతి (ప్రియా ప్రకాష్ వారియర్)తో పెళ్లి చూపులు ఫిక్స్ చేస్తారు. అయితే ప్రీతి - ప్రభు చిన్నప్పుడు స్కూల్ ఫ్రెండ్స్ కావడంతో పెళ్లి విషయంలో వెంటనే నిర్ణయం తీసుకోలేకపోతారు. కొద్దిరోజులు కలిసి ప్రయాణం చేసి తమ అభిప్రాయాన్ని చెబుతామని పెద్దలకు చెబుతారు. అలా కలిసి ప్రయాణం చేసి... ఒకరికొకరు దగ్గరై పెళ్లికి సిద్ధపడాలనుకుంటున్న తరుణంలో ప్రభుకు అతని మాజీ ప్రేయసి నీల పెళ్లి ఆహ్వానం అందుతుంది. దీంతో తను బాధతో కుంగిపోతాడు. ప్రభు పరిస్థితిని అర్థం చేసుకున్న ప్రీతి ఆ ప్రేమకథ అంతా తెలుసుకుని ఓ నిర్ణయం తీసుకుంటుంది. మరి ఆ నిర్ణయం ఏంటి? అది కథను ఎలా మలుపు తిప్పింది? ప్రభు - నీల మళ్లీ కలిశారా? లేక అతను తన చిన్ననాటి మిత్రురాలు ప్రీతినే చేసుకున్నాడా?అన్నది చిత్రకథ.

ఎలా ఉందంటే: ఇది చాలా సాదాసీదా ప్రేమకథే. దీన్ని రెండు ముక్కల్లో చెబితే అసలిందులో పెద్ద కథేముంది? సంఘర్షణ ఏముంది? అనిపిస్తుంది. అందుకే దర్శకుడు ధనుష్ కూడా 'ఇది చాలా కాజ్యువల్ లవ్‌స్టోరీ' పెద్దగా అంచనాలు పెట్టుకోకండని ట్రైలర్‌తోనే హింట్ ఇచ్చేశాడు. కాకపోతే ఈ కథ చాలా సింపుల్‌గా అనిపించినా.. దాన్ని ఈతరం యువత ఆలోచనలకు తగ్గట్లుగా సరికొత్త ట్రీట్‌మెంట్‌తో తెరపై చూపించిన విధానం.. పాత్రల్ని వినోదభరితంగా తీర్చిదిద్దుకున్న తీరు ఈ మామూలు కథను ఫస్ట్‌క్లాస్ మార్కులతో గట్టెక్కించేలా చేశాయి. ఓ కుర్రాడు ప్రేమలో పడటం.. బ్రేకప్ అవ్వడం.. ఆ బాధ నుంచి తేరుకునేలోపు మరో అమ్మాయితో పెళ్లికి సిద్ధమవ్వడం.. యువతకు బాగా కనెక్ట్ అయ్యే ఫార్ములానే. కథలోని పాత్రలు, వాటి నేపథ్యంతో ఆరంభ సన్నివేశాలు సాగుతాయి. హీరో మాజీ ప్రేయసి నుంచి పెళ్లి కార్డు అందడం కథను మలుపు తిప్పుతుంది. (%జీఖుఎఅశ్రీఖుఎఖు చీవవనెబ ాాత్ష్రు ఖశీజ్ఖుఝు =వజఱవష%) ఆ వెంటనే హీరో బ్రేకప్ ప్రేమకథ తెరపైకి వస్తుంది. ఆయా సన్నివేశాలు రొటీన్‌గానే అనిపిస్తాయి. అయితే ఈ ఇద్దరి పాత్రల మధ్యలో హీరో మిత్రుడు రాజేష్ పాత్రను మలిచిన విధానం.. అతను చేసే అల్లరి.. బుజ్జి అంటూ ఒకరిపై ఒకరు అతిగా ప్రేమ చూపించుకునే రవి (వెంకటేశ్ మేనన్), శ్రేయా (రబీనా ఖాటూన్)ల క్రింజ్ లవ్‌స్టోరీ కథను వినోదభరితంగా ముందుకు తీసుకెళ్తాయి. నీల తండ్రి తమ ప్రేమకు ఎందుకు అడ్డు చెబుతున్నాడన్న కారణం తెలిశాక హీరో తీసుకునే నిర్ణయం హత్తుకుంటుంది. ఈ క్రమంలో వచ్చే విరామ సన్నివేశాలు ద్వితీయార్థంపై అంచనాలు పెంచేలా చేస్తాయి.

ఇక్కడి నుంచి కథ పూర్తిగా గోవాకు షిఫ్ట్ అవుతుంది. నీల పెళ్లి చూసేందుకు ప్రభు తన మిత్రుడితో కలిసి గోవాకు వెళ్లడం.. అక్కడ వారికి ఎదురయ్యే అనుభవాలతో ద్వితీయార్థం వినోదాత్మకంగా ఉంటుంది. నిజానికి ఇలా ఓ ప్రేమికుడు తన మాజీ ప్రేయసి పెళ్లికి వెళ్లాడంటే ఆమె మనసు మార్చి తనని పెళ్లి చేసుకుంటాడని అనుకుంటారు. కాకపోతే ఇక్కడే ధనుష్ ఓ తెలివైన ఆలోచన చేశాడు. వెడ్డింగ్ ప్లానర్ అంజలి (రమ్య రంగనాథన్) కోణం నుంచి ప్రభుపై వన్‌సైడ్ లవ్‌ట్రాక్ నడపడం.. రాజేష్ - శ్రేయా - రవిల మధ్య ఓ కన్ఫ్యూజన్ ట్రయాంగిల్ లవ్‌స్టోరీ సెట్ చేయడం ద్వారా ప్రేక్షకుల్ని నాన్‌స్టాప్‌గా నవ్వించే ప్రయత్నం చేశారు. ఆయా సన్నివేశాలు ఓవైపు నవ్వులు పంచుతూనే మరోవైపు మనసుల్ని హత్తుకుంటాయి. అయితే సెకండ్ పార్ట్ కోసమన్నట్లుగా ఈ ప్రేమకథను అసంపూర్ణంగా ముగించిన తీరు ప్రేక్షకుల్ని అంత సంతృప్తిపరచకపోవచ్చు.

ఎవరెలా చేశారంటే: ధనుష్ మేనల్లుడు పవిష్ ఈ కథతో హీరోగా పరిచయమయ్యాడు. నటనలో ఎక్కువగా ధనుష్ ఛాయలు కనిపించాయి. నీలగా అనికా సురేంద్రన్ క్యూట్‌గా కనిపించింది. పవిష్‌తో తన కెమిస్ట్రీ ఆకట్టుకుంటుంది. హీరో మిత్రుడు రాజేష్ పాత్రలో మాథ్యూ థామస్ అదరగట్టేశాడు. సినిమాలో తను కనిపించిన ప్రతి సన్నివేశం నవ్వులు పూయించింది. వెంకటేశ్ మేనన్, రబీనాల క్రింజ్ లవ్‌స్టోరీ ఈతరం యువతకు బాగా కనెక్ట్ అవుతుంది. (%జీఖుఎఅశ్రీఖుఎఖు చీవవనెబ ాాత్ష్రు ఖశీజ్ఖుఝు =వ-జఱవష%) ప్రియాంక అరుళ్ మోహన్ చేసిన ప్రత్యేక గీతం 'గోల్డెన్ స్పారో' అందర్నీ ఆకట్టుకుంటుంది. న్యూఏజ్, యూత్ పల్స్‌ను పట్టుకోవడంలో ధనుష్ పైచేయి సాధించారు. ఓ మామూలు ప్రేమకథను తనదైన డిఫరెంట్ ట్రీట్‌మెంట్‌తో ప్రత్యేకమైన స్క్రిప్ట్‌గా మార్చేశారు. జీవీ ప్రకాష్ సంగీతంలో 'గోల్డెన్ స్పారో' ఒక్కటే మెరుపు.

# ఇంటి రుణం పదేళ్లలో తీర్చేద్దాం..



సొంతిల్లు కోసం రుణం తీసుకొని, దాదాపు 25 ఏళ్లపాటు చెల్లిస్తూనే ఉండాలి. దీనివల్ల వడ్డీ భారం పెరుగుతుంది. ఇతర ఆర్థిక లక్ష్యాలు నెరవేర్చుకునేందుకు ఇబ్బందులు ఏర్పడతాయి. ఈ నేపథ్యంలో తీసుకున్న రుణాన్ని వీలైనంత తొందరగా తీర్చేందుకు కొన్ని సూత్రాలు పాటిస్తే చాలు..ఏటా మీ సంపాదన పెరుగుతుంది. దీనికి తగ్గట్లు ఇతర వ్యయాలను పెంచుకుంటారు చాలామంది. దీనికి బదులుగా మీ గృహరుణ వాయిదా మొత్తాన్ని ఏటా 10 శాతం చొప్పున వాయిదా (ఈఎంఐ)ను పెంచుకుంటూ వెళ్లేందుకు

ప్రయత్నించండి. దీనివల్ల 25 ఏళ్ల కాలానికి తీసుకున్న రుణం.. 10 ఏళ్లలోనే తీరిపోతుంది.

రుణాన్ని 13 ఏళ్లలో తీర్చాలనుకుంటున్నారా? నెలవారీ వాయిదాను ఏటా 5 శాతం వరకూ పెంచుకుంటూ వెళ్లండి. ఇలా చేయడం వల్ల మీకు ఖర్చుల విషయంలోనూ పెద్దగా ఇబ్బంది ఉండకపోవచ్చు. అదే సమయంలో రుణంపై వడ్డీ భారమూ తగ్గుతుంది.ఏటా ఒక ఈఎంఐని అధికంగా చెల్లించారనుకోండి. 25 ఏళ్ల రుణం 20 ఏళ్లలోనే తీరుతుంది.

వడ్డీ రేట్లు తరచూ మారుతుంటాయి. ఈ క్రమంలో మీ వ్యవధి పెరుగుతూ, తగ్గుతూ ఉంటుంది. దీన్ని చూసి ఆందోళన అక్కర్లేదు.ఒకవేళ ఇతర బ్యాంకు తక్కువ వడ్డీ రేటుకు రుణం ఇస్తుంటే, దానికి మారేందుకు ప్రయత్నించవచ్చు. ఇలాంటప్పుడు వడ్డీ రేటుతోపాటు, ఇతర ఖర్చులనూ పరిశీలించాలి.

ఏ సమయంలోనూ మీ సంపాదనలో 50 శాతానికి మించి ఇంటి రుణ వాయిదా ఉండకుండా చూసుకోండి.

# ఆదాయపు పన్ను ఫారం-16 లేకున్నా రిటర్నులు

పన్ను వర్తించే ఆదాయం ఉండి, మూలం వద్ద పన్ను కోత (టీడీఎస్) విధించినప్పుడు తప్పనిసరిగా ఆదాయపు పన్ను రిటర్నులు సమర్పించాలి. కొన్నిసార్లు పన్ను వర్తించే ఆదాయం లేకపోవచ్చు. కానీ, భవిష్యత్తు అవసరాల కోసం రిటర్నులు దాఖలు చేయాల్సిన అవసరం ఉంటుంది. కొంతమంది వేతనం ద్వారా ఆదాయాన్ని ఆర్జిస్తున్నప్పటికీ, ఫారం-16 ఉండకపోవచ్చు. మరి, ఇలాంటప్పుడు రిటర్నులు దాఖలు చేయడం ఎలా?




తెలుసుకుందాం...

గత ఆర్థిక సంవత్సరానికి (2023-24)గాను ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేయడానికి (అసెస్‌మెంట్ ఇయర్ 2024-25) జులై 31తో గడువు ముగియనుంది. ఇప్పటికీ రిటర్నులు దాఖలు చేయని వారు సాధ్యమైనంత త్వరగా ఈ ప్రక్రియను పూర్తి చేయాలి. రిటర్నులను సమర్పించేందుకు ఫారం-16 లేకపోయినా చింతించాల్సిన అవసరం లేదు. ఇతర ఆధారాలు, అందుబాటులో ఉన్న సమాచారాన్ని ఉపయోగించుకొని, మీరు రిటర్నులను ఫైల్ చేయొచ్చు.

బ్యాంకు ఖాతా వివరాలు, జీతం రశీదులు, వడ్డీ సర్టిఫికెట్లు, ఇతర మార్గాల్లో వచ్చిన ఆదాయానికి సంబంధించిన పత్రాలు సేకరించి, వాటి ఆధారంగా ఐటీఆర్ సమర్పించే అవకాశం ఉంది.

పన్ను చెల్లింపుదారులకు వివిధ మార్గాల్లో ఆదాయ వనరులు ఉంటాయన్నది ఇక్కడ గుర్తుంచుకోవాల్సిన విషయం. సాధారణంగా..

జీతం: మీ ఆదాయాన్ని లెక్కించేందుకు మీరు నెలవారీ పొందిన జీతం వివరాలను పరిశీలించండి.

వడ్డీ: మీ పొదుపు ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, ఇతర పెట్టుబడులపై వచ్చిన వడ్డీ ఆదాయాలను లెక్కలోకి తీసుకోవాలి.

ఇంటి అద్దె: అద్దెకు ఇచ్చిన ఆస్తి నుంచి వచ్చిన మొత్తాన్ని మీ మొత్తం ఆదాయానికి జోడించాల్సి ఉంటుంది.

ఇతర వనరులు: పైన పేర్కొన్న వనరుల నుంచి కాకుండా, ఇతర ఆదాయాలను పరిగణనలోకి తీసుకోవాలి. ఇవన్నీ కలిపితే గత ఆర్థిక సంవత్సరంలో మీరు అందుకున్న మొత్తం డబ్బు లెక్క తేలుతుంది.

వార్షిక సమాచార నివేదికతో..

ఆదాయపు పన్ను పోర్టల్‌లోకి లాగిన్ కావడం ద్వారా ఫారం-26ఏఎస్, వార్షిక సమాచార నివేదిక (ఏఐఎస్)లను తీసుకోవాలి. వీటిలో మీకు వివిధ మార్గాల నుంచి వచ్చిన ఆదాయాల గురించి వివరాలు కనిపిస్తాయి. ఈ ఆధారాలతోనూ రిటర్నులు సమర్పించేందుకు వీలవుతుంది.

పన్ను కోత ఉంటే..

యాజమాన్యం మీ వేతనం నుంచి మూలం వద్ద పన్ను కోత (టీడీఎస్) విధిస్తే, ఆదాయపు పన్ను చట్టం ప్రకారం కచ్చితంగా ఫారం-16 జారీ చేస్తుంది. కొన్నిసార్లు ఆదాయం ఉన్నప్పటికీ, టీడీఎస్ ఉండకపోవచ్చు. ఇలాంటప్పుడు యాజమాన్యం కొన్నిసార్లు ఈ పత్రాన్ని ఇవ్వకపోవచ్చు. ఇలాంటప్పుడు పైన పేర్కొన్న ప్రకారం లెక్కలు వేసుకోవాలి.

ఎందుకు దాఖలు చేయాలి?

ఆదాయపు పన్ను రిటర్నులకు చట్టపరమైన విలువ ఉంటుంది. అంటే, మీ ఆదాయానికి అధికారిక గుర్తింపు ఉంటుంది.

రుణాల కోసం దరఖాస్తు చేసుకున్నప్పుడు, మీ ఆదాయ ధ్రువీకరణకు ఉపయోగ పడుతుంది.

మూలధన నష్టాలను రానున్న ఆర్థిక సంవత్సరంలో సర్దుబాటు చేసుకోవచ్చు.

మూలం వద్ద పన్ను కోత (టీడీఎస్) ఉండి, రిఫండుకు అర్హత ఉన్నప్పుడు రిటర్నులు దాఖలు చేసి, దాన్ని పొందవచ్చు.

కొన్ని దేశాలకు వెళ్లాలి అనుకున్నప్పుడు వీసా సులభంగా వచ్చేందుకు ఐటీఆర్ తోడ్పడుతుంది.

గమనిక: ఈనాడు.నెట్‌లో కనిపించే వ్యాపార ప్రకటనలు వివిధ దేశాల్లోని వ్యాపారస్తులు, సంస్థల నుంచి వస్తాయి. కొన్ని ప్రకటనలు పాఠకుల అభిరుచిననుసరించి కృత్రిమ మేధస్సుతో పంపబడతాయి. పాఠకులు తగిన జాగ్రత్త వహించి, ఉత్పత్తులు లేదా సేవల గురించి సముచిత విచారణ చేసి కొనుగోలు చేయాలి. ఆయా ఉత్పత్తులు / సేవల నాణ్యత లేదా లోపాలకు ఈనాడు యాజమాన్యం బాధ్యత వహించదు. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకి తావు లేదు.

# ఐటీఆర్ దాఖలు గడువు పొడిగింపు లేనట్లేనా?




ఆదాయపు పన్ను రిటర్నుల దాఖలు సమయం జులై 31తో ముగియనుంది. గడువు పెంచే అవకాశాలు ఈసారి తక్కువేనని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇటీవలి వరకు ఐటీ పోర్టల్‌లో ( సాంకేతిక సమస్యలు ఉన్నాయంటూ పన్ను చెల్లింపుదారులు ఫిర్యాదులు చేసిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో గడువు పెంచక తప్పదనే విశ్లేషణలు వెలువడ్డాయి. కానీ, ఈ సమస్యను పరిష్కరించడానికి కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు స్వయంగా రంగంలోకి దిగింది. ఎలాంటి లోపాలు, జాప్యం లేకుండా తగిన చర్యలు తీసుకుంది. దీంతో బుధవారం నుంచి ఐటీ పోర్టల్ వేగంగా ఉన్నట్లు పలువురు వెల్లడించారు.

టీడీఎస్ జనరేషన్, ఫారమ్-16 సర్టిఫికెట్ సహా ఇతరత్రా సమస్యలన్నింటినీ పరిష్కరించినట్లు సీబీడీటీ వర్గాలు తెలిపాయి. దీంతో పోర్టల్ వేగంగా పనిచేస్తుందని వెల్లడించాయి. బుధవారం ఒక్కరోజే దాదాపు 28 లక్షల మంది రిటర్నులు దాఖలు చేసినట్లు పేర్కొన్నాయి. ఎక్కడా జాప్యం చోటుచేసుకున్న దాఖలాలు వెలుగులోకి రాలేదని తెలిపాయి. ఒక గంటకు దాఖలయ్యే రిటర్నుల సంఖ్య జీవనకాల గరిష్ఠానికి చేరినట్లు వెల్లడించాయి. గడువు ముగిసేవరకు కూడా ఇదే వేగంతో పోర్టల్ పనిచేస్తుందని ధీమా వ్యక్తం చేశాయి. ఈ పరిణామాల నేపథ్యంలో గడువు పొడిగించాల్సిన అవసరం తలెత్తకపోవచ్చునని ఐటీ వర్గాలు పేర్కొంటున్నాయి.

ఆదాయపు పన్ను ఫారం-16 లేకున్నా రిటర్నులు

జులై 22 నాటికి 4 కోట్ల ఐటీఆర్‌లు దాఖలైనట్లు అధికారిక వివరాలు వెల్లడిస్తున్నాయి. క్రితం ఏడాది ఈ సంఖ్య జులై 24 నాటికి నమోదైంది. జులై 23న ఒక్కరోజే 22 లక్షల ఐటీఆర్‌లను సమర్పించినట్లు సీబీడీటీ ఛైర్మన్ వెల్లడించారు. మరోవైపు ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్‌లోని వివరాల ప్రకారం.. పన్ను చెల్లింపుదారుల్లో ఎవరికైనా సమస్యలు తలెత్తితే 1800 103 0025 లేదా 1800 419 0025 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయొచ్చు.

# పసిడి బాండ్లు ఇక జారీ కావా?

పసిడి లోహాన్ని కొనే బదులు, డిజిటల్ పద్ధతిలో బంగారంపై పెట్టుబడులు పెట్టించి, దానిపై ప్రతిఫలం కూడా అందించేలా ప్రభుత్వం తీసుకొచ్చిన పసడి




బాండ్లు ఇకపై జారీ కావనే అభిప్రాయాన్ని కొన్ని వర్గాలు వ్యక్తం చేస్తున్నాయి. 2024-25 బడ్జెట్‌లో పసిడి, వెండిపై కస్టమ్స్ సుంకాన్ని 15% నుంచి 6 శాతానికి ప్రభుత్వం తగ్గించడమే ఈ అనుమానానికి కారణం. కస్టమ్స్ తగ్గాక, పసిడి ధర గత 3 రోజుల్లో కిలోకు దాదాపు రూ.7 లక్షల (10 గ్రాములకు రూ.7,000) మేర తగ్గడమే ఇందుకు నేపథ్యం.

ధర పెరుగుతున్నప్పుడు సార్వభౌమ పసిడి బాండ్ల పై పెట్టుబడులు పెట్టేందుకు మదుపర్లు ఆసక్తి చూపుతారు కానీ, తగ్గినప్పుడు వీటిపై ఆసక్తి ఉండదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. బడ్జెట్ రోజున ఎస్‌జీబీ ధర ఎన్ఎస్ఈలో 2-5% తగ్గడం గమనార్హం.

తొలిసారి పెట్టుబడి పెట్టిన వారికి రిడెంపన్స్ వచ్చే నెలలోనే..

ఎస్‌జీబీ పథకం 2016-17-సిరీస్ 1లో పాల్గొన్న పెట్టుబడిదార్లు, వాటిని రిడెమ్షన్ చేసుకునేందుకు గడువు ఆగస్టు తొలి వారమే. ఎస్‌జీబీ 2016-17 సిరీస్ 1 జారీ ధర రూ.3,119. దీనికి వార్షిక వడ్డీ రేటు 2.75%.. వచ్చే నెల రిడెమ్షన్ చేసుకునే సమయంలో, బాండ్ ధరను గడువు చివరి తేదీకి ముందు మూడు పనిదినాల్లో పసిడి సగటు ముగింపు ధర(999 స్వచ్ఛత) ఆధారంగా లెక్కిస్తారు. ఇండియన్ బులియన్ అండ్ జువెలర్స్ అసోసియేషన్ లిమిటెడ్ ధరలను ఇందుకు ప్రామాణికంగా తీసుకుంటారు. పెట్టుబడిదార్లు బాండ్లను మెచ్యూరిటీ తేదీన నగదీకరించుకుంటారు.

'ఈ బాండ్లపై ఏటా 9-11% ప్రతిఫలంతో పాటు వడ్డీ కూడా లభిస్తున్నట్లు' సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు పేర్కొన్నారు.

ఈ ఏడాది ఫిబ్రవరి నుంచి పసిడి బాండ్లు జారీ చేయడం లేదు. 2012-13 నుంచి పసిడిపై దిగుమతి సుంకాన్ని పెంచుకుంటూ వెళ్లారు. అప్పట్లో 2% సుంకం ఉండగా.. దాన్ని దశల వారీగా 15 శాతానికి చేర్చారు. కరెంట్ ఖాతా లోటుకు పగ్గాలేయడం ఇందుకు కారణంగా అప్పట్లో చెప్పారు. ఉద్యోగ సృష్టికి ఈ రంగం ప్రధానమైందని, కరెంటు ఖాతాలోటు కూడా తగ్గినందున పసిడిపై కస్టమ్స్ తగ్గిస్తున్నట్లు ప్రభుత్వం ఇప్పుడు పేర్కొంటోంది.

గురువారం కూడా మేలిమి బంగారం ధర 10 గ్రాములకు రూ.1000 తగ్గి రూ.70,100కు, వెండి కిలో రూ.2,000 తగ్గి రూ.84,000కు పరిమితమైంది.

# పబ్లిక్ ఇష్యూకు స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ

హైదరాబాద్: హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తున్న స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ త్వరలో ఐపీఓ (తొలి పబ్లిక్ ఆఫర్) కు రానుంది. ఇందుకోసం మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ వద్ద ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. రూ.10 ముఖ విలువ గల షేర్ల కొత్తగా జారీ చేయడం ద్వారా రూ.250 కోట్లు సమీకరించనున్నారు. సంస్థ ప్రమోటర్లు ఆఫర్ ఫర్ సేల్ పద్ధతిలో 1,84,44,000 ఈక్విటీ షేర్లు విక్రయిస్తారు. నాగేశ్వరరావు కందుల, కందుల కృష్ణవేణి, కందుల రామకృష్ణ, కాట్రగడ్డ వెంకట రమణి, కాట్రగడ్డ వెంకట శివ ప్రసాద్.. తదితరులు ఈ సంస్థ ప్రమోటర్లలో ఉన్నారు. ఇష్యూ తర్వాత షేర్లను బీఎస్ఈ, ఎన్ఎస్ఈలలో నమోదు చేస్తారు.

హైదరాబాద్ పరిసరాల్లో ప్లాంట్లు: స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్‌కు హైదరాబాద్ శివార్లలోని బహదూర్‌పల్లి, జీడిమెట్ల, గడ్డపోచారం, నవాబ్‌పేట, జిన్నారం వద్ద యూనిట్లు ఉన్నాయి. ఫార్మా కంపెనీలకు ఈ సంస్థ గ్లాస్ లైనింగ్ పరికరాలు, ప్రత్యేక ఇంజినీరింగ్ ఉపకరణాలు, అత్యంత సంక్లిష్ట విడిభాగాలు సరఫరా చేస్తోంది. ఆదాయాల పరంగా మనదేశంలోని ప్రాసెస్ ఎక్విప్‌మెంట్ తయారీదార్లలో అగ్రగామి-3 సంస్థల్లో ఒకటిగా ఉంది. స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీకి జపాన్‌కు చెందిన అసాహి గ్లాస్‌ప్లాంట్ ఇంక్. అనే సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్యం ఉంది. జపాన్‌కే చెందిన జీఎల్ హక్కో అనే సంస్థ నుంచి, గ్లాస్ లైనింగ్ ఉత్పత్తులకు అవసరమైన ప్రత్యేక గ్లాస్‌ను సేకరిస్తోంది. వాక్యూమ్ పంపులు తయారు చేసేందుకు హెచ్‌హెచ్‌వీ పంప్స్‌తో ఒప్పందం కుదుర్చుకుంది.

2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈ సంస్థ రూ.543.66 కోట్ల ఆదాయాన్ని, రూ.60 కోట్ల నికరలాభాన్ని ఆర్జించింది.

# ప్రపంచంలోని గొప్ప ప్రదేశాల్లో హైదరాబాద్ 'మనం చాక్లెట్'

ప్రతిష్ఠాత్మక టైమ్ మ్యాగజైన్ 2024కి గానూ 'ప్రపంచంలోని గొప్ప ప్రదేశాల' జాబితాను ప్రచురించింది. ఆయా రంగాలతో పాటు ప్రపంచంలో ప్రత్యేకంగా నిలిచే 100 అసాధారణ సంస్థలను ఇందులో పొందుపర్చింది. హోటళ్లు, క్రూజ్‌లు, రెస్టారంట్లు, పర్యటక స్థలాలు, మ్యూజియంలు, పార్కులను పరిగణనలోకి తీసుకున్నారు. ఈ జాబితాలో రెండు భారతీయ గమ్యస్థానాలు కూడా ఉండడం విశేషం. అది 1.హైదరాబాద్‌లోని మనం చాక్లెట్, 2. హిమాచల్ ప్రదేశ్‌లోని నార్.. టైమ్ మ్యాగజైన్ గుర్తించిన రెండు భారతీయ ప్రదేశాలు. ఈ రెండూ వివిధ మార్గాల్లో స్వదేశీ పదార్థాలకు అంతర్జాతీయ గుర్తింపును తీసుకొచ్చే లక్ష్యంతో పనిచేస్తున్నాయని టైమ్ పేర్కొంది. మనం చాక్లెట్ కారా?నా..

భారత్‌లో పండించిన కోకోతో చాక్లెట్ల తయారీకి 'మనం చాక్లెట్' ప్రసిద్ధి పొందింది. హైదరాబాద్‌లోని బంజారాహిల్స్ ఏరియాలో ఉన్న ఈ సంస్థ ఉత్పత్తులకు ఇప్పటికే పలు అంతర్జాతీయ అవార్డులు వచ్చాయి. 2023 ఆగస్టులో మనం చాక్లెట్ కారా?నాను ముప్పల చైతన్య స్థాపించారు. మనం చాక్లెట్ గురించి వర్ణిస్తూ టైమ్ మ్యాగజైన్‌లో సారాఖాన్ ఇలా రాసుకొచ్చారు.

"హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో రద్దీగా ఉండే రోడ్డుపై ముప్పల చాక్లెట్ ఫ్యాక్టరీని ఏర్పాటుచేశారు. దీని లోపల, గోడలపై చాయ్ బిస్కెట్, పిస్తా ఫడ్జ్ వంటి రుచులలో అందంగా ప్యాక్ చేసిన బార్‌లను ఉంచారు. అలాగే కరివేపాకు షార్ట్‌బ్రెడ్ బిస్కెట్లు, బాదం ప్రలైన్‌ను అందులో అందంగా పొందుపర్చారు. సందర్శకుల ముందే క్రోసెంట్‌లను కాలుస్తుంటారు. కొబ్బరి మాకరోన్‌లను పేర్చుతుంటారు. చక్కరకేళి అరటిపండ్లతో చేసిన మృదువైన క్రీమ్‌ను కోన్‌లలో నింపుతుంటారు. కింద అద్దపు గోడలతో ఏర్పాటుచేసిన కెఫేలో కోకో చెట్టు చుట్టూ టేబుళ్లపై తియ్యటి తినుబండారాలను వడ్డిస్తుంటారు" అని వివరించారు.

# ఆ లోటును పూరిస్తూ.. వచ్చేశాడు ఐసీసీ స్టార్




## భారత్ - పాక్ పోరు.. ఈ ఐదు వివాదాలు తెలుసా?

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ లో భారత్ విజయంతో బోణీ కొట్టగా.. పాకిస్థాన్ ఓటమితో ఆరంభించింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన పాక్‌కు కివీస్ చేతిలో పరాభవం ఎదురైంది. అలాగే ఓపెనర్ ఫకర్ జమాన్ గాయం కారణంగా దూరం కావడం ఆ జట్టుకు మరో దెబ్బ. ఇలాంటి పరిస్థితుల్లో టీమ్ఇండియాను ఢీకొట్టేందుకు పాక్ సిద్ధమవుతోంది. ఆదివారం భారత్ - పాక్ %)మ్యాచ్ జరగనుంది. దాయాదుల పోరంటే సర్వత్రా ఆసక్తి ఉంటుందని తెలుసు కదా. ఇప్పటి వరకు చాలా మ్యాచుల్లో ఇరు జట్లు తలపడగా.. వివాదస్పదంగా మారిన సందర్భాలూ ఉన్నాయి. వాటిల్లో కొన్నింటి గురించి తెలుసుకుందాం..

జావెద్ మియాందాద్ - కిరణ్ మోరె: వన్డే ప్రపంచ కప్ 1992లో భారత్ - పాకిస్థాన్ తలపడ్డాయి. వికెట్ల వెనుక టీమ్ఇండియా కీపర్ కిరణ్ మోరె మాట్లాడుతుంటే జావెద్ మియాందాద్‌కు ఆగ్రహం వచ్చింది. కిరణ్‌తో జావెద్ ఏదో వ్యాఖ్యలు చేశాడు. ఆ తర్వాత కిరణ్ మోరెను అనుకరిస్తూ కంగారూల మాదిరి జావెద్ మియాందాద్ వ్యవహరించిన తీరు భారత సారథి అజారుద్దీన్‌కు కోపం తెప్పించింది.

వెంకటేశ్ ప్రసాద్‌పై స్లెడ్జింగ్: బౌలర్‌పై స్లెడ్జింగ్ చేస్తే ఎంతటి ప్రమాదకరమో 1996 వన్డే ప్రపంచ కప్‌లో పాక్‌కు తెలుసొచ్చింది. అప్పటి వరకు దూకుడుగా సాగుతున్న ఇన్నింగ్స్‌కు తెరపడేలా చేసింది. భారత బౌలర్ వెంకటేశ్ ప్రసాద్ బౌలింగ్‌లో పాక్ బ్యాటర్ ఆమిర్ సోహైల్ బౌండరీ కొట్టాడు. తన షాట్‌ను చూపిస్తూ వెంకటేశ్‌పై సోహైల్ స్లెడ్జింగ్ చేశాడు. అయితే, ఆ తర్వాత బంతికే సోహైల్‌ను ఔట్ చేసిన ప్రసాద్ పాక్‌కు షాక్ ఇచ్చాడు.

ఇంజమామ్‌ను 'ఆలూ' అంటూ: సాధారణంగా పాక్ మాజీ కెప్టెన్ ఇంజామమ్ ఉల్ హక్ మైదానంలో కాస్త కూల్‌గానే ఉంటాడు. అయితే, 1997లో జరిగిన ఓ మ్యాచ్ సమయంలో ఇంజామామ్‌కు కోపం వచ్చింది. దానికి కారణం ఓ అభిమాని పదేపదే.. లావుగా ఉండే ఇంజమామ్‌ను టార్గెట్ చేస్తూ చేసిన వ్యాఖ్యలే. బౌండరీ లైన్ వద్ద ఫీల్డింగ్ చేస్తుండగా.. ఆలూ అంటూ ఓ ఫ్యాన్ అరిచాడు. అదంతా మైక్రోఫోన్లలో రికార్డైంది. దీంతో వెంటనే డ్రెస్సింగ్ రూమ్ వైపు చూసి.. బ్యాట్‌ను తెప్పించాడు. ప్రేక్షకుల దిశగా చూసి ఇప్పుడు అనండంటూ బ్యాట్‌ను చూపించాడు. సెక్యూరిటీ సిబ్బంది వచ్చి పరిస్థితిని చక్కదిద్దారు. అతడిని ఐసీసీ మందలించింది. అయితే, వ్యక్తిగత దూషణలకు దిగడంతోనే అలా ప్రవర్తించినట్లు ఆ తర్వాత ఇంజమామ్ వెల్లడించాడు.

గంభీర్ - షాహిద్ అఫ్రిది వాగ్వాదం: భారత ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ క్రికెటర్‌గా చాలా దూకుడుగా ఉండేవాడు. పాకిస్థాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది ప్రవర్తనా ఇలానే ఉంటుంది. 2007లో మ్యాచ్ సమయంలో అఫ్రిది బౌలింగ్‌లో గంభీర్ బౌండరీ కొట్టాడు. దీంతో వీరిద్దరి మధ్య స్వల్పంగా మాటల యుద్ధం మొదలైంది. ఇద్దరూ వెనక్కి తగ్గకపోవడంతో వాగ్వాదం కాస్త పెద్దదిగా మారే క్రమంలో ఫీల్డ్ అంపైర్ కలగజేసుకొని పరిస్థితిని అదుపులోకి తెచ్చాడు. వీరిద్దరూ ఆటకు వీడ్కోలు పలికిన తర్వాత కూడానూ సోషల్ మీడియా వేదికగా చాన్నాళ్లపాటు క్రికెట్, రాజకీయాలపై మాటల యుద్ధం కొనసాగించడం గమనార్హం.

అక్తర్‌కు హర్భజన్ 'సిక్స్' సంబరాలు: భారత మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్, పాకిస్థాన్ మాజీ పేసర్ షోయబ్ అక్తర్ ఇప్పుడు ఛాంపియన్స్ ట్రోఫీ లో కామెంటేటర్లుగా సందడి చేస్తున్నారు. వీరిద్దరూ కలిసి హాయ్ భాయ్ అంటూ వీడియోలు పెట్టారు. కానీ, క్రికెట్ ఆడే రోజుల్లో మాత్రం చాలా దూకుడుగా ఉండేవారు. అందుకు 2010 ఆసియా కప్‌లో హర్భజన్ - అక్తర్ మధ్య జరిగిన ఘటనే ఉదాహరణ. భజ్జీ బ్యాటింగ్ చేస్తుండగా అక్తర్ డాట్ బాల్స్ వేసి కట్టడి చేశాడు. ఆ సమయంలో స్లెడ్జింగ్ చేయడంతో హర్భజన్‌కు కోపం వచ్చింది. చివరి ఓవర్‌లో ఆమిర్ వేసిన బంతిని సిక్స్‌గా మలిచిన హర్భజన్ భారత్‌ను గెలిపించాడు. వెంటనే అక్తర్ వద్దకు వెళ్లి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకోవడం మొదలుపెట్టాడు. అప్పుడు అది పెద్ద హాట్ టాపిక్‌గా మారిపోయింది.




మహ్మద్ షమి భారత జట్టులో కీలక పేసర్! 2023 వన్డే ప్రపంచకప్‌లో అదిరే ప్రదర్శనతో జట్టు ఫైనల్ చేరడంలో ప్రధాన పాత్ర పోషించాడు. కానీ.. గాయం అతడిని చాలా నెలలు టీమ్ఇండియాకు దూరం చేసింది. ఇటీవలే ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో పునరాగమనం చేశాడు. అయితే అతడికి అసలైన గ్రాండ్ ఎంట్రీ ఛాంపియన్స్ ట్రోఫీతోనే లభించింది. బంగ్లాదేశ్‌తో తొలి పోరులో అదిరే బౌలింగ్‌తో అయిదు వికెట్ల ప్రదర్శన చేశాడీ పేసర్. ఐసీసీ టోర్నీలు తనకు మరోసారి కలిసొస్తాయని నిరూపించుకున్నాడు. ముఖ్యంగా వన్డేల్లో తన సత్తాను మరోసారి నిరూపించుకున్నాడు.

అదే పేస్.. అదే పదును

ఐసీసీ టోర్నమెంట్ అంటే చాలా ఒత్తిడి ఉంటుంది. కానీ షమి మాత్రం ఎలాంటి ఒత్తిడికి లోను కాకుండా చాలా తేలిగ్గా వికెట్లు పడగొడతాడు. ముఖ్యంగా పవర్‌ప్లేలో అతడు బంతిని బ్యాక్ ఆఫ్ లెంగ్త్, షార్ట్ లెంగ్త్ వేస్తూ బ్యాటర్లను బుట్టలో వేస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ లో బంగ్లాదేశ్‌తో మ్యాచ్‌లో షమి ఇదే సూత్రాన్ని ఉపయోగించాడు. వికెట్ టు వికెట్ బౌలింగ్‌తో బంగ్లా బ్యాటర్లను కట్టడి చేశాడు. షాట్ కొట్టేలా ప్రేరేపించి బ్యాటర్లు తప్పు చేసేలా చేశాడు. గాయం తర్వాత లైన్ అండ్ లెంగ్త్‌ను కాస్త సర్దుకోవడం కూడా అతడికి కలిసొచ్చింది. మరోసారి ఐసీసీ టోర్నీల్లో అయిదు వికెట్ల ఘనత సాధించాడు.

ఐసీసీ వన్డే టోర్నీల్లో 60 వికెట్లు తీసిన అతడు జహీర్‌ఖాన్‌ను దాటి అత్యధిక వికెట్లు తీసిన భారత బౌలర్‌గా నిలిచాడు. ఇదే మ్యాచ్‌లో వన్డే ఫార్మాట్లో 200 వికెట్లు సాధించి మరో మైలురాయి అందుకున్నాడు. విజ్డన్ ప్రకారం 50 ఓవర్ల ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీలో ఉత్తమ సగటు, ఉత్తమ వికెట్ టేకింగ్ స్ట్రైక్‌రేట్ కూడా షమి పేరిటే నమోదైంది. ఐసీసీ వన్డే ఈవెంట్లలో షమి పేరిట అయిదు అయిదు వికెట్ల ప్రదర్శనలు ఉన్నాయంటే అతడి స్థిరత్వాన్ని ఊహించొచ్చు. మెక్‌గ్రాత్, షేన్‌వార్న్, ముత్తయ్య మురళీధరన్ లాంటి దిగ్గజాల కంటే ఉత్తమైన స్ట్రైక్‌రేట్ షమిదే కావడం విశేషం.

బుమ్రాకు బదులు..

జస్ప్రీత్ బుమ్రా గత కొంతకాలంగా భారత బౌలింగ్‌కు చుక్కానిగా ఉన్నాడు. ఎన్నో మ్యాచ్‌ల్లో ఒంటి చేత్తో టీమ్ఇండియాను గెలిపించాడు. కానీ బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో అయిన గాయం అతడిని మైదానానికి దూరం చేసింది. స్వదేశంలో ఇంగ్లాండ్‌తో సిరీస్ ఆడలేకపోవడంతో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి కూడా తప్పుకొన్నాడు. దీంతో పునరాగమనం చేసిన షమిపై పెద్ద భారం పడింది. ఒకవైపు సత్తా చాటాలి.. ఇంకోవైపు యువ బౌలర్లతో కూడిన పేస్ దళాన్ని నడిపించాలనే బాధ్యతతో ఈ బెంగాల్ బౌలర్ బరిలో దిగాడు. తొలి మ్యాచ్‌లోనే అతడు తన బాధ్యతను గొప్పగా నిర్వర్తించాడు.

ఒకవైపు అదిరే బౌలింగ్‌తో ప్రత్యర్థి ఇన్నింగ్స్‌ను కకావికలం చేయడమే కాక.. యువ పేసర్ హర్షిత్ రాణాకు స్ఫూర్తినిచ్చి అతడూ చెలరేగేలా చేశాడు. దీంతో బుమ్రా లేని లోటు అభిమానులకు తెలియలేదు. అయితే షమి పని ఇక్కడితో అయిపోలేదు. ముందుంది అసలు సవాల్! ఆదివారం చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై అతడు ఇదే జోరును ప్రదర్శించాల్సి ఉంది. టోర్నీ ఆసాంతం బౌలింగ్ దళాన్ని ముందుకు తీసుకెళ్లాల్సి ఉంది. మరి ఈ పరీక్షలో అతడు ఎంతవరకు సఫలం అవుతాడో చూడాలి.

## ముచ్చటగా 'మూడు'.. హర్షిత్ రాణా.. ఓ ప్రత్యేక అనుబంధం.. మీకు తెలుసా..?

ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ ని విజయంతో ఆరంభించింది టీమ్ఇండియా). బంగ్లాను తొలుత కట్టడి చేయడంలో షమీతోపాటు హర్షిత్ రాణా కీలకంగా వ్యవహరించిన విషయం తెలిసిందే. వీరిద్దరూ స్టార్ పేసర్ బుమ్రా లేని లోటును తీర్చారు. ఇంగ్లాండ్‌తో వన్డే సిరీస్‌లో రాణించిన హర్షిత్ రాణా.. ఈ మ్యాచ్‌లోనూ అదే జోరును కొనసాగించి ప్రశంసలు అందుకున్నాడు. అయితే ఇక్కడే.. అతడి గణాంకాల గురించి ఓ ఆసక్తికరమైన విషయం వెలుగులోకి వచ్చింది. అదే.. '3' అంకెతో అతడికున్న ప్రత్యేకమైన అనుబంధం. అదేంటో తెలుసుకుందామా..?




గత ఐపీఎల్‌లో అదరగొట్టిన ఈ పేసర్ ఇటీవల అన్ని ఫార్మాట్లలో అరంగేట్రం చేసిన విషయం తెలిసిందే. అరంగేట్ర మ్యాచ్‌ల్లోనే అతడికి 'మూడు'తో బంధం పెనవేసుకుంది. ఆడిన ప్రతి తొలి మ్యాచ్‌లో అతడు మూడు వికెట్లు తీయడం విశేషం.

నవంబర్ 2024లో బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భాగంగా పెర్త్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో హర్షిత్ రాణా టెస్టుల్లో అరంగేట్రం చేశాడు. ఆడిన తొలి మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లోనే మూడు వికెట్లు పడగొట్టాడు.

ఇక గత నెలలో ఇంగ్లాండ్‌పై టీ20ల్లో అడుగు పెట్టాడు. పుణెలో జరిగిన ఈ మ్యాచ్‌లో 33 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు తీశాడు.

ఫిబ్రవరి 6న నాగ్‌పుర్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన అతడి మొదటి వన్డే మ్యాచ్‌లో 53 పరుగులిచ్చి మూడు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు.

ఇక ఐసీసీ ట్రోఫీలో మొదటిసారి ఆడుతున్న హర్షిత్.. మరోసారి తొలి మ్యాచ్‌లోనే మూడు వికెట్లు తీయడం విశేషం. బంగ్లాపై తొలి మ్యాచ్‌లో 31 పరుగులు ఇచ్చి మూడు వికెట్లే తీశాడు.

దీంతో ఈ నంబర్‌తో అతడికున్న ప్రేమ ప్రత్యేకమైందని.. పలువురు అభిమానులు ఈ గణాంకాలను సోషల్‌మీడియాలో పోస్టు చేస్తున్నారు. ఇక దాయాది పాకిస్థాన్ (%×చీణ జం ్రూాఖ%)తో జరిగే మ్యాచ్‌లో అతడు బంతితో చెలరేగాలని అభిమానులు కోరుకుంటున్నారు.

## ఆ జట్టేమైనా పాకిస్థానా? ఆసీసా?.. 35 ఓవర్లలోనే ముగిస్తారనుకున్నా: సెహ్వాగ్

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో బంగ్లాదేశ్‌పై టీమ్ఇండియా విజయం సాధించింది. 229 పరుగుల లక్ష్య ఛేదనను 46.3 ఓవర్లలో పూర్తి చేసి గెలిచింది. ఒకదశలో 144/4 స్కోరుతో భారత్ ఇబ్బందుల్లో పడేలా కనిపించింది. కానీ, శతక వీరుడు శుభ్‌మన్ గిల్, కేఎల్ రాహుల్ కలిసి జట్టును విజయతీరాలకు చేర్చారు. ఈ సమయంలో ఏమైనా కంగారు పడ్డారా? అనే ప్రశ్నకు భారత మాజీ క్రికెటర్ వీరేంద్ర సెహ్వాగ్ ఆసక్తికర సమాధానం ఇచ్చాడు. టీమ్ఇండియా ఇంకాస్త ముందుగానే టార్గెట్‌ను ఛేదిస్తుందని భావించానని.. బంగ్లాపై ఏమాత్రం కంగారు పడలేదని వ్యాఖ్యానించాడు. అలా జరగడానికి అదేమైనా పాకిస్థాన్ జట్టా లేదా ఆస్ట్రేలియానా అని పేర్కొన్నాడు.



"భారత్ - బంగ్లాదేశ్ మ్యాచ్‌లో నేను ఏదశలోనూ టెన్షన్ పడలేదు. ఎందుకంటే అక్కడ ఉంది బంగ్లా. మీరు ఆ జట్టును నాతో పొగిడించు కోవాలనుకుంటున్నారా? అలా జరగాలంటే అది అద్భుతమైన టీమ్‌గా మారాలి. నేను క్రికెట్ ఆడినప్పుడే బంగ్లాను చూసి ఎప్పుడూ భయపడలేదు. అలాంటిది ఇప్పుడు అసలు కంగారే లేదు. అసాధారణ ప్రదర్శన చేయడానికి అదేమైనా పాకిస్థానా..? ఆస్ట్రేలియానా? మ్యాచ్‌లో భారత్ నాలుగు వికెట్లను కోల్పోయినా సరే ఇబ్బందే పడలేదు. అయితే, చాలా తేలికగా విజయం సాధించాల్సిన మ్యాచ్. నాలుగు ఓవర్లు మాత్రమే మిగిలి ఉండగా.. భారత్ గెలిచింది. రోహిత్, విరాట్, శ్రేయస్‌లో ఒకరు క్రీజ్‌లో ఉండుంటే భారత్ 35 ఓవర్లలోనే మ్యాచ్ ముగించేది" అని సెహ్వాగ్ తెలిపాడు.

కోహ్లి ఛేజ్ మాస్టర్...

"ప్రతి ఒక్కరి ఫేవరెట్, నాకు రోల్ మోడల్ సచిన్ తెందూల్కర్. అతడితో కలిసి మైదానంలో నడుస్తుంటే ఆ భావనే అద్భుతంగా ఉంటుంది. అడవిలోకి సింహంతో వెళ్తున్నట్లే ఉంటుంది. ప్రతి ఒక్కరి చూపు అతడిపైనే. అప్పుడు నేను నిశ్శబ్దంగా పరుగులు చేసేవాడిని. అయితే, ఛేజింగ్‌లో మాత్రం సచిన్, విరాట్‌లో ఎవరు అంటే మాత్రం నేను విరాట్‌వైపే మొగ్గు చూపిస్తా. 2011-12 నుంచి ఇప్పటి వరకు కోహ్లి చాలా మారిపోయాడు. అతడి ఫిట్‌నెస్, నిలకడ అద్భుతం. భారత్ కోసం ఎన్నో కీలక ఇన్నింగ్స్‌లు ఆడాడు'' అని సెహ్వాగ్ తెలిపాడు.

## గంగూలీ బయోపిక్‌లో ఆ హీరో.. స్పష్టం చేసిన మాజీ క్రికెటర్

ప్రముఖ క్రికెటర్, టీమ్ఇండియా మాజీ కెప్టెన్ సౌరభ్ గంగూలీ జీవితం త్వరలో వెండితెర పైకి రానుంది. అతడి బయోపిక్ సినిమా కోసం కొన్నేళ్లుగా స్క్రిప్ట్ పనులు జరుగుతున్నాయి. తాజాగా ఇందులో నటించే హీరో ఖరారయ్యాడు. ప్రముఖ బాలీవుడ్ హీరో రాజ్‌కుమార్ రావు.. బిగ్ స్క్రీన్‌పై గంగూలీగా కన్పించనున్నాడు. ఈ విషయాన్ని మాజీ క్రికెటర్ స్వయంగా వెల్లడించారు.

%పశ్చిమబెంగాల్‌లోని బర్ధమాన్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గంగూలీ పాల్గొన్నాడు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ తన బయోపిక్ వివరాలను పంచుకున్నాడు. "నేను విన్నంతవరకు.. టైటిల్ రోల్‌లో రాజ్ కుమార్ రావ్ ( నటించనున్నారు. అయితే డేట్స్ సర్దుబాటులో కొంత సమస్య ఉంది. అందువల్ల సినిమా విడుదలయ్యేందుకు మరో ఏడాదిపైనే సమయం పట్టొచ్చు" అని దాదా చెప్పారు. కాగా.. ఈ కార్యక్రమానికి వచ్చే మార్గంలో గంగూలీ కారుకు స్వల్ప ప్రమాదం జరిగినట్లు వార్తలు వచ్చాయి. అయితే, ఎవరికీ ఎలాంటి హాని జరగలేదు.

2021 నుంచే గంగూలీ బయోపిక్ పనులు మొదలయ్యాయి. క్రికెటర్ పాత్రలో రణ్‌బీర్ కపూర్, ఆయుష్మాన్ ఖురానా వంటి నటుల పేర్లు వినిపించాయి. చివరకు రాజ్‌కుమార్ రావ్‌ను ఖరారు చేసినట్లు తాజాగా స్పష్టమైంది. ఇతర నటీనటులు, విడుదల తేదీ వంటి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు తెలుస్తోంది.

# వ్యాయామం వేళ ఏదిపడితే అది తినకూడదు.. ఎందుకంటే..!

ఈ మధ్య కాలంలో ఆరోగ్యంపై అందరికీ అవగాహన పెరిగింది. ముఖ్యంగా కూర్చుని ఉద్యోగాలు చేసేవారు అనారోగ్యాలకు గురికాకుండా ముందు జాగ్రత్తతో వ్యాయామాలు చేస్తున్నారు. అయితే కేవలం వ్యాయామం చేయగానే సరిపోదని, వ్యాయామానికి ముందు, తర్వాత తీసుకోవాల్సిన ఆహార నియమాలను కూడా పాటిస్తేనే మంచి ఫలితం ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఏది పడితే అది తిని వ్యాయాయం చేస్తే ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి వ్యాయామానికి ముందు, తర్వాత పాటించాల్సిన ఆహార నియామాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాల్సిన అసవరం ఉంది. మరి ఆ నియమాలేంటో తెలుసుకుందాం..



ఇవి పాటించండి..

1. వ్యాయామం చేయడానికి ముందు ప్రొటీన్‌లు ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవాలి. అయితే ఏదైనా ఆహారంగా తీసుకున్న తర్వాత వ్యాయామం మొదలుపెట్టడానికి కనీసం గంటసేపైనా విరామం ఇవ్వాలి. లేదంటే అనవసర సమస్యలు వస్తాయి. వ్యాయామానికి ముందు తీసుకునే ఆహారం కొవ్వులు, పిండి పదార్థాల మిశ్రమంగా ఉండాలి. అరటిపండు, ఉడికించిన గుడ్లు తీసుకుంటే మంచిది.

2. అదేవిధంగా వ్యాయామం తర్వాత కూడా శరీరానికి శక్తి కావాలి. అందుకే వ్యాయామం అయిన తర్వాత గంటలోపు మీకిష్టమైన పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలి. వ్యాయమం తర్వాత శరీరం అలసిపోతుంది కాబట్టి శక్తి ఎంతో అవసరం. కసరత్తుల వల్ల ఖర్చైపోయిన ఎనర్జీని పొందడానికి వోట్ మీల్, క్వినోవా, గుడ్లు, గ్రీక్ కర్డ్, చికెన్, చేపలు, గింజలు, మొలకెత్తిన విత్తనాల వంటివి తీసుకోవాలి.

3. వ్యాయామానికి ముందు, తర్వాత కూడా మంచి నీళ్లు తాగొచ్చు. అంతేకాదు రోజులో ప్రతి అరగంటకు ఒకసారి ఒక గ్లాసు నీళ్లు తాగితే ఆరోగ్యానికి ఎంతో ఉపయోగం.

4. బరువులు లేపడం లాంటి ఎక్కువ కేలరీలు ఖర్చయ్యే వ్యాయామాలు చేసినప్పుడు తక్కువ కొవ్వు ఉన్న పెరుగు, ఎండు ద్రాక్ష, అరటిపండు లాంటివి తీసుకోవాలి.

5. ఇక వ్యాయామానికి ముందుగానీ, తర్వాతగానీ కొవ్వు ఎక్కువగా ఉండే పదార్థాలను ఆహారంగా తీసుకోకూడదు. నిల్వ ఉంచిన ఆహార పదార్థాలను అస్సలు తినకూడదు. ఎందుకంటే అవి జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది.

# శనగలకు శాస్త్రీయత ఏమిటి?

హలో మేడం. మొలకెత్తిన శనగలను శ్రావణ మాసంలో వాయనంగా ఇస్తారు. వర్షాకాలం, వేడుకలు నోములు ఎక్కువగా ఉండే ఈ సమయంలో వీటిని పంచడం, తినడం వెనుక ఏమైనా శాస్త్రీయత ఉందంటారా! ఈ సమయంలో ఇలా శనగలు తినడం ఆరోగ్యాన్ని ఏ విధంగా ప్రభావితం చేస్తుంది.



వానకాలంలో వ్యాధులు త్వరగా వ్యాపిస్తాయి. అపరిశుభ్ర వాతావరణం వల్ల ఆహారం త్వరగా కలుషితం అవుతుంది. ముఖ్యంగా మాంసాహారంతో ఈ సమస్య ఎక్కువ. బహుశా అందుకే ఈ పూజల కాలంలో దీన్ని దూరం పెట్టమని పెద్దలు చెప్పి ఉంటారు. చాతుర్మాస్య దీక్షల్లో భాగంగా ఒక నెల ఆకుకూరలు, ఒక నెల పాల పదార్థాలు%ొ% ఇలా కొన్నిటిని నిషేధించడంలోనూ ఇదే మూలంగా చెప్పొచ్చు. ఎందుకంటే వానకాలం ఆకుకూరలు కూడా బాగా కలుషితం అవుతాయి. నేలకు తక్కువ ఎత్తులో ఉండే వీటి ఆకులు ఎక్కడెక్కడి నుంచో కొట్టుకొచ్చే వాన నీళ్లలో మునుగుతుంటాయి. ఇది ప్రమాదం కలిగించే విషయం. ఇక, సాధారణంగా వానకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. మాంసం తినం కాబట్టి, ఆ స్థానంలో శరీరానికి శాకాహార ప్రొటీన్ అందించాలి. దానికి శనగలు చక్కని పరిష్కారం.

ఇందులో మాంసకృత్తులతో పాటు, పీచు ఎక్కువగా ఉంటుంది. ఐరన్, కాల్షియం, జింక్, మెగ్నీషియంలాంటి సూక్ష్మపోషకాలూ అందుతాయి. నానబెట్టడం వల్ల ఇందులోని ఫైటిక్ యాసిడ్ స్థాయులు తగ్గిపోతాయి. మాంసకృత్తుల్ని శరీరం శోషించుకోవడాన్ని ఈ యాసిడ్ తగ్గిస్తుంది. నానబెట్టి, ఉడికించి తింటే గ్యాస్ కూడా రాదు. ముఖ్యంగా శనగలు మొలకెత్తడం వల్ల అందులోని పోషక విలువలు అధికమవుతాయి. ఇక, శ్రావణ మాసంలో పూజలు, వేడుకలు అధికంగా ఉంటాయి. ఉపవాసాలు, వేళకు తినలేకపోవడాలు కూడా ఎక్కువే కాబట్టి.. శాకాహారులకు మరింత బలాన్ని చేకూర్చేందుకు శనగలను ఆహారంలో భాగం చేశారని చెప్పొచ్చు.

ఇక ఈ శనగల్ని ఎలా తిన్నా మేలే. కాస్త ఉడికించి కీర, క్యారెట్ ముక్కలు జతచేసి సలాడ్‌లాగా తినొచ్చు. లేదంటే పసుపు, జీలకర్ర, ఆవాలు, ఇంగువ, అల్లం ముద్దతో తాలింపు వేసి%ొ% గుగ్గిళ్లు చేసుకోవచ్చు. ఈ సమయంలో అల్లం, జీలకర్ర, ఇంగువలాంటివి జీర్ణాశయ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. అలాగే హంగ్‌కర్డ్‌లో%ొ% ఉడకబెట్టిన శనగలు, క్యారెట్ తురుము, బీట్‌రూట్ తురుము, జీలకర్ర పొడి, ఇంగువ, ఉప్పు, మిరియాల పొడి కలుపుకొని తిన్నా రుచిగా ఉంటుంది. ఇలా రోజుకు ఒక చిన్నకప్పు తినొచ్చు. శనగలు పొట్ట నిండిన భావనను కలిగించి, బరువు తగ్గేందుకూ సాయపడతాయి.

# జలుబు, దగ్గు.. అపోహలు రోగ నిరోధక శక్తి

వానాకాలం మధ్యలోకి వచ్చేశాం. ముసుర్లు, ఓ మోస్తరు వానల్లో తడవాల్సిన పరిస్థితి ఉంటుంది. ఇలాంటి వాతావరణంలో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా జలుబు, దగ్గు లాంటి సమస్యలు పట్టి పీడిస్తుంటాయి. అయితే, దగ్గు, జలుబులు మామూలు వ్యాధులే అయినా, వీటి చుట్టూ మనలో ఎన్నో అపోహలు ఉంటాయి. వాటిని నివృత్తి చేసుకుంటే మంచిది.

బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లకే యాంటిబయాటిక్స్ అవసరమవుతాయి. దగ్గు, జలుబులేవో వైరస్‌ల వల్ల వస్తాయి. కాబట్టి, యాంటిబయాటిక్స్ తరచుగా, క్రమరహితంగా తీసుకుంటే మన



ఆరోగ్యానికి మంచి కంటే చెడే ఎక్కువ.

పెరుగు, ఇతర పాల ఉత్పత్తులతో జలుబు వస్తుందా?

ఇన్ఫెక్షన్ కలిగించే బ్యాక్టీరియా, వైరస్‌ల కారణంగా రోగాలు వస్తాయి. సాధారణంగా, జలుబు కారణంగా మ్యూకస్ (శ్లేష్మం) ఉత్పత్తి అవుతుంది. ఇక పెరుగులో ప్రొబయాటిక్స్ ఉంటాయి. ఇందులో ఉండే బ్యాక్టీరియా నిజానికి మనిషి ఆరోగ్యానికి మేలుచేస్తుంది.

ఓవర్ ద కౌంటర్ టానిక్‌లు ఇన్ఫెక్షన్‌ను తొందరగా నయం చేస్తాయా?

డాక్టర్ సూచన లేకుండా మందుల దుకాణాల్లో కొనే టానిక్‌లు హానికరమైనవి. వీటి వాడకంతో సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి. ముఖ్యంగా చిన్నపిల్లల విషయంలో. అవి కేవలం రోగ లక్షణాలను మరుగునపరుస్తాయి. అలా రోగం నుంచి ఉపశమనం కలగజేస్తాయి.

ఇవి పిల్లల్లో బలహీన రోగ నిరోధక శక్తికి సంకేతాలా?

పిల్లల్లో దగ్గు, జలుబు తరచుగా వస్తుంటే%ొ% అది అలర్జీకి సంకేతం. అంతేతప్ప బలహీనమైన రోగ నిరోధక శక్తికి సూచన కాదు.

జలుబులాగే అన్ని రకాల దగ్గులూ ఇతరులకు వ్యాపిస్తాయా?

బ్యాక్టీరియా లేదా వైరస్ ఇన్ఫెక్షన్ ద్వారా వచ్చిన దగ్గు ఇతరులకు వ్యాపిస్తుంది. అదే అలర్జీ, ఆస్తమా, శ్వాసనాళంలో మంట కారణంగా అయితే మాత్రం చాలావరకు ఇతరులకు వ్యాపించవు.

ఫ్లూ వ్యాక్సిన్ల వల్ల మళ్లీ ఫ్లూ దాడిచేస్తుందా?

ఏడాదికోసారి డాక్టర్లు సూచించే ఫ్లూ వ్యాక్సిన్లలో క్రియాశీలం కాని వైరస్‌లు ఉంటాయి. ఇవి మళ్లీ ఇన్ఫెక్షన్లకు ఎంతమాత్రం కారణం కాదు. కాబట్టి, ప్రతి ఏటా పిల్లలకు ఫ్లూ టీకాలు వేయించవచ్చు.

# ఇమ్యూనిటీ ఆరోగ్యానికి రక్షరేకు

ప్రతి మనిషిలో రోగ నిరోధక శక్తి (ఇమ్యూనిటీ) అనేది ప్రకృతి సిద్ధంగానే సమకూరి ఉంటుంది. మన రక్తంలోని తెల్ల రక్తకణాలు శరీరానికి సైనికుల్లా పనిచేస్తాయి. ఇవి బయటి పరిసరాల నుంచి దాడిచేసే ఇన్ఫెక్షన్లు, బ్యాక్టీరియాను శరీరంలోకి చొరబడకుండా రక్షిస్తాయి. ఒకవేళ కొవిడ్ 19 లాంటి వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తే, వాటితో తెల్ల రక్తకణాలు పోరాడతాయి. ఈ విధంగా పోరాడే తెల్ల రక్తకణాల సంఖ్యను లేదా శక్తినే రోగ నిరోధక శక్తి అని పేర్కొంటారు. ఇది మనం తీసుకునే రోజువారీ ఆహారం, శారీరక శ్రమతోనే లభిస్తుంది. అలా సమకూరని వారికి మాత్రం ఔషధాల రూపంలో ఇవ్వాల్సి వస్తుంది.

ఈ కాలాల్లో అత్యవసరం

రోగ నిరోధక శక్తి అనేది వర్షకాలం, శీతకాలంలో అత్యవసరం. ఎందుకంటే వానాకాలం, చలికాలంలో డెంగీ, మలేరియా, ఫ్లూ



వంటి సీజనల్ వ్యాధులు ఎక్కువగా ప్రబలుతుంటాయి. వీటిని సమర్థంగా ఎదుర్కోవడానికి మన శరీరంలో తగినంత రోగ నిరోధక శక్తి ఉండాలి. ఈ పవర్ లేకపోతే వచ్చిన వ్యాధులు త్వరగా తగ్గకపోవడమే కాకుండా రోగి తీవ్ర అనారోగ్యానికి గురవుతాడు. తరచూ వ్యాధుల బారినపడాల్సిన పరిస్థితి దాపురిస్తుంది. ప్రధానంగా వేసవి నుంచి వర్షకాలానికి మారుతున్న సంధి దశలో శరీరానికి ఇమ్యూనిటీ ఎంతో అవసరం. వానాకాలంలో సాధారణంగా డెంగీ, చికున్‌గున్యా, మలేరియా, టైఫాయిడ్ వంటి విషజ్వరాలు వస్తుంటాయి. రోగ నిరోధక శక్తి బాగా ఉన్నవారిలో బయటినుంచి యాంటి బయాటిక్స్ అవసరం లేకుండానే ఇలాంటి జ్వరాలను శరీరం తట్టుకుంటుంది. ఇక మనలో ఇమ్యూనిటీ పవర్ పెరగడానికి కొన్ని ప్రాథమిక జాగ్రత్తలు తీసుకుంటే సరిపోతుంది. రోజువారి జీవనశైలి, ఆహారపు అలవాట్లలో స్వల్ప మార్పులు చేసుకోవడం వల్ల దీర్ఘకాలికంగా మంచి ఫలితాలు ఒనగూరుతాయి.

ఇమ్యూనిటీకి బాటలు

వ్యక్తిగత పరిశుభ్రత పట్ల శ్రద్ధ చూపాలి. బయటికి వెళ్లి వచ్చిన వెంటనే, భోజనానికి ముందు, మల, మూత్ర విసర్జన తర్వాత కాళ్లు, చేతులను శుభ్రంగా కడుక్కోవాలి.

రోగ నిరోధక శక్తి పెరగడానికి ఆహారపు అలవాట్లతోపాటు వ్యాయామం, తగినంత నిద్ర కూడా చాలా అవసరం.

రోజుకు కనీసం 40 నిమిషాల చొప్పున వారంలో 5 రోజులు వ్యాయామం చేయడం మంచిది.

నడకకు వెళ్లే వాళ్లు రోజుకు కనీసం ఏడు వేల నుంచి ఎనిమిది వేల అడుగులు వేయాలి.

డెస్క్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లు గంటకు ఒక్కసారైనా కూర్చున్న చోటు నుంచి లేచి, కొంచెం దూరం నడవాలి.

స్కిప్పింగ్ వల్ల కాళ్ల కండరాలు, రక్త ప్రసరణ మెరుగుపడుతుంది.

60 ఏళ్లు దాటినవాళ్లు స్కిప్పింగ్ చేయలేని పరిస్థితుల్లో సైక్లింగ్ చేయవచ్చు.

వయసులో ఉన్నవాళ్లయితే జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్ చేయడం ఉత్తమం. లేదంటే శారీరక, మానసిక ఉల్లాసాన్ని ఇచ్చే ఏవైనా క్రీడలు ఆడాలి.

యోగా చేస్తే శరీరం ఫ్లెక్సిబిలిటీ పెరుగుతుంది. ప్రాణాయామం వల్ల మెదడు, ఇతర అవయవాలకు తగినంత ఆక్సిజన్ అందుతుంది.

ఆహారంతో రోగ నిరోధకత

రోగ నిరోధక శక్తిని పెంచుకోవాలంటే విటమిన్–సి, విటమిన్–ఇ ఎక్కువగా ఉన్న ఆహార పదార్థాలు తీసుకోవాలి. వీటిలో యాంటిఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగ నిరోధక శక్తి పెరగడంలో ఎంతో దోహదపడతాయి. పల్లీలు, పిస్తాపప్పు, ఎండుద్రాక్ష, కుంకుమపువ్వులో సరిపడా యాంటి ఆక్సిడెంట్స్ ఉంటాయి.

పసుపు, తులసి, అల్లం, వెల్లుల్లిలో యాంటి ఆక్సిడెంట్లతోపాటు యాంటిబ్యాక్టీరియల్ గుణాలు కూడా ఉంటాయి. ప్రతిరోజూ చాయ్‌లో అల్లం లేదా తులసి, పాలల్లో అయితే పసుపు వేసుకుని తాగడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. దానిమ్మ, స్ట్రాబెర్రీ, కర్బూజ, తర్బూజ పళ్లు తింటే శరీరానికి తగినన్ని విటమిన్లు, యాంటి ఆక్సిడెంట్స్ పుష్కలంగా దొరుకుతాయి. ఇవి కూడా రోగ నిరోధక శక్తి పెరగడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. సమతుల ఆహారానికి పెద్దపీట వేస్తూనే, ధూమపానం, మద్యపానం లాంటి దుర్వ్యసనాలను వదిలించుకోవాలి.

విటమిన్–సి ఉన్న పదార్థాలు

నారింజ

బత్తాయిజి

నిమ్మ మొదలైన సిట్రస్ జాతి పళ్లు

విటమిన్–ఇ ఉన్న పదార్థాలు

అవకాడో

కివీజి

బాదం

పాలకూరజి

బొప్పాడి పండు

ఆహారంతోపాటు హైడ్రేషన్..

వర్షకాలం, చలికాలంలో రోజుకు 2 నుంచి 3 లీటర్ల నీరు, వేసవిలో అయితే 4 లీటర్ల నీరు తప్పనిసరిగా తాగాలి. వానాకాలంలో కూరగాయలు, ఆకుకూరలు శుభ్రంగా కడిగాకే వాడుకోవాలి. వర్షకాలంలో టైఫాయిడ్ సహా వివిధ వ్యాధులు రావడానికి కలుషితమైన నీరే ప్రధాన కారణం. కాబట్టి వర్ష రుతువులో బయటి ఆహార పదార్థాలను సాధ్యమైనంత వరకు దూరం పెట్టడమే ఉత్తమం. ఇక మాంసాహారులు మాంసాన్ని చక్కగా శుభ్రం చేసి బాగా ఉడికించి తినాలి. చేపల్లో విటమిన్– ఇ, ఒమేగా– 3 ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి గుండెకు మేలుచేస్తాయి.

మంచి నిద్ర ఎంతో మంచిది

మనిషికి ఆహారం, వ్యాయామం ఎంత ముఖ్యమో నాణ్యమైన నిద్ర అంతే ప్రధానం. ప్రతిరోజూ వయసుతో నిమిత్తం లేకుండా కనీసం ఆరు నుంచి ఎనిమిది గంటల నాణ్యమైన నిద్ర అవసరం. రాత్రివేళ త్వరగా పడుకుని పొద్దునే తొందరగా లేచి చేసే వ్యాయామం మంచి ఫలితాలను ఇస్తుందని వివిధ అధ్యయనాలు వెల్లడించాయి. సరైన నిద్ర వల్ల శరీరంలో హార్మోన్ల సమతుల్యత ఏర్పడుతుంది. త్వరగా లేచి వ్యాయామం చేయడం వల్ల ఒత్తిడి కూడా తగ్గుతుంది. మన రోగ నిరోధక శక్తి తగ్గడంలో ఒత్తిడికీ పాత్ర ఉంటుంది. కాబట్టి మానసిక ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలి.

జాగ్రత్తలే కీలకం

ఫ్లూ వంటి విషజ్వరాలు వ్యాపించకుండా ఉండాలంటే బయటికి వెళ్లినప్పుడు మాస్క్ ధరించాలి.

ప్రతి సంవత్సరం ఫ్లూ లాంటి విషజ్వరాలకు టీకాలు వేయించుకుంటే ఇన్ఫెక్షన్ల వల్ల తలెత్తే ఇబ్బందులు చాలావరకు తగ్గుతాయి.

పెంపుడు జంతువులకు టీకాలు వేయించాలి.

జంతువుల ద్వారా సోకే ఇన్ఫెక్షన్ల గురించి అవగాహన పెంచుకోవాలి. తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.

రోజూ పొద్దునే ఓ ఇరవై నిమిషాలపాటు ఎండలో గడిపితే శరీరంలో విటమిన్ డి తగినంతగా ఉత్పత్తి అవుతుంది. రోగ నిరోధక శక్తి నిర్వహణలో విటమిన్– డి కూడా కీలకపాత్ర పోషిస్తుంది.

విటమిన్– డి తక్కువ ఉన్నవాళ్లు డాక్టర్ల సూచన మేరకు సప్లిమెంట్స్ తీసుకోవాలి.

జ్వరం, దగ్గు, జలుబు, ర్యాషెస్ వస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి.

రోగ నిరోధక శక్తి పెరగడానికి వ్యాయామం, ఆహారం మాత్రమే కాకుండా ఇతర జాగ్రత్తలు కూడా

తీసుకోవాలి. ఆరోగ్యకరమైన జీవనశైలిని అనుసరించాలి.

# పసుపు.. పద్నాలుగు రోజులు

పసుపు భారతీయుల వంటల్లోనే కాకుండా, వివాహాది వేడుకల్లోనూ ప్రాముఖ్యం కలిగిన దినుసు. అయితే, ఆర్థరైటిస్, టెండనైటిస్, బర్సయిటిస్ లాంటి రోగ నిరోధక శక్తికి సంబంధించిన ఆటో ఇమ్యూన్ వ్యాధుల నివారణలో, కిడ్నీల పనితీరు మెరుగుపర్చడంలో, పాదాల వాపును తగ్గించడంలోనూ పసుపు



ఎంతో దోహదపడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. పద్నాలుగు రోజులపాటు పసుపును ఆహారంలో, పాలు, మజ్జిగలో తగిన మోతాదులో భాగం చేసుకుంటే సానుకూల ఫలితాలు పొందవచ్చని నిపుణులు చెబుతున్నారు.

పసుపులో యాంటి ఇన్‌ఫ్లమేటరీ, యాంటి ఆక్సిడెంట్, క్యాన్సర్ నిరోధక గుణాలు ఉంటాయి. గాయాల చికిత్సలో, ఇన్ఫెక్షన్లను నియంత్రణలో ఇవెంతో సహకరిస్తాయని నిపుణులు చెబుతున్నారు. అంతేకాదు రుమటాయిడ్ ఆర్థరైటిస్ విషయంలో కూడా పసుపు ప్రయోజనకారిగా ఉంటుందట. ఇంకా జీర్ణ వ్యవస్థలో రసాల ఊటను పెంచడం, కడుపులో మంట తగ్గించడం, రక్తంలో చక్కెర స్థాయిలు ఆరోగ్యకరంగా ఉండటానికి, ఊబకాయం ముప్పు తగ్గడానికీ పసుపు సహకరిస్తుందట.

ఇందులో ఉండే కర్కుమిన్ శరీరంలో ఫంగస్, బ్యాక్టీరియా పెరుగుదలను అడ్డుకుంటుందట. అయితే, మంచిది కదా అని పసుపును ఎక్కువగా తీసుకుంటే మాత్రం అలర్జీలు, డయేరియా లాంటి సమస్యలకు దారితీస్తుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. పైగా పసుపులో కాల్షియం ఆగ్జలేట్ ఉంటుంది కాబట్టి, కిడ్నీల్లో రాళ్లు ఏర్పడే ప్రమాదం కూడా పొంచి ఉంటుందని పేర్కొంటున్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy